ఆదివారం
14•7•2019
కరీంనగర్
• వెల. రూ.8
• సంపుటి 9 • సంచిక 19
• పేజీలు: 16 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE




శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ బరాజ్ రిజర్వాయర్‌లో కనుచూపుమేర విస్తరించిన గోదావరి జలాలు



# నదీజలాలపై కేంద్రం కుట్రలు

## నదీబేసిన్ల నిర్వహణ బిల్లుతో రాష్ట్రాల హక్కులకు విఘాతం

- రాష్ట్రాలు అప్రమత్తం కావాలి
- జలపరిరక్షణ బిల్లులను ఆమోదించుకోవాలి
- మీరే ముందడుగు వేయాలి
- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్రసింగ్ లేఖ 2



రాజేంద్రసింగ్

# కాళేశ్వర జలతరంగం

తెలంగాణ బీడుభూముల ముక్తేశ్వరం

- నట్టనడి అడవిలో పాలకడలి పరవశం
- కనుచూపుమేర పరుచుకున్న గోదారమ్మ
- భవిష్యత్తుపై భరోసానిస్తున్న జల ఆలయం
- భూములిచ్చిన రైతుల్లో తొణికిసలాడుతున్న గర్వం
- అపురూప జలదృశ్యాలు చూసేందుకు పెరుగుతున్న సందర్శకులతో కోలాహలం

- మేడిగడ్డ బరాజ్‌లో 5.5 టీఎంసీల నీరు
- దాదాపు 25 కిలోమీటర్ల బ్యాక్ వాటర్
- కన్నెపల్లిలో మూడు మోటర్లతో ఎత్తిపోత
- అన్నారంలోనూ గోదారమ్మ జలకళ
- బరాజ్‌లో 3.1 టీఎంసీల నీటినిల్వ

**మేడిగడ్డ నుంచి నూర శ్రీనివాస్/ వరంగల్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ**

ఆకుపచ్చని అడవిలో పాలకడలి. అరణ్యగర్భాన పాలకడలి పరుగులు. ఒక నది మరో నదిని సృష్టించిన అపూర్వఘట్టం. తెలంగాణ బీడు భూములను శాశ్వతంగా విముక్తి చేసే అపూర్వ దృశ్య ఆవిష్కరణ. భూమి తల్లి నుదుట తిలకం దిద్ది.. కోటి ఎకరాల మాగాణంతో తెలంగాణ తల్లికి గోదారమ్మ పట్టుపీతాంబరం సమర్పించే కమనీయ సన్నివేశం. మది పులకించే జాడ. కండ్లు గంగను పుట్టిచ్చుడే నిన్నటిదాకా ఎరిగిన తెలంగాణ.. ఇవ్వాళ గంగమ్మను గలగలా పారిస్తున్నది. 'గిన్ని నీళ్లను కండ్ల జూస్తమని కలలో కూడా అనుకోలేదు. కేసీఆర్ కడుపు సల్లంగుండ.. కంటికి అందనంత దూరంలో నీళ్లు. ఈ నీళ్లను జూస్తే దసరా పండుగనాడు పాలపిట్టను చూసి జమ్మి పంచుకున్నంత సంబురంగా ఉన్నది. దీపావళి పండుగనాడు కొత్తబట్టలు కట్టుకున్నంత నేత్రపర్వంగా ఉన్నది' అని మేడిగడ్డ దగ్గర రైతు అయోధ్య రామయ్య ముచ్చట పడుతున్నడు. 'మేడిగడ్డ ప్రాజెక్టుకు భూములివ్వటం తప్పు అనుకున్నం. అసలు భూమే ఇయ్యద్దు అనుకున్నం. కనీ నీళ్లను చూసినంక ఇయ్యకపోయి ఉంటే తప్పుల పడుతుంటిమి' అని ఆ ప్రాజెక్టు కింద

మిగతా 3వ పేజీలో




# జాబిలి యాత్ర రేపే

- చంద్రయాన్-2కు సర్వం సన్నద్ధం
- చంద్రుడి దక్షిణ ధ్రువంలో పరిశోధనలు
- పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో మిషన్
- నీటిజాడ, హీలియం-3ని కనుక్కోవడమే ప్రధాన లక్ష్యం 4
- ఏడాదిపాటు నిరంతర పరిశోధన

వాహక నౌక: జీఎస్ఎల్వీ మార్క్-3

ప్రయోగ వ్యయం: రూ. 978 కోట్లు




# వంద వెరైటీల్లో బతుకమ్మ చీరెలు



- సిరిసిల్లలో చురుకుగా సాగుతున్న తయారీ
- ఇప్పటికే రెండు కోట్ల మీటర్ల చీరెలు సిద్ధం
- ఆగస్టు 15 తర్వాత జిల్లాలకు చేరవేత
- కోటిమంది ఆడపడుచులకు పండుగ బహుమతి 12




# కింగ్ ఎవరో?



నేడే వన్డే ప్రపంచకప్ ఫైనల్

హిట్టర్లతో ఇంగ్లండ్.. బౌలర్లతో న్యూజిలాండ్

తుదిపోరుకు సిద్ధమైన ఇరుజట్లు

వివరాలు ఆటలో

## ఎస్సై పోస్టులకు 1,272 మంది ఎంపిక

తుది ఫలితాలు విడుదల చేసిన టీఎస్‌ఎల్పీఆర్బీ 2

టీచర్ల నియామకాలు మొదలు

## తొలిరోజు 1,591 మందికి ఆర్డర్లు

2




7

మరింత వేగంగా

## సభ్యత్వాలు

దూసుకుపోతున్న టీఆర్‌ఎస్ శ్రేణులు

లక్ష్యసాధన దిశగా అడుగులు



# రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో ఔట్‌సోర్సింగ్

### 150 మందిని కేటాయిస్తూ ఉత్తర్వులు

**ప్రత్యేకప్రతినిధి, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో విధుల నిర్వహణకు 150 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో రికార్డుస్థాయిలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్న నేపథ్యంలో కార్యాలయాల్లో పని ఒత్తిడి పెరిగింది. కొందరు సబ్‌రిజిస్ట్రార్లు ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రైవేట్ డాటా ఆపరేటర్లను నియమించుకోవడం వివాదానికి దారితీసింది. ఈ పద్ధతిని ఏసీబీ అధికారులు తప్పుబట్టారు. ప్రైవేట్ సిబ్బందిని నియమించుకుంటే కఠినచర్యలు తీసుకుంటామని స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖ కమిషనర్ చిరంజీవులు ఆదేశాలు జారీచేశారు. అప్పటినుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మందగించింది. తమకు ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని కేటాయించాలని కమిషనర్ ప్రభుత్వానికి విన్నవించారు. స్పందించిన ప్రభుత్వం 150 మందిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. వారిలో ఎక్కువ మందిని డాటా ఆపరేటర్లుగా నియమించనున్నారు. రిజిస్ట్రేషన్లు ఎక్కువసంఖ్యలో జరుగుతున్న రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలకు నలుగురు చొప్పున, మిగతా జిల్లాలకు అవసరాన్ని బట్టి ఒకరు, ఇద్దరు లేదా ముగ్గురిని కేటాయించారు. దీనిపై రిజిస్ట్రేషన్లశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు స్థితప్రజ్ఞ, సామల సహదేవ్, ప్రణయ్‌కుమార్ తదితరులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మూడ్రోజులు తేలికపాటి వానలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** వచ్చే మూడ్రోజులు రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తమిళనాడు పరిసర ప్రాంతాల్లో సముద్రమట్టానికి 5.8 కిమీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, దీని ప్రభావం తెలంగాణపై ఉండబోదని చెప్పారు. మరికొన్నిరోజుల వరకు రుతుపవనాలు బలహీనంగా ఉంటాయన్నారు.

## నేషనల్ లేబర్ కోఆపరేటివ్స్ సమాఖ్య బోర్డు సభ్యురాలిగా రాజ్యలక్ష్మి



రాజ్యలక్ష్మి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** నేషనల్ లేబర్ కో ఆపరేటివ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సభ్యురాలిగా రాష్ట్రానికి చెందిన దండుగుల రాజ్యలక్ష్మి ఎంపికయ్యారు. మొత్తం 15 మంది సభ్యులకుగాను.. 12 మందిని జనరల్ క్యాటగిరీ నుంచి మిగిలిన ముగ్గురిలో ఎస్సీ, ఓబీసీ నుంచి ఒక్కొక్కరిని, ప్రభుత్వం తరపున ఒకరిని నామినేట్ చేశారు. వీరంతా ఐదేండ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. రాజ్యలక్ష్మి సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గౌరవెల్లి వాసి. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆమెను ఉత్తమ మహిళగా ఎంపికచేసి సన్మానించింది. లేబర్ సొసైటీలు ఏర్పాటుచేయడంలో రాజ్యలక్ష్మి చురుకుగా వ్యవహరించారు. 2015లో నేషనల్ కో ఆపరేటివ్ చైర్మన్ చందుపాల్‌సింగ్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. లేబర్ సొసైటీలకు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చేందుకు కృషిచేస్తామని రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## హలో సక్కు గారు.. నేను సీఎం కేసీఆర్‌ను

### ఆసిఫాబాద్ ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రి ఫోన్
### టీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదుపై ఆరా
### పార్టీ కార్యాలయ పనులు ప్రారంభించాలని సూచన





**ఆసిఫాబాద్, నమస్తే తెలంగాణ:** ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు.. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు స్వయంగా ఫోన్ చేశారు. శనివారం ఉదయం 10.20 గంటలకు సీఎం కార్యాలయం నుంచి ఫోన్‌చేసి.. 'హలో సక్కు గారు' అని పలుకరించారు. ఇందుకు సక్కు 'రాం రాం సార్' అంటూ స్పందించారు. వారిమధ్య మూడునిమిషాలపాటు సంభాషణ జరిగింది. నియోజకవర్గంలో టీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎలా నడుస్తున్నదని, పార్టీ శ్రేణులు ఎలా ముందుకెళ్తున్నారని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషిచేయాలని సూచించారు. జిల్లాకేంద్రంలో నిర్మించే పార్టీ కార్యాలయ పనులను త్వరలో ప్రారంభించాలని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 26 వేల సభ్యత్వాలను ఆన్‌లైన్ చేశామని, ఇంకా ఆరు వేల సభ్యత్వాలను ఆన్‌లైన్ చేయాల్సి ఉన్నదని సక్కు.. సీఎం కేసీఆర్‌కు వివరించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బ్రహ్మాండంగా నడుస్తున్నదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంతృప్తి వ్యక్తంచేశారు. రాష్ట్రంలో సభ్యత్వ నమోదులో ఇప్పటివరకు ఆసిఫాబాద్ నియోజకవర్గం మూడో స్థానంలో ఉన్నది.

# నదీ జలాలపై కేంద్రం కుట్రలు

### నదీబేసిన్ల నిర్వహణ బిల్లుతో రాష్ట్రాల హక్కులకు విఘాతం
### రాష్ట్రాలు అప్రమత్తం కావాలి.. జలపరిరక్షణ బిల్లులను ఆమోదించుకోవాలి
### మీరే ముందడుగు వేయాలి.. మీపై నమ్మకం ఉన్నది
### ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్రసింగ్ లేఖ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** నదీజలాలను బలవంతంగా లాక్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా, తరుణ్‌భారత్ సంఘ్ నిర్వాహకుడు రాజేంద్రసింగ్ ఆందోళన వ్యక్తంచేశారు. ఇందుకు సంబంధించిన నదీబేసిన్ల నిర్వహణ బిల్లును త్వరలో పార్లమెంట్‌లో ఆమోదింపజేసుకొనేందుకు కేంద్రం అడుగులువేస్తున్నదని, రాష్ట్రాలు అప్రమత్తం కావాల్సిన అవసరం ఉన్నదని హెచ్చరించారు. రాష్ట్రాలు తమ హక్కులను కాపాడుకొనేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదన్న రాజేంద్రసింగ్.. ఈ విషయంలో తెలంగాణ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ముందడుగుపడాలని ఆకాంక్షించారు. ఈ మేరకు కేసీఆర్‌పై తనకు నమ్మకం ఉన్నదని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌కు వచ్చిన రాజేంద్రసింగ్.. నగరంలోని పలు చెరువులను పరిశీలించడంతోపాటు సీఎం కేసీఆర్‌కు ఒక లేఖ రాశారు. ప్రధానంగా కేంద్రం రూపొందించిన నదీ బేసిన్ల నిర్వహణ బిల్లు, దాని పర్యవసానాలను లేఖలో ప్రస్తావించారు. నదీ బేసిన్లను దోపిడీ చేసేందుకు కేంద్రం ఈ బిల్లును తీసుకొస్తున్నదన్నారు. ఇది అమలులోకి వస్తే జలాలు సమృద్ధిగా ఉన్న రాష్ట్రాలు లోటులోకి వెళ్తాయని, కొంతమేర లోటు ఉన్న ప్రాంతాలు సంక్షోభంలోకి పోతాయని ఆందోళన వ్యక్తంచేశారు. తద్వారా రాష్ట్రాల్లోని జలవనరులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధం లేకుండానే దోపిడీకి గురవుతాయని హెచ్చరించారు. నదీ జలాలు కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ, ఆయా నదీజలాలపై బేసిన్ రాష్ట్రాలకే సంపూర్ణ హక్కులు ఉంటాయని రాజేంద్రసింగ్ స్పష్టంచేశారు. ప్రస్తుతం రాష్ట్రాల జాబితాలోని ఏడో షెడ్యూల్ ప్రకారం రాష్ట్రాలకు జల వనరులపై హక్కులు ఉన్నాయని, కానీ కేంద్రం అందుకు విరుద్ధంగా 73, 74వ సవరణల ద్వారా స్థానిక హక్కులను ధ్వంసం చేసేందుకు, వాటిని హరించేందుకు కుట్రపన్నుతున్నదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రాలన్నీ ఆ బిల్లును వ్యతిరేకించి.. తమ హక్కులను కాపాడుకొనేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రం బిల్లు ప్రవేశపెట్టడానికి ముందుగానే రాష్ట్రాలు తమ శాసనసభల్లో 'జల పరిరక్షణ బిల్లు-2019'ను ఆమోదించుకోవాలని చెప్పారు. తెలంగాణ శాసనసభలోనూ వెంటనే బిల్లును పెట్టి ఆమోదించుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రాజేంద్రసింగ్ కోరారు. తాను అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి రివర్ లిటరసీపై నోట్‌ను అందజేస్తున్నానని, రాష్ట్రాల హక్కులను కేంద్రం హరించకుండా ఉండేందుకు ప్రత్యేకంగా ఆయా అసెంబ్లీల్లో జల పరిరక్షణ బిల్లులను తీసుకురావాల్సిందిగా కోరుతున్నట్టు తెలిపారు.



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నెక్నాంపూర్ చెరువు వద్ద శనివారం నిర్వాహకులతో ముచ్చటిస్తున్న వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్రసింగ్, తెలంగాణ జలవనరుల సంస్థ చైర్మన్ వీ ప్రకాశ్

#### రాష్ట్రాల బిల్లుతోనే కేంద్రానికి చెక్

రాజేంద్రసింగ్ సూచించినట్టుగా రాష్ట్రాలు ప్రత్యేకంగా జల పరిరక్షణ బిల్లును తీసుకురావడం వల్ల కేంద్రం దూకుడుకు చెక్ పెట్టవచ్చని సాగునీటిరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేంద్రం తెచ్చే బిల్లులో రాష్ట్రాలకు విఘాతం కలిగించే అంశాలపై న్యాయపరమైన అడుగులు వేసినపుడు.. ఆయా రాష్ట్రాలు ముందుగా తెచ్చుకున్న బిల్లులు రక్షగా నిలుస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇప్పటికే మహారాష్ట్ర ఈ బిల్లును ఆమోదించుకొని గవర్నర్‌కు పంపిందని, తెలంగాణ కూడా ప్రత్యేకంగా ఈ బిల్లును రూపొందించుకొని ఆమోదించుకుంటే బాగుంటుందని పేర్కొన్నారు.

#### గ్రేటర్ చెరువులను సందర్శించిన రాజేంద్రసింగ్

రెండ్రోజులుగా గ్రేటర్ హైదరాబాద్‌లోని చారిత్రక జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌తోపాటు పలు చెరువులను రాజేంద్రసింగ్ పరిశీలించారు. హిమాయత్‌సాగర్ వెనుక రాత్రివేళల్లో కొందరు అక్రమంగా నిర్మాణవ్యర్థాలను పారబోసిన దృశ్యాన్ని చూశారు. అనంతరం పర్యావరణ పరిరక్షకురాలు మధులిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇబ్రహీంబాగ్ (నెక్నాంపూర్) చెరువు, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆధునీకరణ పనులు చేపట్టిన సాగర్ రింగురోడ్డులోని మద్దెలకుంటను సందర్శించారు. తెలంగాణ జలవనరుల సంస్థ చైర్మన్ వీ ప్రకాశ్, హైదరాబాద్ చెరువుల విభాగం సూపరింటెండెంట్ ఇంజినీర్ భీంప్రసాద్ తదితరులు రాజేంద్రసింగ్ వెంట ఉండి తెలంగాణ ప్రభుత్వం పట్టణ చెరువుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.

## నేడు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు ఆదివారం విడుదలచేయనున్నట్టు ఇంటర్‌బోర్డ్ కార్యదర్శి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. bie.telangana.gov.in అనే వెబ్‌సైట్‌లో ఫలితాలు చూసుకోవచ్చు.

## 19 నుంచి డీ ఫార్మసీ కౌన్సెలింగ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో డీ ఫార్మసీ కోర్సుల్లో (ఎంపీసీ, బైపీసీ విభాగం) ప్రవేశాల కోసం ఈ నెల 19న కౌన్సెలింగ్ ప్రారంభించనున్నట్టు అడ్మిషన్ కన్వీనర్ నవీన్‌మిట్టల్ తెలిపారు. 20న ధ్రువపత్రాల పరిశీలన, 20, 21 తేదీల్లో వెబ్‌ఆప్షన్ల ఎంపిక, 22న ఆప్షన్ల ఎంపికను ఫ్రీజింగ్‌చేసి సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు.

# ఎంబీబీఎస్ కేరాఫ్ అబ్రాడ్

### టీన్యూస్, నమస్తే తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో 'అబ్రాడ్ ఎంబీబీఎస్ ఎడ్యుకేషన్ ఫెయిర్-2019'
### 30 కన్సల్టెన్సీల ద్వారా విద్యార్థులకు అవగాహన

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** 'ఏ దేశంలోని ఏ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ కోర్సు బాగుంటుంది? ఎక్కడ ఎలాంటి వాతావరణం ఉంటుంది? చదువుకొనేందుకు అయ్యే ఖర్చెంత? కల్పిస్తున్న సౌకర్యాలేమిటి? అనే అనేక సందేహాలను నివృత్తి చేసుకొనేందుకు ఒక అద్భుతమైన అవకాశం. టీన్యూస్, నమస్తే తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో 'అబ్రాడ్ ఎంబీబీఎస్ ఎడ్యుకేషన్ ఫెయిర్-2019' పేరుతో రెండ్రోజులపాటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విదేశాల్లో ఎంబీబీఎస్ కోర్సుపై 30 కన్సల్టెన్సీల ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్యభవన్‌లో ఏర్పాటుచేసిన ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ శనివారం జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఎడ్యుకేషన్ ఫెయిర్‌లోని అన్ని స్టాళ్లను సందర్శించి, అబ్రాడ్‌లో ఎంబీబీఎస్ విద్య గురించి ఆసక్తితో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీన్యూస్ సీఈవో నారాయణ్‌రెడ్డి, ఎడిటర్ సురేశ్, సీజీఎం ఉపేందర్, ఉర్దూ పత్రిక ఎడిటర్ ఖయ్యూం అన్వర్, డీజీఎం కిరణ్‌కుమార్, కేకే మీడియా కరుణాకర్, అపెక్స్ దినేశ్ తదితరులు పాల్గొన్నారు. ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు భారీసంఖ్యలో హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఒక్కో స్టాల్ తిరుగుతూ తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విదేశాల్లో ఎంబీబీఎస్ కోర్సును అందిస్తున్న వర్సిటీలు, ఫీజుల వివరాలు, అక్కడ వాతావరణం, వీసా సమాచారం, విద్యార్థులకు అందిస్తున్న వసతులు తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.



శనివారం ఖైరతాబాద్‌లో అబ్రాడ్ ఎంబీబీఎస్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ సంతోష్‌కుమార్. చిత్రంలో టీన్యూస్ సీఈవో నారాయణ్‌రెడ్డి, ఎడిటర్ సురేశ్ తదితరులు

#### సందేహాలు తొలగిపోయాయి



ఇక్కడ ప్రయత్నించినా ఎంబీబీఎస్‌లో సీటు రావడం లేదు. డెంటల్‌లో సీటు వస్తుంది. మేనేజ్‌మెంట్‌లో సీటంటే చాలా ఖర్చుతో కూడుకున్నది. అందుకే అబ్బాయిని అబ్రాడ్‌లో ఎంబీబీఎస్ చేయించాలనుకున్నా. విదేశాల్లో ఎంబీబీఎస్ విద్య, సౌకర్యాలు, ఖర్చు వంటి చాలా విషయాలను ఎడ్యుకేషన్ ఫెయిర్ ద్వారా తెలుసుకున్నాం. అబ్రాడ్ ఎంబీబీఎస్‌పై మంచి అవగాహన వచ్చింది. గతంలో చాలా సందేహాలుండేవి. ఇప్పుడు తొలగిపోయాయి. మాది సిద్దిపేట జిల్లాలోని చిన్న గ్రామం. మాలాంటివారికి ఈ ఫెయిర్ ఎంతో ఉపయోగపడింది. **- శ్రీనివాస్ (విద్యార్థి అనిరుధ్ చంద్రదీప్ తండ్రి)**

#### ఫెయిర్ ద్వారా క్లారిటీ వచ్చింది



మాది పెద్దపల్లి జిల్లా. మన దేశంలో నీట్‌లో ర్యాంకు వస్తేనే ఎంబీబీఎస్ సీటు వస్తుంది. ఎంబీబీఎస్ చేయాలంటే రూ. కోటి నుంచి రూ. 1.5 కోట్లు ఖర్చవుతుంది. మధ్యతరగతివారు ఇంత వెచ్చించి పిల్లల్ని ఎంబీబీఎస్ ఎలా చదివించగలరు. విదేశాల్లో రూ.35 లక్షల్లోనే ఎంబీబీఎస్ చదువొచ్చు. రూ.50 లక్షల ఖర్చుతో పీజీ పూర్తి చేయవచ్చు. మంచి సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించి అబ్రాడ్‌లో ఎంబీబీఎస్ కోర్సు గురించి వివరించడంతో మాకు క్లారిటీ వచ్చింది. ఇదొక మంచి కార్యక్రమం. **- ఓంప్రకాశ్, సుమలత, విద్యార్థిని తల్లిదండ్రులు**

#### చాలా విషయాలు తెలుసుకున్నా



మాది హైదరాబాద్. ఆస్ట్రేలియాలో ఎంబీబీఎస్ కోర్సు పూర్తిచేయడమే నా లక్ష్యం. అక్కడ నాణ్యమైన విద్యను అందిస్తారని తెలుసుకున్నా. వైద్యవిద్యపై విదేశాల్లో చాలా శ్రద్ధ చూపుతారు. అబ్రాడ్‌లో ఎంబీబీఎస్ చేయాలని కోరిక ఉన్నది. కానీ, ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియలేదు. అబ్రాడ్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నా. నాకు ఎంతో ఉపయోగపడింది. **- శ్రావణి, విద్యార్థిని**

#### పోటీ తక్కువని తెలిసింది



మాది హైదరాబాద్. మా అమ్మాయికి ప్రభుత్వ వర్సిటీలో సీటు రాలేదు. మేనేజ్‌మెంట్ కోటాలో సీటు కొని చదివించలేం. అబ్రాడ్‌లో అయితే ఎంబీబీఎస్ కోర్సుకు పోటీ తక్కువగా ఉంటుందని, సులభంగా సీటు దొరకడంతోపాటు తక్కువ ఫీజులో కోర్సు పూర్తిచేయొచ్చని తెలుసుకున్నాం. ఉక్రెయిన్, జార్జియా దేశాల్లో ఎంబీబీఎస్ కోర్సుకు ఫీజు తక్కువగా ఉంటుందని ఫెయిర్ ద్వారా తెలిసింది. **- సుస్మిత్, హైమావతి, విద్యార్థిని తల్లిదండ్రులు**

## తొలిరోజు 1,591 మందికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు

### రాష్ట్రంలో మొదలైన టీచర్ల నియామక ప్రక్రియ
### శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జగదీశ్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెల్లడించిన టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ ఫలితాల అనంతరం కీలకమైన టీచర్ల నియామక ప్రక్రియ శనివారం మొదలైంది. తొలిరోజు 1,591 మందికి నియామక పత్రాలు అందించినట్టు రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ తెలిపారు. పాత పది జిల్లాల ప్రకారం జిల్లాస్థాయి కమిటీలు.. అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందించినట్టు పేర్కొన్నారు. వీరంతా ఈ నెల 15వ తేదీ నుంచి విధుల్లో రిపోర్ట్ చేయనున్నారని పేర్కొన్నారు. కొన్ని జిల్లాల్లో స్కూల్ అసిస్టెంట్, పీఈటీ, లాంగ్వేజ్ పండిట్ల ఎంపిక పూర్తికాగా.. మరికొన్ని జిల్లాల్లో పీఈటీల నియామకం ఇంకా ప్రారంభం కాలేదు. మెదక్‌లో ఆదివారం స్కూల్ అసిస్టెంట్ /లాంగ్వేజ్ పండిట్‌లకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. నూతన టీచర్లకు విద్యాశాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి బీ జనార్దన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

**జిల్లాలవారీగా అపాయింట్‌మెంట్ ఆర్డర్ల జారీ వివరాలు**

| జిల్లా | స్కూల్‌అసిస్టెంట్ల సంఖ్య | లాంగ్వేజ్ పండిట్ల సంఖ్య | |
|---|---|---|---|
| రంగారెడ్డి | 151 | 84 | |
| మహబూబ్‌నగర్ | 294 | 58 | |
| వరంగల్ | 107 | 20 | |
| ఆదిలాబాద్ | 68 | - | |
| కరీంనగర్ | 194 | - | |
| నిజామాబాద్ | 54 | 39 | |
| హైదరాబాద్ | 81 | 8 | పీఈటీ 3 |
| ఖమ్మం | 70 | 31 | |
| నల్లగొండ | 266 | 63 | |

## నేషనల్ స్పోర్ట్స్ వర్సిటీకి గిరిజన విద్యార్థి

### ఎంట్రెన్స్‌లో హరిలాల్‌కు మూడోర్యాంకు



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** బాలానగర్‌లోని రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ విద్యార్థి రమావత్ హరిలాల్ మణిపూర్‌లోని నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రవేశం పొందాడు. ఈ స్కూల్ ప్రవేశ పరీక్షలో హరిలాల్ మూడోర్యాంకు సాధించాడు. నాగర్‌కర్నూల్ జిల్లాలో చిన్న మారుమూల ప్రాంతంలోని గిరిజనతెగకు చెందినవాడు హరిలాల్. ఆయన తండ్రి వికలాంగుడు. అయినా ఆటలపై మక్కువతో సాధనచేసి నేషనల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశంపొందాడని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యారంగ సంస్థల తరపున స్పోర్ట్స్ స్కూల్‌లో ఎంపికకావడం ఇదే తొలిసారని తెలిపారు.

**ముహూర్తం**

సూర్యోదయం: 5.53 గంటలకు

సూర్యాస్తమయం: 6.51 గంటలకు

వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, ఆషాఢమాసం, శుక్లపక్షం, త్రయోదశి, నక్షత్రం: జ్యేష్ఠ సాయంత్రం 5.27 వరకు, తదుపరి మూల, అమృతఘడియలు: ఉదయం 8.17 నుంచి 9.53 వరకు, రాహుకాలం: సాయంత్రం 5.13 నుంచి 6.51 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 5.07 నుంచి 5.59 వరకు, వర్జ్యం: లేదు.

**లోకం పోకడ**



నీళ్లకోసం మీరిలా స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదమ్మా.. నేరుగా మీ ఇంటికే సరఫరా చేస్తారు!

## ఎస్సై పోస్టులకు 1,272 మంది ఎంపిక

### వీరిలో 992 మంది పురుషులు, 280 మంది మహిళలు ■ తుది ఫలితాలు విడుదలచేసిన టీఎస్‌ఎల్పీఆర్బీ
### వెబ్‌సైట్‌లో ఎంపికైన ఉద్యోగార్థుల జాబితా ■ సందేహాలుంటే రేపటివరకు దరఖాస్తు చేసుకోవచ్చు
### ఎంపికైన అభ్యర్థులకు త్వరలో వైద్యపరీక్షలు ■ మండలి చైర్మన్ వీవీ శ్రీనివాసరావు వెల్లడి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర పోలీస్ శాఖలో ఎస్సై, తత్సమాన పోస్టులు, ఫింగర్‌ప్రింట్ బ్యూరో ఏఎస్సై పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్‌ఎల్పీఆర్బీ) శనివారం విడుదలచేసింది. ఎంపికైన ఉద్యోగార్థుల వివరాల జాబితాను 'www.tslprb.in' వెబ్‌సైట్‌లో పెట్టింది. అభ్యర్థులు వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి కటాఫ్ మార్కులు, ఇతర వివరాలు తెలుసుకోవచ్చని టీఎస్ఎల్పీఆర్బీ చైర్మన్ వీవీ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో సూచించారు. సివిల్ ఎస్సై, తత్సమాన పోస్టులు కలిపి మొత్తం 1,272 పోస్టులకుగాను 992 మంది పురుషులు, 280 మంది మహిళలు ఎంపికయ్యారని తెలిపారు. మొత్తం 710 సివిల్ ఎస్సై పోస్టులకుగాను 479 మంది పురుషులు, 231 మంది మహిళాఅభ్యర్థులు ఎంపికయ్యారని, 275 రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్(ఆర్ఎస్సై) పోస్టులకుగాను 246 మంది పురుషులు, 29 మంది మహిళలు, ఫింగర్‌ప్రింట్ బ్యూరో ఏఎస్సై 26 పోస్టులకుగాను 18 మంది పురుషులు, ఎనిమిది మంది మహిళలు సెలక్టయ్యారని వివరించారు. మిగితా క్యాటగిరి లోనూ ఉద్యోగార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే మెడికల్ పరీక్షలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

#### అనుమానాల నివృత్తికి రేపటివరకు చాన్స్

తుదిరాతపరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో వ్యక్తిగతంగా ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు బోర్డు చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటల్లోపు వెబ్‌సైట్‌లో సూచించినవిధంగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.2 వేలు, ఇతరులు రూ.3 వేలు ఫీజు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. అభ్యర్థులకు సమాధానాలను ఆన్‌లైన్‌లో మాత్రమే తెలియజేస్తామని పేర్కొన్నారు. తుది ఎంపికపై మాత్రమే సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని, వ్యక్తిగత అభ్యర్థనలు పరిగణనలోకి తీసుకోబోమని ఆయన స్పష్టంచేశారు.

# పల్లెల్లో పారిశ్రామిక ప్రగతి

### మధ్యతరహా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం
### స్థానికంగానే శిక్షణ, అవగాహన సదస్సులు
### రూ.45 లక్షలు విడుదలచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పల్లెల్లో ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం బాటలు వేస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లోనూ పారిశ్రామికరంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధంచేస్తున్నది. ఇప్పటికే గ్రామీణ పారిశ్రామికవేత్తలకు ఆయారంగాల్లో సబ్సిడీలను అందిస్తున్న ప్రభుత్వం.. మరింత ప్రోత్సాహం అందించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నది. గ్రామీణ పారిశ్రామికరంగాలవారికి శిక్షణ, అవగాహన కోసం తొలివిడుతగా ప్రభుత్వం రూ.45.04 లక్షలు విడుదలచేస్తూ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీవర్గాల నుంచి నూతన పారిశ్రామికవేత్తలు రావాలనే ఉద్దేశంతో పరిశ్రమల ఏర్పాటుకు సీఎం కేసీఆర్ చేయూతనిస్తున్నారు. విద్యుత్ సబ్సిడీ, నీటి వసతులు, రుణాలు ఇచ్చేలా ఆదేశాలిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు.

#### మరింత విస్తరించే అవకాశాల పరిశీలన

గ్రామీణప్రాంతాల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఎక్కువ అవకాశాలున్నాయని గ్రామీణాభివృద్ధి అధికారులు గుర్తించారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న కుటీర పరిశ్రమలను పరిశీలించారు. వాటిని విస్తరించేందుకు నివేదికలు తయారుచేశారు. అటుకులు, మక్కజొన్నలు, బ్రెడ్, బిస్కెట్లు, విస్తరాకులతోపాటు మరింత విస్తరించే అవకాశాలున్న పరిశ్రమలు, వాటికి కావాల్సిన యంత్రాలు, నిధులు, రుణాల అంశాలపై గ్రామాలవారీగా పరిశీలన చేశారు. ప్రస్తుతం మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటుచేస్తే.. గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.



ఇందులోభాగంగా కొత్తగా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించి, ఇప్పటికే చిన్న, కుటీర పరిశ్రమలుగా ఉన్నవాటిని విస్తరించి, మరింత మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులోభాగంగా జిల్లా, రెవెన్యూ డివిజన్లతోపాటు కొన్ని పెద్ద మండలాలవారీగా శిక్షణ, అవగాహన సదస్సులను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికోసం ప్రభుత్వం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి నిధులు కేటాయించింది.



మేడిగడ్డ బరాజ్ నుంచి వచ్చి చేరిన గోదావరి జలాలతో కళకళలాడుతున్న అన్నారం బరాజ్



కన్నెపల్లి నుంచి ఎత్తిపోసిన నీరు గ్రావిటీ కాల్వ ద్వారా అన్నారం బరాజ్‌కు చేరుకొంటున్న దృశ్యం



మంథని వద్ద గోదావరిలో ఎదురెక్కుతున్న జలాలను చూస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్. చిత్రంలో టీఆర్ఎస్ జిల్లా సభ్యత్వ నమోదు పరిశీలకుడు కర్ర శ్రీహరి, తదితరులు కూడా ఉన్నారు.

# కాళేశ్వర జలతరంగం

మొదటిపేజీ తరువాయి...

భూములిచ్చిన రైతులు తీర్మానించుకుంటున్నరు. మేడిగడ్డ బరాజ్, కన్నెపల్లి పంప్‌హౌస్.. అక్కడి నీటి విడుదల.. అక్కడి నుంచి పదమూడున్నర కిలోమీటర్ల దూరం వరకు అడవిని, కొండలు గుట్టల్ని చీల్చుకుంటూ మరో నదిలా పాలసముద్రం పారినట్టు గ్రావిటీ కెనాల్‌లో నీళ్లు.. అన్నారం బరాజ్‌లోకి చేరుతున్న నీటి ప్రవాహం.. అపూర్వ దృశ్యకావ్యం. దేనికదే ప్రత్యేకత. మూడేండ్ల శ్రమ. కాలానికే యాష్టకొచ్చే రీతిలో జరిగిన పని. యుద్ధప్రాతిపదిక అంటే ప్రపంచంలోనే అసలైన నిర్వచనం. 'కాకతీయులు గొలుసుకట్టు చెరువుల్ని కట్టిస్తే.. తెలంగాణ సర్కార్, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ చరిత్రను తిరగరాసిండు. అవతలివానికి కండ్లుకుట్టేంత కష్టపడ్డడు. రాత్రనక పగలనక తను నడిచిండు. తనతోపాటు అందరినీ నడిపిచ్చిండు. తెలంగాణకు తెలివెక్కడిది? వాళ్లకు పాలించుడెక్కడ వస్తది? అని నీల్గిన నాలుకలు కరుచుకునేలా చేసిన మొనగాడు కేసీఆర్' అని తెలంగాణ జల చరిత్రను చరితార్థం చేసిన అబ్బురపడే సందర్భం. వానల్లేవని బెంగటిల్లే తెలంగాణ రైతాంగం ఒక్కసారి మేడిగడ్డ చూస్తే ధైర్యం వస్తది. కన్నెపల్లి నుంచి అన్నారం నదిలాగా.. అదీ నదికి అభిముఖంగా పారే జల దృశ్యం కనులారా చూస్తే భరోసా వస్తది. అవును. నిజం. అదొక అపురూప దృశ్యకావ్యం. దేశదేశాల నుంచి సాంకేతిక నిపుణులు ఇప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్‌లో పనులు చేస్తూనే ఉన్నారు.

### మేడిగడ్డ కండ్ల చూడవలసిందే!

కాళేశ్వరం గొలుసుకట్టు ప్రాజెక్టుల్లో గోదారమ్మ ఒదిగి ఉన్న దృశ్యాలను కండ్ల చూడవలసిందే. కడుపునిండా తిన్న తృప్తిని మూటగట్టుకోవలసిందే. మేడిగడ్డ బరాజ్.. 16.17 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టులో శనివారం సాయంత్రానికి 5.5 టీఎంసీల నీరు వచ్చి చేరింది. పాలసంద్రం వలె ఎటుచూస్తే అటు నీళ్లు. ఇక్కడినుంచి దాదాపు 25 కిలోమీటర్ల దూరం వరకు చేరిన బ్యాక్ వాటర్. అంబటిపల్లి, సూరారం, బెగ్లూరు, బొమ్మాపూర్, బ్రాహ్మణపల్లి, మహదేవ్‌పూర్, కన్నెపల్లి.. ఇలా మంథని వరకు గోదావరి బ్యాక్ వాటర్. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి శనివారం వరకు ఒకటో నంబర్ పంప్ నుంచి 0.9 టీఎంసీ, మూడో నంబర్ పంప్ నుంచి 0.45 టీఎంసీ, నాలుగో నంబర్ పంప్ నుంచి 0.48టీఎంసీ, ఆరో నంబర్ పంప్ నుంచి ఒక టీఎంసీ.. ఇలా దాదాపు 2.9 టీఎంసీల నీటిని ఎత్తిపోశారు. కన్నెపల్లి నుంచి అన్నారం బరాజ్‌వరకు గ్రావిటీ కాల్వ ద్వారా దాదాపు 13.5 కిలోమీటర్ల దూరంలో 36 మీటర్ల వెడల్పుతో గోదావరి పరుగులు పెడుతున్నది. 10.87 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన అన్నారం బరాజ్‌లోకి శనివారం సాయంత్రానికి 1.37 (కన్నెపల్లి నుంచి పంపింగ్ చేసిన నీటిలో 1.37 టీఎంసీలు పోను కాల్వలో 13.5 కిలోమీటర్ల నీరు నిరంతరాయంగా ప్రవహిస్తూనే ఉన్నది) టీఎంసీల నీరు వచ్చి చేరింది. దట్టమైన అడవిలో గ్రావిటీ కెనాల్ పొడవునా గోదావరి పరవళ్లు. ఆకుపచ్చని అరణ్యంలో అపురూప దృశ్యం.



కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి కెనాల్ ద్వారా అన్నారం బరాజ్‌కు తరలివెళ్తున్న గోదావరి జలాలు

### ఇన్ని నీళ్లను కండ్ల చూస్తామని అనుకోలేదు

'బీడువారిన తెలంగాణలో గిన్ని నీళ్లను చూస్తామని కలలో కూడా అనుకోలేదు. కానీ సీఎం కేసీఆర్ మొండి పట్టుదలతో, గుండె ధైర్యంతో గోదారమ్మను మెప్పించి, బీడు భూముల ఆకలి తీర్చి అన్నదాతకు జీవధార పోస్తాండు' అని మేడిగడ్డ, కన్నెపల్లి, అన్నారం బరాజ్‌లకు వరద ప్రవాహంలా తెలంగాణ నలుమూలల నుంచి వస్తున్న ప్రజలు నిశ్చితాభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నారు. జూన్ 21న సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసినప్పటినుంచి ప్రాజెక్టును చూసి రావలసిందే అని తీర్మానించుకొన్నారని శనివారం తరలివచ్చిన వివిధ రంగాల ప్రజలను చూస్తే అర్థమవుతున్నది 'గిన్ని నీళ్లను కండ్ల జూస్తమని కలలో కూడా అనుకోలేదు. కేసీఆర్ కడుపు సల్లంగుండ. కంటికి అందనంత దూరంలో నీళ్లు. ఈ నీళ్లను జూస్తే దసరా పండుగనాడు పాలపిట్టను చూసి, జమ్మి పంచుకున్నంత సంబురంగా ఉంది. దీపావళి పండుగనాడు కొత్తబట్టలు కట్టుకున్నట్టుంది' అని మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బంజెర గ్రామానికి చెందిన అయోధ్యరామయ్య అనే రైతు మేడిగడ్డ దగ్గర ముచ్చటపడ్డాడు. వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలం రోళ్లకల్లు గ్రామానికి చెందిన లునావత్ లష్కర్ అనే రైతు 'మా ఊళ్లో నారు పోసినం. పేపర్లల్ల, టీవీలల్ల కాళేశ్వరం ప్రాజెక్టులకు నీళ్లు వచ్చినయంటే చూసిపోదామని వచ్చినం. ఇక్కడికొచ్చినంక మనసు హుషారుగున్నది. సీఎం కేసీఆర్ పడ్డ కష్టం ఫలించింది' అని సంబురపడ్డాడు.



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బరాజ్‌ను చూసేందుకు వచ్చి సెల్ఫీలు తీసుకొంటూ సంబురపడుతున్న సందర్శకులు

## గర్వపడుతున్నం



**ప్రభుత్వం** ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో మేడిగడ్డ బరాజ్.. మా ఊరిలో నిర్మించినందుకు గర్వంగా ఉంది. ఎక్కడికి వెళ్లినా కాళేశ్వరం గురించి చెప్పుకుంటుంటే అది మా ఊళ్లో ఉందని చెప్తూ గర్వంగా ఫీలవుతున్నాం. మేడిగడ్డ బరాజ్‌వాసులుగా ప్రభుత్వం మమ్ముల్ని మార్చింది. గతంలో అంబట్‌పల్లి గ్రామమంటే ఎవ్వరికీ తెలియదు. ఇప్పుడు మమ్మల్ని ప్రత్యేకంగా గౌరవిస్తూ బరాజ్ వివరాలు అడిగి తెలుసుకొంటున్నారు. ఈ బరాజ్‌తో మా ఊళ్లో వ్యాపారం జోరుపెరిగి, చాలామంది జీవనోపాధి పొందుతున్నారు. నా వంతుగా బరాజ్ కోసం భూమి నివ్వడం సంతోషాన్నిచ్చింది.

-నారం సంపత్, అంబట్‌పల్లి రైతు

## ఊరు బాగుపడింది



**మేడిగడ్డ** బరాజ్ కోసం నాతోపాటు మా గ్రామ రైతులమంతా సహకరించాం. బరాజ్‌కు భూములిచ్చిన దాతలుగా నిలిచామన్న సంతృప్తి వెలకట్టలేనిది. రోడ్డు సౌకర్యం బాగుపడటంతో సంతృప్తిగా ఉన్నాం. బరాజ్‌ను చూసేందుకు అధికసంఖ్యలో ప్రజలు రావడంతో ఇక్కడి రోడ్డుపై షాపులు ఏర్పాటుచేసుకొని కొందరు గ్రామస్థులు ఉపాధి పొందుతున్నారు. రోజుకోసారైనా బరాజ్‌ను చూసి రానిదే సంతృప్తి ఉండదు.

-నాగుల లక్ష్మారెడ్డి, సర్పంచ్, సూరారం

## భూములియ్యకుంటే తప్పుచేసినవాళ్లమైతుము

**ప్రాజెక్టుల** నిర్మాణానికి ఇవ్వాళ భూసేకరణ సవాల్‌గా మారింది. మొదట ఇస్తామని స్వచ్ఛందంగా ముందుకొచ్చిన రైతుల్ని రెచ్చగొట్టి, మాయమాటలు చెప్పి సర్కార్‌పై ఎగదోసినవారి మాటలు విని నానా యాగి చేసినవాళ్లకు.. అంబటిపల్లి, సూరారం గ్రామాల రైతులు, ప్రజలు గొప్ప గుణపాఠం నేర్పుతున్నరు. మనింట్లో వాడే కరంట్ ప్రాజెక్టుల నిర్మాణానికి ఆనాడు అక్కడి వాళ్లు భూములివ్వకుంటే ఇయ్యాల మనిండ్లకు కరంట్ వచ్చేదా? అట్లనే మేము ఈ ప్రాజెక్టుకు భూములివ్వకుంటే తప్పుచేసిన వాళ్లమైతుము. ప్రపంచంలోనే ఇంత గొప్ప ప్రాజెక్టుకు భూములిచ్చినం అనే కీర్తి మాకు దక్కేది కాదు. అయితే ఇంకా కొన్ని సమస్యలున్నాయి.. వాటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందనే విశ్వాసం ఉంది అని మేడిగడ్డ, కన్నెపల్లి, అన్నారం బరాజ్‌ల నిర్మాణానికి భూములిచ్చిన రైతులు నమస్తే తెలంగాణకు చెప్పారు.

## కాళేశ్వరానికి జనవరద

గోదావరి నీటితో కళకళలాడుతున్న మేడిగడ్డ, అన్నారం బరాజ్‌లను చూసేందుకు, కన్నెపల్లి నుంచి పంపింగ్ జరిగే దృశ్యాలను కండ్లారా వీక్షించేందుకు తెలంగాణ నలుమూలల నుంచి ప్రజలు వరదలా తరలివస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతులు, భక్తులు.. ఇలా అన్నివర్గాలవారు ప్రాజెక్టుల్లో నీటిని చూసి పరశించిపోతున్నారు. గోదావరి ఎత్తిపోతలను చూసి మురిసిపోతున్నారు.

### తెలంగాణకు కేసీఆర్ వరం



కాళేశ్వరం తెలంగాణకు ఎలా అయితే వరప్రదాయినో.. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా తెలంగాణకు వరం. ఆయన పట్టుదలతోనే ఇది సాధ్యమైంది. రాదనుకున్న తెలంగాణను ఎలా తీసుకొచ్చి చూపిచ్చిండో.. ఇప్పుడు అట్లనే చేసిండు. ఇంత పెద్ద ప్రాజెక్టుకు రూపం ఇచ్చి తక్కువకాలంలోనే నిర్మించి చూపడం మన అదృష్టం. ఈ ప్రాజెక్టులు చూసిన తర్వాత కచ్చితంగా కోటి ఎకరాల మాగాణం సాధ్యమన్న నమ్మకం ఉంది.

-దిడ్డి అనిల్ కుమార్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు

### ఆకలిదప్పులు తీరుతాయి



తెలంగాణ ఉద్యమంలో ఆకలిదప్పులు లేని తెలంగాణ నిర్మించుకుందాం అని ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ ఏ మాటలైతే అన్నడో వాటిని ముఖ్యమంత్రి అయిన తరువాత అక్షరాలా చేసి చూపుతున్నడు. తెలంగాణవాళ్లకు పాలన చేతకాదు. వారికి కేవలం ఉద్యమాలు చేయడమే తెలుసు అని నీల్గినవాళ్లు ఇక్కసారి ఇక్కడికి వచ్చి చూస్తే నాల్క కరుచుకుంటరు. మేడిగడ్డ, కన్నెపల్లి, అన్నారం ఇట్లా ఎన్ని ప్రాజెక్టులని! ఈసారి వర్షాలు ఆలస్యంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ చెప్తున్న మాటలకు రైతాంగం బెంగటిల్లకుండా భరోసా ఉండేందుకు ఈ ప్రాజెక్టులే నిదర్శనం.

-రత్నం, రిటైర్డ్ హెడ్‌మాస్టర్

### ప్రాజెక్టులంటే ఆంధ్రానే బోధించినం కానీ..



మేం చదువుకున్నప్పుడే కాదు టీచర్ వృత్తిని చేపట్టినంక కూడా విద్యార్థులకు ప్రాజెక్టులంటే ఆంధ్రాలోని కాటన్ బరాజ్ గురించే చెప్పుకొన్నం. ఆ రోజులు పోయి.. ఇవ్వాళ కాళేశ్వరం అన్న రోజులు వచ్చినందుకు గర్వపడుతున్నాం. ఇంత గొప్ప ప్రాజెక్టును మా పిల్లలకు జలవిజ్ఞానం పేరిట చూపిస్తాం.

-ఎన్ మాలిని, ఉపాధ్యాయురాలు

### నీళ్లను చూసినంక కష్టం పోయింది



తెలంగాణ ఉద్యమంలో ఎంత ఆర్తిగా, ఆవేశంగా, అంకితభావంతో భాగస్వాములయ్యామో అంతే అంకిత భావం, చిత్తశుద్ధితో ఇక్కడ పనిచేయడం జీవితానందాన్నిచ్చింది. మూడేండ్లపాటు పనిచేశాం. యుద్ధప్రాతిపదిక అంటే ఏమిటో సీఎం కేసీఆర్ అసలైన అర్థాన్ని కాళేశ్వరం ప్రాజెక్టుతో నిరూపించారు. ప్రభుత్వానికి ఇంతటి కమిట్‌మెంట్ లేకపోతే మేం చేసేవాళ్లం కాదు. తెలంగాణ అంటే సగర్వంగా తలెత్తి చూసేలా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మించి చూపింది. భూసేకరణ దగ్గరి నుంచి ముఖ్యమంత్రి ప్రాజెక్టును జాతికి అంకితం చేసేదాకా ఉండటం ఒక ఎత్తు అయితే.. ప్రాజెక్టులో, కాల్వల్లో నీరు ప్రవహిస్తూ నిల్వ ఉండటం చూసిన తరువాత మేం పడ్డ కష్టం అంతా పోయింది.

-ప్రకాశ్, డీఈఈ, కన్నెపల్లి

## అన్నారం @ 3.1 టీఎంసీ

మూడు మోటర్ల ద్వారా నీటి ఎత్తిపోత

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ/కాళేశ్వరం:** కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం బరాజ్‌కు శనివారం రాత్రి వరకు 3.1 టీఎంసీల నీరు చేరుకున్నది. కన్నెపల్లి పంప్‌హౌస్‌లో నిరంతరంగా మూడు మోటర్లు అన్నారం బరాజ్‌కు నీటిని ఎత్తిపోస్తున్నాయి. ప్రస్తుతం ఈ బరాజ్ గేట్ల వద్ద గోదావరి నీరు 8 మీటర్లు (గోదావరి లెవల్ 106 మీటర్ల నుంచి 114 మీటర్లకు పెరిగాయి) ఉంది. శనివారం సాయంత్రానికి అన్నారం బరాజ్‌లోకి 3.1 టీఎంసీల నీరు చేరుకున్నది. దీంతో బరాజ్‌లో 24 కిలోమీటర్ల వరకు గోదావరి పరుచుకున్నది. కన్నెపల్లి పంప్‌హౌస్‌లో 3, 4, 6వ నంబరు మోటర్లు నిరంతరాయంగా నడుస్తున్నాయి. శుక్రవారం రాత్రి 1 వ మోటర్ ఆఫ్ చేసి చిన్న మరమ్మతులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద గోదావరి నీరు 12000 క్యూసెక్కులుగా పారుతున్నదని ఇంజినీర్లు తెలిపారు. కన్నెపల్లి ఎగువన టెక్రా వద్ద ఉన్న కేంద్ర జలసంఘం గేజ్ దగ్గర 12వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతున్నది. ఈ నేపథ్యంలో మేడిగడ్డ బరాజ్ వద్ద గేట్లన్నీ పూర్తిగా మూసివేయడంతో క్రమంగా జలాశయంలో నీటినిల్వ పెరుగుతున్నది. ప్రస్తుతం 95.5 మీటర్ల వద్ద 5.5 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. దీంతో మేడిగడ్డ బరాజ్ నుంచి ఎగువకు 18 కిలోమీటర్ల మేర గోదావరిలో జలకళ ఉట్టిపడుతున్నది. మరోవైపు కడెం ప్రాజెక్టుకు స్వల్పంగా 339 క్యూసెక్కులు, ఎల్లంపల్లికి 577 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మినహా గోదావరి ప్రాజెక్టులకు వరద నమోదు కావడంలేదు. ధవళేశ్వరం బరాజ్‌కు 90,207 క్యూసెక్కుల వరద వస్తుండగా.. అధికారులు సముద్రంలోకి 90,207 క్యూసెక్కులు వదులుతున్నారు. దీంతో గత నెల ఒకటో తేదీనుంచి ఇప్పటివరకు 37.561 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలోకి పోయినట్టు రికార్డులు పేర్కొంటున్నాయి.

## కొనసాగుతున్న కృష్ణమ్మ పరవళ్లు

### ఆల్మట్టికి స్థిరంగా 1.10 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

**హైదరాబాద్/మహబూబ్‌నగర్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** కృష్ణాబేసిన్‌లో ఎగువన ఉన్న ఆల్మట్టికి వరద కొనసాగుతున్నది. రెండ్రోజులుగా జలాశయానికి 1.10 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో స్థిరంగా వస్తున్నది. దీంతో 129.72 టీఎంసీల సామర్థ్యం కలిగిన జలాశయంలో ప్రస్తుతం నీటి నిల్వ 83.78 టీఎంసీలకు చేరుకున్నది. మరో 46 టీఎంసీలు వస్తే పూర్తిస్థాయిలో జలాశయం నిండనున్నది. ఇందుకు ఐదారురోజులు పట్టే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో శనివారం నుంచి దిగువన నారాయణపూర్‌కు 5628 క్యూసెక్కుల జలాల్ని వదులుతున్నారు. కృష్ణా ఉపనది ఉజ్జయినిలో స్వల్పంగా ఇన్‌ఫ్లో తగ్గి 19,585 క్యూసెక్కులుగా కొనసాగుతున్నది. 117.24 టీఎంసీల సామర్థ్యం ఉన్న ప్రాజెక్టులో ప్రస్తుతం 44.30 టీఎంసీల నీటినిల్వ ఉన్నది. వరద ఉధృతి పెరిగి, ప్రాజెక్టు నిండితే దిగువకు నీటి విడుదలచేసే అవకాశం ఉన్నది. భీమాకు ఈ ఏడాది బాగానే వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆల్మట్టి, నారాయణపూర్, భీమా నుంచి వరద కొనసాగితే జూరాల ప్రాజెక్టు త్వరగానే పూర్తి సామర్థ్యానికి చేరుకునే అవకాశం కనిపిస్తున్నది. తుంగభద్రలో వరద స్వల్పంగా పెరిగింది. ప్రస్తుతం తుంగభద్ర డ్యాంకు 26945 క్యూసెక్కుల వరద వస్తున్నట్లుగా అధికారులు తెలిపారు.





గోదావరి నీరు వచ్చి చేరడంతో జలకళ సంతరించుకొన్న కన్నెపల్లి పంప్‌హౌస్.. (ఇన్‌సెట్) కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మూడు మోటర్లు ఎత్తిపోసిన నీరు గ్రావిటీ కెనాల్‌లో పడుతున్న దృశ్యం

- ఫొటోలు: గొట్టె వెంకన్న

CENTRAL INSTITUTE OF PLASTICS ENGINEERING & TECHNOLOGY (CIPET)
(Dept. of Chemicals & Petrochemicals, Ministry of Chemicals & Fertilizers, Govt. of India)
IDA, Phase-II, Cherlapally, Hyderabad – 500 051
ISO 9001-2015 Certified Institution
SPOT ADMISSIONS FOR LATERAL ENTRY IN
DIPLOMA IN PLASTICS TECHNOLOGY (DPT)
DIPLOMA IN PLASTICS MOULD TECHNOLOGY (DPMT)
Excellent Placement track record
Eligibility for Direct Admission in 2nd Year DPT & DPMT : 12th Std. (MPC) / ITI
Spot Admissions Starts From : 15.07.2019, Last date : 31.07.2019
The candidates have to bring their original certificates for interview cum admission and admissions shall be based on First Cum First basis only.
Further details Please Call: 9959333414 / 9849599133

KALOJI NARAYANA RAO UNIVERSITY OF HEALTH SCIENCES TELANGANA STATE
NOTIFICATION FOR ONLINE APPLICATIONS FOR UG AYUSH COURSES
Application forms are invited online from NEET - 2019 qualified candidates for admission into BAMS, BHMS, BUMS & BNYS courses for 2019-20 under Competent Authority Quota in Ayush Colleges affiliated to KNRUHS from 13-07-2019 to 20-07-2019.
For detailed notification refer to KNRUHS website: www.knruhs.in
Dated: 12-07-2019
REGISTRAR



శనివారం ఏపీలోని రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు స్వాగతం పలుకుతున్న గవర్నర్ నరసింహన్ దంపతులు, ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

# తిరుమల చేరుకున్న రాష్ట్రపతి

- నేటి ఉదయం శ్రీవారి దర్శనం
- చంద్రయాన్-2ను వీక్షించేందుకు మధ్యాహ్నం శ్రీహరికోటకు పయనం

**తిరుమల, నమస్తే తెలంగాణ:** రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శనివారం తిరుమలకు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయంలో దిగిన కోవింద్ దంపతులకు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి, పలువురు ఏపీ మంత్రులు స్వాగతం పలికారు. అనంతరం తిరుచానూర్ శ్రీ పద్మావతి అమ్మవారిని రాష్ట్రపతి కోవింద్ దంపతులు దర్శించుకున్నారు. రాత్రి పద్మావతి అతిథి గృహంలో బస చేయనున్న కోవింద్ దంపతులు ఆదివారం ఉదయం శ్రీవారి నైవేద్య విరామ సమయంలో స్వామివారి మూలవిరాట్టును దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి దంపతులు మధ్యాహ్నం శ్రీహరికోటకు బయలుదేరి వెళతారు. సోమవారం వేకువజామున షార్‌లో ఇస్రో చేపట్టే 'చంద్రయాన్-2' ప్రయోగాన్ని వీక్షిస్తారు. అనంతరం తిరుమలకు చేరుకుని అక్కడ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

# తుపాకులు వాపస్ ఇస్తే పరిహారం

- న్యూజిలాండ్‌లో వినూత్న పథకం
- క్రైస్ట్‌చర్చ్ నరమేధం నేపథ్యంలో మిలిటరీ తరహా ఆయుధాలపై నిషేధం

**విల్లింగ్టన్, జూలై 13:** న్యూజిలాండ్‌లోని క్రైస్ట్‌చర్చ్ పట్టణ వాసులు శనివారం తమ వద్దనున్న తుపాకులను ప్రభుత్వానికి అప్పగించారు. ఈ ఏడాది మార్చిలో క్రైస్ట్‌చర్చ్‌లోని మసీదులపై ఓ ఉన్మాది కాల్పులు జరిపి నరమేధం సృష్టించిన నేపథ్యంలో ఏఆర్-15 వంటి రైఫిళ్లు, పలు రకాల సెమీ ఆటోమేటిక్ మిలిటరీ తుపాకుల వాడకంపై నిషేధం విధిస్తూ న్యూజిలాండ్ ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్‌లో చట్టం అమలులోకి తెచ్చింది. నిషేధిత తుపాకులు అందజేసిన వారికి ప్రభుత్వం పరిహారం అందజేస్తున్నది. తుపాకులను అప్పగించిన 169 మందికి పోలీసులు 4.30 లక్షల న్యూజిలాండ్ డాలర్లను (2.88 లక్షల అమెరికా డాలర్లు) వారి ఖాతాలో జమ చేశారు. దేశవ్యాప్తంగా 14 వేల మంది వద్ద నిషేధిత తుపాకులు, రైఫిళ్లు ఉన్నాయని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. అయితే ఆయుధాలను అప్పగించినందుకు తమకు ఇస్తున్న పరిహారంపై పౌరులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొందరు తమ వద్ద గల ప్రభుత్వ ఆమోద తుపాకులు, ఆయుధాలను సమర్పించేందుకు కూడా ముందుకు వస్తున్నారు. కానీ వారికి పరిహారం ఇవ్వటంలేదు. సుమారు 15 లక్షల తుపాకులు ప్రజల వద్ద ఉన్నాయని, 2.50 లక్షల మంది వద్ద లైసెన్స్‌డ్ తుపాకులు ఉన్నట్లు అంచనా.



- హోటల్‌పై దాడిచేసిన ఉగ్రవాదులు
- 26 మంది మృతి, 56 మందికి గాయాలు
- మృతుల్లో పలువురు విదేశీయులు
- ఆఫ్ఘనిస్థాన్‌లోనూ ఓ హోటల్‌పై ఉగ్రవాదుల దాడి
- నలుగురు సైనికులు మృతి



సొమాలియాలో ఉగ్రవాదుల దాడిలో ధ్వంసమైన హోటల్

# సొమాలియాలో నరమేధం

**మొగదిషు, జూలై 13:** సొమాలియాలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించారు. తీరప్రాంత పట్టణం కిస్మయోలోని ఓ ప్రముఖ హోటల్‌పై ఆత్మాహుతి దాడి చేశారు. హోటల్‌లోకి చొరబడి విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఈ మారణహోమంలో 26 మంది మృతిచెందారు. మరో 56 మంది గాయపడ్డారు. మృతుల్లో పలువురు విదేశీయులు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఈ హింసాకాండ తమ పనేనని అల్ షబాబ్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. శుక్రవారం మధ్యాహ్నం పలువురు ఉగ్రవాదులు ఓ కారులో భారీగా పేలుడు పదార్థాలను నింపుకొని, భారీగా ఆయుధాలను చేతబట్టుకొని పట్టణంలోని 'మదీనా హోటల్'పై దాడిచేశారు. కాల్పులు జరుపుతూ హోటల్‌లోకి చొరబడ్డారు. ఓ ఉగ్రవాది తనతోపాటు కారును పేల్చివేయగా.. మిగతావారు హోటల్‌లోకి వెళ్లి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. రక్షణ బలగాలు ఆ ప్రాంతానికి చేరుకొని ఉగ్రవాదుల ఏరివేత మొదలుపెట్టాయి. ఇరువర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. శనివారం ఉదయానికి ఆపరేషన్ పూర్తయింది. దాదాపు 12 గంటలపాటు జరిగిన ఏరివేతలో భద్రతాబలగాలు ఉగ్రవాదులందరినీ మట్టుబెట్టారు. ఈ ఘటనలో మొత్తం 26 మంది మరణించారని, వీరిలో ముగ్గురు కెన్యన్లు, ఇద్దరు అమెరికన్లు, ఒక బ్రిటిషర్, ఒక కెనడియన్ ఉన్నట్టు మహ్మద్ అబ్దివెలి అనే అధికారి తెలిపారు. క్షతగాత్రుల్లో ఇద్దరు చైనీయులు ఉన్నట్టు తెలిపారు. కిస్మయో పట్టణం ప్రస్తుతం భద్రతా బలగాల ఆధీనంలో ఉన్నదని పేర్కొన్నారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మొత్తం నలుగురు ఉగ్రవాదులు ఈ దాడిలో పాల్గొన్నట్టు తెలుస్తున్నదన్నారు. వీరంతా సొమాలియా పోలీసు యూనిఫామ్‌లో వచ్చారన్నారు. త్వరలో స్థానిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పలువురు రాజకీయనాయకులు, వ్యాపారులు, ఇతర ప్రముఖులు ఎక్కువగా ఈ హోటల్‌లో దిగారని తెలిపారు. 'లోపలంతా భయానక వాతావరణం నెలకొని ఉన్నది. పలు మృతదేహాలను లోపలి నుంచి తేవడం నేను చూశాను. చుట్టుపక్కల భవనాల్లోని ప్రజలు భయంతో బిక్కచచ్చిపోయారు' అని ప్రత్యక్షసాక్షి హుస్సేన్ ముక్తార్ తెలిపారు. ఉగ్రదాడిలో భాగంగా భారీ పేలుడు సంభవించినట్టు చెప్పారు. పట్టణానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ హోడన్ నాలే, ఆమె భర్త సైతం ఈ దాడిలో మృతిచెందాడన్నారు. ఈ హింసాకాండకు 'అల్ షబాబ్' ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించుకుంది. ఇది ఆల్‌ఖైదా అనుబంధ సంస్థ. దీనిని 'అమరవీరుల దాడి'గా అభివర్ణించింది. ఈ సంస్థ ఇప్పటివరకు జరిపిన దాడుల్లో ఇదే అతిపెద్దదని అధికారులు తెలిపారు. అల్-షబాబ్ ఉగ్రవాద సంస్థ దశాబ్ద కాలంగా హింసాత్మక కార్యకలాపాలు సాగిస్తున్నది. ఇస్లామిక్ చట్టాల అమలు లక్ష్యంతో దాడులు చేస్తున్నది. ఒకప్పుడు కేంద్ర, దక్షిణ సొమాలియాను తన గుప్పిట్లో పెట్టుకున్నది. ఈ సంస్థలో ఐదు వేల నుంచి తొమ్మిదివేల మంది ఉగ్రవాదులు ఉన్నట్టు అంచనా. తాము ఆల్‌ఖైదాతో జట్టుకట్టినట్టు 2010లో ప్రకటించింది. 2011 నుంచి వీరి పతనం ప్రారంభమైంది. ప్రభుత్వ బలగాలు క్రమంగా ఒక్కో ప్రాంతాన్ని వారి చెర నుంచి విడిపిస్తూ వస్తున్నాయి.

## ఆఫ్ఘనిస్థాన్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు

ఆఫ్ఘనిస్థాన్‌లోనూ ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పలువురు ఉగ్రవాదులు శనివారం మధ్యాహ్నం బాడ్గిస్ రాష్ట్ర రాజధాని క్వాలా-ఈ-న్యూ పట్టణంలోని ఓ హోటల్‌పై దాడి చేశారు. పౌరులు, పోలీసులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నలుగురు సైనికులు మృతిచెందారు. 20 మంది గాయపడ్డారు. వీరిలో పౌరులు కూడా ఉన్నారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు కూతవేటు దూరంలోనే ఈ ఘటన జరిగింది. మధ్యాహ్నం 12:40 గంటల సమయంలో బాంబ్ బెల్ట్‌లు, తుపాకులు ధరించిన ఉగ్రవాదులు హోటల్‌లోకి చొచ్చుకొని వచ్చి విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన సైనికులపై దాడి చేశారు. కొన్ని గంటలపాటు ఎదురుకాల్పులు కొనసాగాయి. దాడి జరిపిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి. మరో ఇద్దరిని అరెస్టు చేశారు.

## క్షీణిస్తున్న ఎల్‌నినో..

# పుంజుకోనున్న నైరుతి

### జూలై-సెప్టెంబర్ మధ్య ఎల్‌నినో ప్రభావం 40 శాతమే

### తీపి కబురునందించిన అమెరికా శాస్త్రవేత్తలు

### నాలుగైదు రోజుల్లో దక్షిణ భారతదేశంలో మంచి వర్షాలు: ఐఎండీ

**న్యూఢిల్లీ, జూలై 13:** ఎల్‌నినో.. పసిఫిక్ మహాసముద్రంలో అంతర్గతంగా ఏర్పడే ఉష్ణ ప్రవాహాల ప్రక్రియ. కొన్నేండ్లుగా కోట్ల మంది భారతీయుల పొట్టగొడుతున్నది. మన దేశానికి నైరుతి రుతుపవనాల ఆగమనం.. విస్తరణకు అడ్డుగా నిలుస్తున్నది. దీంతో వర్షాకాలం ఆలస్యంగా ప్రారంభమవుతున్నది. కీలక జూన్‌లో ఏటా లోటు వర్షపాతంతో ముగుస్తుండటంతో భారత్‌లో పరిస్థితి అస్తవ్యస్తం అవుతున్నది. ఈ ఏడాదీ ఎల్‌నినో ప్రభావం స్పష్టంగా కనిపించింది. జూన్‌లో సాధారణం కన్నా 33% లోటు వర్షపాతం వల్ల భూగర్భ జలాలు అడుగంటి దేశంలో అత్యధిక ప్రాంతాలు కరువు కోరల్లో చిక్కుకున్నాయి. అయితే, ఎల్‌నినో క్రమంగా బలహీన పడుతుండటంతో మున్ముందు మంచి వర్షాలు కురుస్తాయని అమెరికా శాస్త్రవేత్తలు తెలిపారు.

**అంచనాలకు భిన్నంగా..**

ఎల్‌నినో వల్లే ఈ ఏడాది రుతుపవనాలు దాదాపు రెండు వారాలు ఆలస్యమయ్యాయని, విస్తరణ పైనా ఈ ప్రభావం పడిందని నిపుణులు తేల్చారు. ఎల్‌నినో క్రమంగా బలహీనపడుతున్నదని అమెరికా క్లైమేట్ ప్రెడిక్షన్ సెంటర్(సీపీసీ), ఇతర వాతావరణ అధ్యయన సంస్థలు అంచనావేశాయి. నెలరోజులుగా మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపాయి. 'ఎల్‌నినో క్రమంగా ఈఎన్ఎస్‌వో(ఎల్‌నినో/పసిఫిక్ ఆసిల్లేషన్)-న్యూట్రల్‌గా పరివర్తనం చెందుతున్నది. వచ్చే నెలా రెండు నెలల్లో ఇది పూర్తికావొచ్చు. ఈఎన్ఎస్‌వో ప్రభావం శీతాకాలం పూర్తయ్యే వరకు కొనసాగే అవకాశం ఉన్నది' అని పేర్కొన్నారు.

- సీపీసీ జూన్ నివేదిక ప్రకారం ఎల్‌నినో ప్రభావం జూన్-ఆగస్ట్ మధ్య సీజన్‌పై 66% ఉంటుందని, ఆ తర్వాత 50 శాతానికి తగ్గుతుందని తెలిపింది. నెలలోనే ఈ అంచనాలు తారుమారు అయ్యాయి. ఊహించినదానికన్నా వేగంగా ఎల్‌నినో క్షీణిస్తున్నట్టు సీపీసీ తెలిపింది. జూలై-సెప్టెంబర్ మధ్య ఎల్‌నినో ప్రభావం 40 శాతమే ఉండొచ్చని, సాధారణ పరిస్థితులు ఏర్పడటానికి 60% అవకాశాలు ఉన్నాయన్నది.



- భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అధికారులు సైతం రుతుపవనాలపై ఎల్‌నినో ప్రభావం క్రమంగా క్షీణిస్తున్నదని తెలిపారు. 'ఇది మనకు శుభవార్తే. రుతుపవనాలపై ఎల్‌నినో ప్రభావం పూర్తిగా తొలిగిపోకున్నా.. ఇకపై క్రమంగా ఆ ప్రభావం తగ్గిపోతుంది' అని ఐఎండీ అధికారి డీ శివానంద తెలిపారు.
- ఎల్‌నినో క్షీణించినా ఈసారి భారత్‌లో మంచి వర్షాలు పడుతాయని కచ్చితంగా చెప్పలేమని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచవ్యాప్త వాతావరణ పరిస్థితుల వల్ల వర్షపాతం ఆశించిన మేర ఉండకపోవచ్చంటున్నారు.

## జూలై ఆశాజనకం

జూన్‌లో వెక్కిరించిన రుతుపవనాలు జూలైలో మాత్రం ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు సాధారణం కన్నా 22 శాతం అధికంగా వర్షాలు కురిశాయి. దీంతో గత నెలలో 33 శాతంగా ఉన్న లోటు ఈ నెలాఖరుకు 12 శాతానికి తగ్గే అవకాశాలున్నాయి. రాబోయే నాలుగైదు రోజుల్లో దక్షిణ భారతదేశంలో మంచి వర్షాలు కురుస్తాయని శివానంద పై చెప్తున్నారు. మధ్య, ఈశాన్య భారతదేశంలో రుతుపవనాలు కాస్త మందగించాయని, దీంతో ఆశించినదానికన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నదన్నారు.

## పెరుగుతున్న సాగువిస్తీర్ణం

జూలైలో రుతుపవనాలు వేగం పుంజుకోవడం, మంచి వర్షాలు పడుతుండటంతో వానాకాలం పంటల సాగు క్రమంగా పెరుగుతున్నది. కేంద్ర వ్యవసాయ శాఖ శుక్రవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ వారం దేశవ్యాప్తంగా సాధారణం కన్నా 7.5శాతం తక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుచేశారు. గత వారంలో ఈ లోటు 27శాతంగా ఉన్నది. అంటే వారం రోజుల్లోనే 20శాతం మెరుగుపడింది. అయితే ఇప్పటికీ సాధారణం కన్నా తక్కువగానే సాగవుతుండటం ఆందోళన కలిగిస్తున్నది.

- తూర్పు, మధ్య భారతదేశంలోని వరి ఎక్కువగా పండించే రాష్ట్రాల్లో వారం రోజులుగా మంచి వర్షాలు కురుస్తుండటంతో గతవారంతో పోల్చితే వరిసాగు గణనీయంగా పెరిగింది. గతవారం సాధారణం కన్నా 34 శాతం తక్కువ విస్తీర్ణంలో వరిసాగవ్వగా, ఈ వారానికి 19 శాతానికి తగ్గింది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో గత వారం వరిసాగు 71శాతం లోటులో ఉండగా.. ప్రస్తుతం 30 శాతానికే పరిమితమైంది.
- నూనె గింజలు, తృణధాన్యాలు వంటి పంటలసాగు సైతం మెరుగుపడింది.

# రేపే చంద్రయాన్-2

- చంద్రుడి దక్షిణ ధ్రువంలో పరిశోధనలు
- పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో మిషన్ రూపకల్పన
- నీరు, హీలియం-3 జాడను కనుక్కోవడమే లక్ష్యం

**న్యూఢిల్లీ:** భారత అంతరిక్ష పరిశోధన రంగంలో చంద్రయాన్-2 ప్రయోగానికి అత్యంత ప్రాముఖ్యత ఉన్నది. దీనికి ప్రధాన కారణం చంద్రయాన్-1 సాధించిన విజయమే. ఇస్రో 2008లో తొలిసారి చంద్రయాన్-1 ద్వారా ఉపగ్రహాన్ని చంద్రుడి కక్ష్యలోకి పంపింది. జాబిల్లి ఉపరితలంపై నీటి ఆనవాళ్లు ఉన్నట్టు గుర్తించి చరిత్ర సృష్టించింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈసారి ఏకంగా చంద్రుడి మీదకే రోవర్స్ పంపించాలని చంద్రయాన్-2ను రూపొందించింది. చంద్రుని మీద ఇప్పటివరకు రష్యా, అమెరికా, చైనా మాత్రమే పరిశోధనలు చేశాయి. చంద్రయాన్-2తో భారత్ ఆ దేశాల సరసన చేరనున్నది. సోమవారం తెల్లవారుజామున 2.51గంటలకు షార్ నుంచి జీఎస్ఎల్వీమార్క్-3 రాకెట్‌తో చంద్రయాన్-2 ప్రయోగించనున్నారు. ఈ నేపథ్యంలో చంద్రయాన్-1కు, చంద్రయాన్-2కు మధ్య ఉన్న తేడాలు గమనిస్తే..



## చంద్రయాన్-1

**సాధించిన లక్ష్యాలు..**

1. చంద్రునిపై నీటి జాడలను కనుగొన్నది.
2. చంద్రుని ఉత్తర ధృవంలో మంచుతో పాటు మెగ్నీషియం, అల్యూమినియం, సిలికాన్‌ల ఉనికిని కనిపెట్టింది.
3. ప్రపంచ దేశాలు ఉపయోగించుకునేలా చంద్రుని ఫొటోలు తీసింది.

**తీసుకెళ్లిన రాకెట్:** పీఎస్ఎల్వీ-సీ11
**ప్రయోగ వ్యయం:** రూ. 386 కోట్లు
**పేలోడ్స్, పరికరాలు:** మనదేశానికి చెందినవి 5, విదేశాలవి 6
**ఆర్బిటార్ పేరు:** ల్యూనార్ ఆర్బిటార్
**బరువు:** 1,380 కిలోలు
**పనిచేసిన కాలం:** 312 రోజులు

**ఎప్పుడు ఏం జరిగింది?**

**ప్రకటించిన తేదీ:** ఆగస్టు 15, 2003
**ప్రకటించిన వ్యక్తి:** అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి
**ప్రయోగించిన తేదీ:** అక్టోబర్ 22, 2008
**చంద్రుని కక్ష్యలోకి ప్రవేశించిన తేదీ:** నవంబర్ 8, 2008
**నీటి జాడలు కనుగొన్న తేదీ:** నవంబర్ 14, 2008
**ముగిసిన తేదీ:** ఆగస్టు 28, 2009

## చంద్రయాన్-2

**ముందున్న లక్ష్యాలు..**

1. చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ (మృదువు)గా దిగడం
2. చంద్రుని ఉపరితలాన్ని పరిశోధించడం
3. చీకటిగా ఉండే దక్షిణ ధ్రువంలో నీటిజాడ, హీలియం-3ని కనుక్కోవడం
4. ఖనిజాల ఉనికి, నేల స్వభావంను విశ్లేషించడం

**తీసుకెళ్తున్న రాకెట్:** జీఎస్ఎల్వీ మార్క్-3
**ప్రయోగ వ్యయం:** రూ. 978 కోట్లు
**పేలోడ్స్, పరికరాలు:** మనదేశానికి చెందినవి 7, విదేశాలవి 1
**ఆర్బిటార్ బరువు:** 2,379 కిలోలు
**పనిచేసే కాలం:** ఏడాది
**ల్యాండర్ పేరు:** విక్రమ్
**బరువు:** 1,471 కిలోలు
**పనిచేసే కాలం:** 14 రోజులు
**రోవర్ పేరు:** ప్రజ్ఞ
**బరువు:** 27 కిలోలు..**చక్రాలు:** 6
**పనిచేసే కాలం:** 14 రోజులు
**సంచరించే విస్తీర్ణం:** ల్యాండర్ 500 మీటర్ల పరిధి వరకు సంచరించనుంది.




చంద్రుడి ఉపరితలంపై దిగుతున్న ల్యాండర్ (ఊహాచిత్రం)



ఆర్బిటర్

**ఎప్పుడు ఏం జరిగింది?**

**ఆమోదించిన తేదీ:** సెప్టెంబర్ 18, 2008
**ఆమోదించిన వ్యక్తి:** అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్
**ప్రయోగించనున్న తేదీ:** జూలై 15, 2019
**చంద్రునిపైకి ప్రవేశించే తేదీ:** సెప్టెంబర్ 6, 2019(అంచనా)
**ముగిసే తేదీ:** సెప్టెంబర్, 2020(అంచనా)

# జోరుగా సన్నాహాలు

### సోమవారం వేకువజామున 2.51 గంటలకు ప్రయోగం

### వర్షం పడినా చంద్రయాన్-2కు ఇబ్బందిలేదు: ఇస్రో చైర్మన్ శివన్

**తిరుపతి, జూలై 13:** సోమవారం వేకువజామున 2.51 గంటలకు జీఎస్ఎల్వీ మార్క్-3 రాకెట్ ద్వారా ప్రయోగించనున్న చంద్రయాన్-2కి సన్నాహాలు జరుగుతున్నాయని ఇస్రో చైర్మన్ శివన్ తెలిపారు. ప్రయోగం నేపథ్యంలో శివన్, పలువురు శాస్త్రవేత్తలు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. చంద్రయాన్-2 వాహకనౌక నమూనాకు శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నమూనాను శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రయోగం విజయవంతం కావాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా శివన్ మీడియాతో మాట్లాడుతూ.. 'జూలై 15 తెల్లవారుజామున 2.51 గంటలకు శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్న చంద్రయాన్-2కి సన్నాహాలు జరుగుతున్నాయి' అని తెలిపారు. చంద్రుని దక్షిణ ధ్రువంపై సెప్టెంబర్ 6న ల్యాండర్ దిగుతుందని చెప్పారు. ప్రయోగంపై వర్షం ప్రభావం గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. జీఎస్ఎల్వీ మార్క్-3 రాకెట్‌కి వర్షం నుంచి కాపాడుకునే ప్రత్యేక రక్షణ వ్యవస్థ ఉన్నందువల్ల చంద్రయాన్-2 ప్రయోగంపై వర్షం ప్రభావం ఉండదని అన్నారు. చంద్రయాన్-2కు రూ. 1000 కోట్ల వ్యయం అయినట్టు ఆయన తెలిపారు. గగన్‌యాన్ మిషన్ గురించి మాట్లాడుతూ.. మొదటి గగన్‌యాన్ మిషన్‌ను డిసెంబర్ 2020నాటికి ప్రయోగిస్తామని, రెండో దానిని జూలై 2012న ప్రయోగిస్తామని తెలిపారు. 2021 డిసెంబర్‌లో వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపనున్నామని పేర్కొన్నారు.



శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకుని బయటకు వస్తున్న ఇస్రో చైర్మన్ శివన్

# ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం

- 51 మందికి గాయాలు, పలు ఇండ్లు, చర్చీలు ధ్వంసం
- రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 5.8గా నమోదు

**మనీలా, జూలై 13:** ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం సంభవించింది. 51 మంది గాయపడ్డారు. పలు ఇండ్లు, చర్చిలు దెబ్బతిన్నాయి. దక్షిణ ఫిలిప్పీన్స్‌లోని మిండనౌమ్ ప్రాంతంలో 11.8 కి.మీ. లోతులో ఈ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.8గా నమోదైంది. ప్రాణాలు కాపాడుకోవడానికి ప్రజలు ఇండ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. భూకంప కేంద్రానికి సమీపాన ఉన్న మాడ్రిట్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో అద్దాలు పగిలిపోయాయి. మాడ్రిడ్ జిల్లా దవాఖానలోని రోగులను వేరే చోటికి తరలించారు. కార్ల పార్కింగ్ పైకప్పు కూలిపోవడంతో పలు కార్లు దెబ్బతిన్నాయి. భూకంపం ధాటికి మాడ్రిడ్ పట్టణ చుట్టుపక్కల ప్రాంతాలు కూడా స్వల్పంగా దెబ్బతిన్నాయి. ప్రధానంగా ఇండ్లు, చర్చిలు, హోటల్, జిమ్‌కు నష్టం వాటిల్లింది. ఓ బ్రిడ్జికి పగుళ్లు వచ్చాయి. కాంటిలాన్ పట్టణంలో ఓ రెస్టారెంట్ కూలిపోయి నదిలోకి కొట్టుకుపోయింది. ఇదే పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఓ భవనం పాక్షికంగా కూలి పక్కన ఉన్న భవనాలపై పడటంతో ఓ బాలిక, ఆమె తండ్రి గాయపడ్డారు.



ఫిలిప్పీన్స్‌లోని మిండనౌమ్ ప్రాంతంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

## ఢిల్లీలో అగ్నిప్రమాదం..

# ముగ్గురు మృతి

**న్యూఢిల్లీ, జూలై 13:** దేశ రాజధాని ఢిల్లీలో అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు మరణించారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. షాదారా ప్రదేశంలో ఉన్న జిల్‌మిల్ పారిశ్రామిక ప్రాంతంలోని రబ్బర్-ప్లాస్టిక్ కర్మాగారంలో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా భారీగా మంటలు ఎగిసిపడటంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కర్మాగారంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చారు.

# చైనా జవాన్లు చొరబాట్లకు పాల్పడలేదు

### చొరబాటు వార్తలు నిరాధారం

### పాక్ ఎలాంటి దుస్సాహసానికి ఒడిగట్టినా దీటుగా తిప్పికొడతాం

### భారత సైన్యాధిపతి బిపిన్ రావత్

**న్యూఢిల్లీ, జూలై 13:** లఢక్‌లోని డెంచొక్ ప్రాంతంలో చైనా జవాన్లు ఎలాంటి చొరబాట్లకు పాల్పడలేదని భారత సైన్యాధిపతి బిపిన్ రావత్ శనివారం తెలిపారు. జూలై 6న దలైలామా పుట్టిన రోజు సందర్భంగా భారత భూభాగంలో ఉన్న టిబెటన్లు వేడుకలు జరుపుకున్నారని, ఈ సందర్భంగా అక్కడ ఏమి జరుగుతున్నదో తెలుసుకునేందుకు కొందరు చైనీయులు వచ్చారు తప్ప సరిహద్దులో ఎలాంటి చొరబాట్లు జరుగలేదన్నారు. దీనిపై మీడియాలో వస్తున్న వార్తా కథనాలను ఆయన ఖండించారు. కార్గిల్ యుద్ధం జరిగి 20 ఏండ్లయిన సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఓ సెమినార్‌లో రావత్ ప్రసంగించారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి ఒడిగట్టినా దీటుగా తిప్పికొడతామని ఆయన చెప్పారు. 'పాకిస్థాన్ ఆర్మీ పదే పదే దుస్సాహసానికి పాల్పడుతున్నది. సరిహద్దులోకి అక్రమంగా చొరబాట్లతోపాటు సీమాంతర ఉగ్రవాదాన్ని అది ప్రోత్సహిస్తున్నది. దేశ సమగ్రతను కాపాడేందుకు భారత బలగాలు సంసిద్ధంగా ఉన్నాయి. పాక్ ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడినా తగిన విధంగా సమాధానం చెబుతాం' అని రావత్ అన్నారు.



# చెయ్యి తడిపితే ఎవరికైనా పట్టా

**రెవెన్యూ అధికారుల భూలీలలు**
**5.15 ఎకరాల వారసత్వ భూమి హాంఫట్**
**యజమానులకు తెలియకుండా వేరొకరి పేరిట మార్పు**
**న్యాయం కోసం తాసిల్ చుట్టూ**
**మంచిర్యాల జిల్లా చెన్నూరు బాధితుల ప్రదక్షిణ**

**కోటపల్లి:** మంచిర్యాల జిల్లా చెన్నూరు మండల కేంద్రానికి చెందిన రేగళ్ల సత్యనారాయణ, రేగళ్ల శ్యాంరావ్, రేగళ్ల మధుకర్, చిట్ట రాజుబాయి, రజనీబాల పేరిట కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో సర్వే నంబర్లు 01లో 2.13 ఎకరాలు, 12లో 3.02 ఎకరాలు, 65లో 7.25 ఎకరాలు, 330లో 1.30 ఎకరాలు, 331లో 2.16 ఎకరాలు, 378లో 4.38 ఎకరాలు, 411లో 3.11 ఎకరాలు ఇలా మొత్తం 25 ఎకరాలకుపైగా భూమి జాయింట్ పట్టాగా ఉన్నది. మూడేండ్లుగా సర్వే నంబర్ 01 లోని 2.13 ఎకరాలు, సర్వే నంబర్ 12లోని 3.02 ఎకరాల భూమిని వీళ్ల వారసుడైన చెన్నూర్‌కు చెందిన రేగళ్ల నాగభూషణశర్మ సాగుచేసుకొంటూ కాస్తులో ఉన్నారు. ఇతను సాగుచేస్తున్న సర్వే నంబర్ 01, 12లలోని మొత్తం 5.15 ఎకరాల భూమిని ఇటీవల తాసిల్ అధికారులు ఎలాంటి ఆధారాలు లేకుండానే అన్నారం గ్రామానికి చెందిన మస్కె బాపు పేరిట పట్టాచేసి పాస్‌పుస్తకం కూడా ఇచ్చారు. కుటుంబ పెద్దల పేరిట ఉన్న భూమిని తనకు, కుటుంబసభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండా ఎలా పట్టా చేస్తారని నాగభూషణశర్మ ప్రశ్నిస్తున్నారు. ఆ భూమిపై సర్వ హక్కులు తమకే ఉంటాయని చెప్తున్నారు. ఈ విషయమై న్యాయంచేయాలని కోటపల్లి తాసిల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

**ముందే అభ్యంతరం చెప్పినా పట్టించుకోలేదు**

సర్వే నంబర్‌లోని 01, 12 లలో ఉన్న తమ వారసత్వ భూమిని అక్రమంగా సాదాబైనామా ద్వారా ఎవరైనా పట్టాచేయాలని దరఖాస్తు చేస్తే ఆమోదించకూడదని 2017 జూన్ 17లో రేగళ్ల నాగభూషణశర్మ కోటపల్లి తాసిల్ కార్యాలయంలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రేగళ్ల సత్యనారాయణ, రేగళ్ల శ్యాంరావ్, రేగళ్ల మధుకర్, చిట్ట రాజుబాయి, రజనీబాల పేరిట జాయింట్ పట్టా ఉన్న ఈ భూమిని ఎవరికీ విక్రయించలేదని అందులో స్పష్టంగా పేర్కొన్నారు. అయినప్పటికీ తమకు సమాచారం లేకుండా పట్టాచేయడంతో బాధితుడు లబోదిబోమంటున్నారు.

**పట్టా మార్చినట్టు సమాచారం లేదట**

సర్వే నంబర్లు, 1, 12 లలో జరిగిన పట్టా మార్పిడి, సర్వే నంబర్లలో ఉన్న భూమి గురించి మూడేండ్లకు సంబంధించిన సమాచారం ఇవ్వాలని కోటపల్లి తాసిల్ కార్యాలయంలో రేగళ్ల నాగభూషణశర్మ 15 మార్చి 2019న సమాచారం హక్కు చట్టం కింద దరఖాస్తు సమర్పించారు. పట్టామార్పిడిపై ఎలాంటి సమాచారం లేదని, సర్వే నంబర్లకు సంబంధించి మూడేండ్ల రికార్డు కూడా తమ వద్దలేదని తాసిల్ కార్యాలయ అధికారులు 22 ఏప్రిల్ 2019న బదులిచ్చారు. పట్టా మార్పిడికి సంబంధించిన రికార్డే లేనప్పుడు పట్టాను వేరే వ్యక్తి పేరిట ఎలా మార్చి పాస్‌పుస్తకం అందిస్తారో అధికారులకే తెలియాలి. అన్ని పత్రాలు సక్రమంగా ఉంటేనే ఏండ్లపాటు కార్యాలయం చుట్టూ తిప్పుకొనే తాసిల్ అధికారులు.. ఎలాంటి పత్రాలు, రికార్డులు లేకుండా పట్టా ఎలా తయారుచేశారన్నది ఓ ప్రశ్నగా తయారైంది.

## న్యాయం జరిగేవరకు పోరాడుతా



కుటుంబసభ్యుల పేరుతో ఉన్న భూమిని మాకు తెలియకుండా కోటపల్లి తాసిల్ కార్యాలయ అధికారులు దొంగపత్రాలు సృష్టించి మరొకరికి పట్టా చేసి ఇచ్చారు. మా కుటుంబసభ్యులెవరూ ఈ భూమిని విక్రయించలేదు. ఐదుగురి పేరిట జాయింట్ పట్టా ఉన్న భూమిని వారసులమైన మాకు తెలియకుండా మరొకరికి ఎలా పట్టాచేస్తారు? పెద్ద మొత్తంలో కాసులు చేతులు మారడం వల్లే మాకు అన్యాయం జరిగింది. అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి మా వారసత్వ భూమిని కాపాడుకుంటా.

**- రేగళ్ల నాగభూషణశర్మ,**
**చెన్నూర్ మండలకేంద్రం, మంచిర్యాల జిల్లా**



నెల్లికుదురు తాసిల్ కార్యాలయంలో బాధితుల భూములపై విచారిస్తున్న జేసీ డేవిడ్

## బాధితులకు త్వరలో పాస్‌పుస్తకాలు

- 'విరాసత్ చేస్తలేరు', 'ఆర్నెళ్లయినా పట్టాచేస్తలేరు' కథనాలకు స్పందన
- బాధితులతో నెల్లికుదురు తాసిల్‌లో మహబూబాబాద్ జేసీ విచారణ

**నెల్లికుదురు:** 'నమస్తే తెలంగాణ'లో జూన్ 27న 'విరాసత్ చేస్తలేరు', జూన్ 29న 'ఆర్నెళ్లయినా పట్టాచేస్తలేరు' శీర్షికలతో ప్రచురితమైన కథనాలపై మహబూబాబాద్ జాయింట్ కలెక్టర్ స్పందించారు. విచారణచేసిన జేసీ బాధితులకు తక్షణమే పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించేందుకు ఉత్తర్వులు జారీచేశారు. కలెక్టర్ ఆదేశాలతో శనివారం నెల్లికుదురు తాసిల్‌కు జేసీ డేవిడ్, తొర్రూరు ఆర్డీవో ఈశ్వరయ్యతో కలిసి వచ్చి మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన బాధితులు తుప్పతురి సోమేశ్, సుజాత, మేచరాజుపల్లికి చెందిన బాధితుడు పర్నె రాంరెడ్డిని కార్యాలయానికి పిలిపించారు. అనంతరం వారి సమస్యపై విచారణ చేపట్టారు. తర్వాత వీరి భూమికి సంబంధించిన ఆన్‌లైన్ పహాణీని అందజేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. అర్హులైన ఈ ముగ్గురికీ పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ అయ్యాయని తెలిపారు. ముద్రించిన పాస్‌పుస్తకాలను త్వరలో తాసిల్దార్ పున్నంచందర్ ద్వారా అందజేస్తామని చెప్పారు.

ధర్మగంట నమస్తే ఎఫెక్ట్ DHARMA GANTA

## కౌలుదారులే కబ్జాచేశారు

- వారసత్వ భూమికోసం తల్లీకూతుళ్ల పోరాటం
- ధర్మగంటను ఆశ్రయించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుమ్మడివల్లి బాధితులు

**అశ్వారావుపేట, నమస్తే తెలంగాణ:** వారసత్వ భూమికోసం వృద్ధురాలైన తల్లి తన కుమార్తెతో కలిసి రెండేండ్ల నుంచి పోరాటం సాగిస్తున్నది. కౌలుపేరిట సమీప బంధువులే భూమిని ఆక్రమించుకొని రికార్డులు మార్చుకున్నారని వారు ఆరోపిస్తున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లికి చెందిన సాదనం రాములుకు సర్వే నంబర్ 5/ఉలో రెండెకరాల వ్యవసాయ భూమి ఉన్నది. ఆయన మరణానంతరం భార్య మంగమ్మ ఈ భూమిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఆమెకు నాంచారమ్మ ఒక్కరే సంతానం. భర్త మరణానంతరం మంగమ్మ భూమిని సమీపబంధువులు కౌలుకు తీసుకున్నారు. భూరికార్డుల ప్రక్షాళన సమయంలో వారు మంగమ్మ భూమిని తమ పేరిట అక్రమంగా పట్టా చేయించుకున్నారు. ఈ భూమి కోసం మంగమ్మ కొంతకాలంగా కూతురు నాంచారమ్మతో కలిసి పోరాడుతున్నారు. ప్రస్తుతం తల్లీకూతుళ్లు ప్రభుత్వం ఇచ్చే పింఛన్ డబ్బుతో జీవనం సాగిస్తున్నారు. గ్రామపెద్దలు కూడా ఆక్రమణదారుడికి భయపడి బాధితులకు సాయం చేయడం లేదు. ఈ విషయంపై తాసిల్దార్ రాఘవరెడ్డి మాట్లాడుతూ.. సమస్య తమ దృష్టికి రాలేదని.. దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు.



హక్కు పత్రాలను చూపుతున్న తల్లీకూతుళ్లు

## ఒక్క ఫోన్‌చేస్తే భూసమస్య పరిష్కారం

- కరీంనగర్ కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ వినూత్న కార్యక్రమం
- రేపటినుంచి ప్రత్యేక సెల్ ప్రారంభం

**కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** భూరికార్డుల ప్రక్షాళన తర్వాత కూడా పరిష్కారానికి నోచుకోని సమస్యలను 48 గంటల్లో సరిదిద్దేలా కరీంనగర్ కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఇందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తున్నారు. జేసీ శ్యాంప్రసాద్‌లాల్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న ఈ సెల్‌లో ఒక తాసిల్దార్‌తోపాటు అనుభవజ్ఞులైన ముగ్గురు సిబ్బందిని నియమించారు. సోమవారం కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రతి పని దినంలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ సెల్ పనిచేస్తుంది. ఈ సెల్‌కు ఫోన్ వచ్చిన 48 గంటల్లో రైతుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకొంటున్నారు. బాధిత రైతులు 0878 2234731 నంబర్‌కు ఫోన్‌చేయాలని అధికారులు కోరుతున్నారు.

## రెండేండ్లుగా మ్యుటేషన్ చేస్తలేరు

- జనగామ జిల్లా పల్లగుట్టవాసి

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** జనగామ జిల్లా, చిల్పూర్ మండలం, పల్లగుట్ట గ్రామానికి చెందిన కాడబోయిన రజితకు గ్రామ శివారులోని సర్వే నంబర్ 197/ఏ లో పందొమ్మిదిన్నర గుంటల భూమి తల్లి కన్నెబోయిన పద్మ నుంచి వారసత్వంగా వచ్చింది. ఈ భూమికి సంబంధించిన పత్రాలు చిల్పూర్ తాసిల్దార్‌కు సమర్పించి పాస్‌పుస్తకం ఇవ్వాలని దరఖాస్తు చేసుకొన్నారు. రెండేండ్లుగా తాసిల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా మ్యుటేషన్ చేయకుండా, పాస్‌పుస్తకం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పాస్‌పుస్తకం రాకపోవడం వల్ల రైతుబంధు సాయం పొందలేకపోతున్నానని వాపోయారు. ఇదే సర్వే నంబర్‌లో చాలా మందికి పాస్‌బుక్ అందించారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తన భూమిని మ్యుటేషన్‌చేసి పట్టాదారు పాస్‌పుస్తకం అందజేయాలని వేడుకొంటున్నారు.

## రెవెన్యూ సిబ్బందికి కోర్టు తీర్పు పట్టదా?

- అధికారుల వైఖరి మాకు తీరని నష్టం చేసింది
- పుప్పాలగూడ భూ బాధితులు వహీదుద్దీన్, బాబు రాజు ఆవేదన



శనివారం ఖైరతాబాద్‌లో మాట్లాడుతున్న బాధితులు వహీదుద్దీన్, బాబు రాజు

**ఖైరతాబాద్:** రెవెన్యూ అధికారుల తీరుతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలువురు భూ యజమానులు వాపోతున్నారు. కోర్టు తీర్పునకు విరుద్ధంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం హైదరాబాద్ ఖైరతాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడకు చెందిన బాధితులు వహీదుద్దీన్, నందికంటి బాబు రాజు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. పుప్పాలగూడలోని సర్వే నంబర్ 452/2లో 4.37 ఎకరాల భూమిని.. యజమాని సత్యనారాయణసింగ్ కుటుంబసభ్యులు తమకు 2018లో జీపీఏ చేశారని చెప్పారు. అయితే అదే భూమిని స్థానికంగా ఉండే ధనుంజయ్ రావు అనే వ్యక్తి తనదేనని పేర్కొంటూ కబ్జాచేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దీంతో తాము హైకోర్టును ఆశ్రయించగా, ఆ భూమి లెక్కలు తేలేవరకు ఎవరి పేరిటా పట్టాలు ఇవ్వకూడదని కోర్టు సూచించిందని పేర్కొన్నారు. ఆ సూచనలను బేఖాతరుచేస్తూ రెవెన్యూ అధికారులు ఆ భూమిపై ధనుంజయ్‌రావుకు యాజమాన్య హక్కులు కల్పిస్తూ పట్టాదారు పాస్‌పుస్తకాలు అందచేశారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ భూమి వ్యవహారం కోర్టులో ఉండగానే, నిబంధనలకు విరుద్ధంగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తూ పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు.

## నలభై ఏండ్లుగా కాస్తులో ఉన్నా మరొకరికి పట్టా

- ఏడాదిగా తిరుగుతున్నా పట్టించుకోని అధికారులు
- సింగరేణి మండల రెవెన్యూ సిబ్బంది అలసత్వం
- ఖమ్మం జిల్లా ఉసిరికాయలపల్లి రైతు మట్టయ్య ఆవేదన



**కారేపల్లి రూరల్:** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన రెడ్డిబోయిన మట్టయ్యకు చెందిన ఎకరం పన్నెండు గుంటల భూమిని రెవెన్యూ అధికారులు అతడి బాబాయి రెడ్డిబోయిన చౌడయ్య పేరుతో పట్టాచేశారు. ఈ భూమి మట్టయ్యకు వారసత్వంగా సంక్రమించింది. నలభై ఏండ్లుగా కాస్తులో ఉన్నారు. ఈ భూమి తనదేనంటూ ఏడాది కాలంగా మట్టయ్య రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఉసిరికాయలపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 9/అ/1లో 38 గుంటల భూమి, 9/ఈ/1లో 14 గుంటల భూమి తాత అచ్చయ్య, తండ్రి పెదలింగయ్యల నుంచి రెడ్డిబోయిన మట్టయ్యకు వారసత్వంగా వచ్చింది. నలభై ఏండ్లుగా అతడే సాగుచేసుకొంటున్నారు. ఏడాది కిందటి వరకు పహాణీలోనూ మట్టయ్యే పట్టాదారుగా, కాస్తుదారుగా ఉన్నారు. కాగా అదే సర్వే నంబర్‌లో మట్టయ్య బాబాయి రెడ్డె బోయిన చౌడయ్యకు 1.13 ఎకరాల భూమి ఉన్నది. గత ఏడాది నిర్వహించిన భూరికార్డుల ప్రక్షాళనలో మట్టయ్యకు చెందిన 12 కుంటల భూమిని కలిపి.. మొత్తం 2.25 ఎకరాల భూమిని చౌడయ్య పేరుతో అధికారులు పట్టాదారు పాస్‌పుస్తకం జారీచేశారు. ఈ విషయాన్ని ఏడాది క్రితమే రికార్డుల్లో గమనించిన మట్టయ్య రెవెన్యూ అధికారులకు విన్నవించారు. ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోకపోవడంతో ఆర్డీవోకు కూడా వినతిపత్రం సమర్పించినా ఫలితం దక్కలేదని బాధితుడు వాపోతున్నారు.

### పొరపాటును సరిచేస్తాం

ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలో రెడ్డిబోయిన మట్టయ్యకు సంబంధించిన భూమి విషయంలో గతంలోనే రికార్డుల్లో పొరపాటు జరిగింది. బాబాయి పేరుతో ఎక్కువ భూమి నమోదైన విషయాన్ని గుర్తించాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం.

**- వెంకన్న, ఉసిరికాయలపల్లి వీఆర్వో**


ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన
(పంటల బీమా పథకం) PMFBY (GO.Rt. No.156), RWBCIS (GO.Rt. No.157) & UPIS (GO.Rt. No.158) Dt. 03-05-2019

PMFBY మరియు RWBCIS ఖరీఫ్ 2019. నిర్ణీత పంటలు బీమా ప్రీమియం వివరాల పట్టికలు

| నిర్ణీత పంటలు | జిల్లాలు | బీమా మొత్తం ఎకరాకు (రూ.) | రైతు చెల్లించవలసిన ప్రీమియం రేటు | రైతు చెల్లించవలసిన ప్రీమియం ఎకరాకు (రూ.) | బీమా చేసుకొనుటకు చివరి తేది |
|---|---|---|---|---|---|
| వరి | AIC కేటాయించిన అన్ని జిల్లాలు | 34,000/- | 2.00% | 680/- | 31 ఆగష్టు 2019 |
| మొక్కజొన్న | | 25,000/- | 2.00% | 500/- | 31 జూలై 2019 |
| జొన్న | | 14,000/- | 2.00% | 280/- | |
| కందులు | | 14,000/- | 2.00% | 280/- | |
| పెసర | | 15,000/- | 2.00% | 300/- | |
| మినుములు | | 15,000/- | 2.00% | 300/- | |
| సోయా చిక్కుడు | | 22,000/- | 2.00% | 440/- | |
| వేరుశనగ | | 19,000/- | 2.00% | 380/- | |
| పసుపు | మహబూబాబాద్ | 60,000/- | 2.00% | 1,200/- | |
| | సంగారెడ్డి, వరంగల్ (రూ) | 60,000/- | 3.50% | 2,100/- | |
| | నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్ | 60,000/- | 5.00% | 3,000/- | |

PMFBY పథకంలో ఈ క్రింద పేర్కొన్న విపత్తులకు బీమా సౌకర్యం
- దిగుబడి నష్టంపై ఆధారపడి (విత్తినప్పటి నుండి పంట కోతవరకు)
- విత్తలేకపోవుట/నాట్లు వేయలేకపోవుట (ప్రధాన పంటకు మాత్రమే)
- స్థానిక విపత్తులు : పంట మధ్యకాలంలో, పంటకోతల తర్వాత

RWBCIS పథకంలో బీమా చేయబడే వాతావరణ అంశాలు
- అల్ప వర్షపాతం (ఎ) వర్షపాత పరిమాణము (బి) వర్షపాత విస్తీరణం
- అధిక ఉష్ణోగ్రత
- అల్ప ఉష్ణోగ్రత
- అధిక వర్షపాతం
- అల్పనీటి ఆవిరి పీడనం
- అధిక ఉష్ణోగ్రత మరియు అధిక శాతం గాలిలో తేమ

| నిర్ణీత పంటలు | బీమా మొత్తం ఎకరాకు (రూ.) | రైతు చెల్లించవలసిన ప్రీమియం రేటు | రైతు చెల్లించవలసిన ప్రీమియం ఎకరాకు (రూ.) | బీమా చేసుకొనుటకు చివరి తేది |
|---|---|---|---|---|
| ప్రత్తి | 35,000/- | 5.00% | 1750/- | 15 జూలై 2019 |
| మిరప | 55,000/- | 5.00% | 2750/- | 31 ఆగష్టు 2019 |
| బత్తాయి | 40,000/- | 5.00% | 2000/- | 09 ఆగష్టు 2019 |
| ఆయిల్ పామ్ | 32,000/- | 5.00% | 1600/- | 14 జూలై 2019 |
| టమాట | 30,000/- | 5.00% | 1500/- | 31 ఆగష్టు 2019 |

★ PMFBY పథకం ప్రాంతాలవారీగా (Area approach) అమలు చేయబడుతుంది. ★ ప్రతి జిల్లాలో ఒక ప్రధాన పంటకు గ్రామం / గ్రామాలను ఒక బీమా యూనిట్‌గా అమలు చేయబడును.

★ రైతులు బీమా తీసుకొనుటకు బ్యాంకులను, వ్యవసాయ/ఉద్యానవన అధికారులను, ఎంపికైన సూక్ష్మ బీమా సంస్థల ద్వారా, లేదా ఆన్‌లైన్ (https://pmfby.gov.in) పోర్టల్ ద్వారా తగిన ప్రీమియం (NEFT) ద్వారా చెల్లించి ప్రపోజల్ ఫారం నింపి ఈ క్రింద పేర్కొన్న ధ్రువీకరణ పత్రాలను సమర్పించవలెను. 1) ఆధార్ కార్డు నకలు 2) బ్యాంకు పాసుబుక్ నకలు / బ్యాంకు ఎకౌంటు వివరాలు 3) ఋణం తీసుకోని రైతులైతే పట్టాదారు పాసుబుక్ నకలు మరియు పంట ధృవీకరణ పత్రము సమర్పించవలెను.

గమనిక : కామన్ సర్వీస్ సెంటర్ (CSC) ద్వారా బీమా చేయించుకొను రైతులు సరిపడ ప్రీమియం (నగదు) చెల్లించి స్కానింగ్ కొరకు ధృవీకరణ పత్రాలు ఇవ్వవలసి ఉంటుంది. స్కానింగ్ 5 పత్రాల వరకు ఉచితము, 5 ప్రతాలకు మించితే రైతులు ఒక్కొక్క పేజీకి 2 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది.

★ AIC ద్వారా, జిల్లాల వారీగా బీమా అమలు అవుతున్న పంటలు మరియు పంటల బీమా పథకం గురించి అధిక వివరాల కొరకు కేంద్ర ప్రభుత్వ వెబ్ పోర్టల్ www.pmfby.gov.in ను సంప్రదించగలరు.

★ అధిక వివరాల కొరకు బ్యాంకులను, వ్యవసాయ / ఉద్యానవన అధికారులను, అనుమతింపబడిన మధ్యవర్తి సంస్థలు, CSC లేదా మా కార్యాలయాన్ని సంప్రదించండి.

అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.
ప్రాంతీయ కార్యాలయం, యునైటెడ్ ఇండియా టవర్స్, 8వ అంతస్థు, బషీర్‌బాగ్, హైదరాబాద్-500 029. ఫోన్ : 040-23242594, 23242595, 23242596, 23240235
www.aicofindia.com, e-mail : ro.hyderabad@aicofindia.com
ఏదైనా ఫిర్యాదు వున్నచో, మా ప్రాంతీయ కార్యాలయంలోని ఫిర్యాదులు పరిష్కరించే అధికారిని సంప్రదించగలరు.
बीमा అభ్యర్థించవలసిన అంశం
सम्पन्न भारत की पहचान, बीमित फसल खुशहाल किसान పంటల బీమా రైతన్నకు ధీమా
టోల్ ఫ్రీ నెంబరు 1800 599 2594
AICROHYD/2019-20/001 For Grievance Redressal, kindly log on to http:// www.aicofindia.com/AICEng/Pages/Grievance_Home.aspx
ఇది ప్రకటన మాత్రమే (షరతులు వర్తిస్తాయి)

# ముందుచూపులే ఈ వెలుగులు

విద్యుత్



దేవులపల్లి ప్రభాకరరావు

తెలంగాణ ప్రజల కోసం, ముఖ్యంగా రైతాంగం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలలో 'కోతలు లేని కరంటు సరఫరా' ఒకటి. ఈ లక్ష్యసాధనలో భాగస్వామిని కావడం నా అదృష్టం. ఐదేండ్ల కిందటి ముచ్చట. తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది గానీ, ఇంకా రాష్ట్రం ఏర్పడలేదు. 2014 ఏప్రిల్ 29. తెల్లారితే తెలంగాణ ఓట్లువేసే బిజీలో ఉంటుంది. ఉదయమే కేసీఆర్ గారి నుంచి ఫోన్ వచ్చింది.

'హౌ ఆర్ యు ప్లేస్డ్ టుమారో' (రేపు మీ కార్యక్రమాలు ఏమిటి?)

ప్రత్యేకించి ఏమీ లేవని చెప్పాను.

అవతలి నుంచి ఒక ఆదేశం వంటి మాట 'అయితే ఫామ్‌హౌజ్‌కు రండి. ఇక్కడే లంచ్ చేద్దాం. పవర్ గురించి చాలా మాట్లాడుకోవలసి ఉన్నది'

డ్రైవర్ లేకపోవడంతో అడ్వొకేట్ రామారావు గారి సహాయంతో ప్రయాణమయ్యాను. దారిలో ఉండగానే కేసీఆర్ గారి నుంచి వరుసగా కాల్స్ 'ఏమైంది.. వొస్తున్నారా?'

కేసీఆర్ గారితో నాకు చాలాకాలంగా పరిచయం. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కరెంట్‌కు సంబంధించిన అంశాలు కేసీఆర్ గారు నాతో చర్చించేవారు. తెలంగాణ ఉద్యమం ఉధృతమైన తర్వాత విద్యుత్‌రంగంతో అనుబంధం ఉన్న అనేకమందితో కేసీఆర్ చర్చించి అధ్యయనం చేసేవారు. అందుకే తెలంగాణ ఏర్పడేనాటికే కొత్త రాష్ట్రంలో విద్యుత్ అవసరాలకు సంబంధించి కేసీఆర్‌కు సంపూర్ణ అవగాహన ఉన్నది.

మేము ఫామ్ హౌజ్‌కు వెళ్లేసరికి అప్పుడే కేసీఆర్ గారు ఓటువేసి వచ్చారు. ఆ రోజు అక్కడ రమణాచారి గారు, పాపారావు గారు, గోయెల్ గారు, సంతోష్ గారు ఉన్నారు. టీవీలో ఎన్నికల వార్తలు వస్తున్నాయి. కేసీఆర్ గారు అవేం పట్టించుకోకుండా విద్యుత్‌రంగ అభివృద్ధి చర్చల మీదనే దృష్టిపెట్టారు. ఆరోజు మధ్యాహ్నం మొదలైన మా చర్చలు, సాయంత్రం ఆరున్నర వరకు కొనసాగినై. చర్చలు ప్రారంభించే ముందరే కేసీఆర్ గారు నాతో అన్నారు 'మీరే సీఎండీ' అని. నేను కొంచెం తటపటాయించి ఐఏఎస్‌లు సహకరించరేమో?' అన్న. దానికి ఆయన ఒక్క మాటలో 'అవన్నీ నాకొదిలేయండ'ని తేల్చిపారేశారు.

తెలంగాణ రాష్ట్రంలో కోతలు లేని కరంటు అందించాలన్నది కేసీఆర్ గారి లక్ష్యం. కానీ అందుకు సరిపడినంత విద్యుదుత్పత్తి లేదు. అప్పటికే గ్రామాల్లో ఇండ్లకు పగటిపూట కరంట్ సరఫరా లేదు. హైదరాబాద్ వంటి నగరంలో కూడా అప్రకటిత విద్యుత్ కోతలు. పరిశ్రమలకు రెండురోజుల 'పవర్ హాలిడేస్'. వ్యవసాయ పంపుసెట్లకు ఐదుగంటల కరెంటు సరఫరా కూడా ఇవ్వలేని స్థితి. విద్యుత్తు ఉన్నా సవ్యంగా అందించే విద్యుత్తు సరఫరా, పంపిణీ వ్యవస్థలు లేవు. ఈ సవాళ్లను మించిన మరొక పెద్ద సవాలు, ఈ కొత్త విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు, విద్యుత్తు సరఫరా–పంపిణీ వ్యవస్థల బలోపేతానికి ఆర్థిక వనరులను సమకూర్చుకోవడం. కారణమేమంటే, తెలంగాణ విద్యుత్ సంస్థల ఏర్పాటు తర్వాత, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలు తాత్కాలిక అకౌంట్స్‌ను మాత్రమే ఒప్పగించాయి. తెలంగాణ విద్యుత్ సంస్థలు, రాష్ట్ర విభజన నేపథ్యంలో తాత్కాలికంగా ఏర్పాటుచేయబడిన 'డొల్ల కంపెనీలు' అని ఆంధ్ర విద్యుత్ సంస్థలు కోర్టుల ముందు వాదించాయి.

'రెండేండ్ల కాలం లోపల 3000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభించాలి' అన్నారు కేసీఆర్ గారు. అది అసాధ్యమనీ, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల స్థాపనకు కనీసం మూడు, నాలుగేండ్ల సమయం పడుతుందనీ సాధకబాధకాలు వివరించాను. అయితే ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుంచి మనం విద్యుత్తు తెచ్చుకునే వీలుందని కూడా వివరించాను. 'గట్టిగా తలుచుకుంటే ఏదీ అసాధ్యం కాదు. తెలంగాణ రాష్ట్రం సాధించడం అసాధ్యమన్నరు. సాధించి చూపించలేదా?' అని ఆయన నన్ను మానసికంగా సిద్ధం చేశారు. మొత్తమ్మీద, పొద్దుపోయేదాకా సాగిన నాటి ఆ సమావేశంలో కొత్త రాష్ట్రంలో విద్యుదుత్పత్తి కేంద్రాల, విద్యుత్తు సరఫరా, పంపిణీ వ్యవస్థల బలోపేతానికి రూపొందించవలసిన ప్రణాళికల గురించి, చేపట్టవలసిన చర్యల గురించి ఒక దశ దిశా నిర్దేశించినారు.

మే నెల 16న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. టీఆర్ఎస్ విజయం సాధించింది. ముఖ్యమంత్రి గారిని కలిసి అభినందించి వచ్చాను. తిరిగి, జూన్ 3న ఆయన నన్ను పిలిపించారు. మళ్ళీ విద్యుత్ వ్యవస్థల అభివృద్ధి చర్యలపైన సుదీర్ఘ సమావేశం జరిగింది. వారి దగ్గర సెలవు తీసుకొని బయల్దేరుతున్నపుడు నాతో అన్నారు 'రేపు ఆర్డర్ తీసుకొని, వెంటనే విద్యుత్ సౌధకు వెళ్లి జాయినై పని ప్రారంభించండి' అని. నాకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ హోదాను, జెన్‌కో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పదవినీ ఇస్తూ మొట్టమొదటి ప్రభుత్వం ఉత్తర్వును విడుదల చేశారు. ఆ ఉత్తర్వును, ఏరోజు, ఏ సమయంలో విడుదల చేయాలో కూడా కేసీఆర్ గారే ముహూర్తం నిర్ణయించారు. ఎవరెవరిని డైరెక్టర్లుగా నియమిస్తే బాగుంటుందో నిర్ణయించే స్వేచ్ఛను కూడా నాకే ఇచ్చారు. శివాజీ వంటి తెలంగాణ విద్యుత్ ఉద్యమ నాయకులను పిలిపించి 'మన ప్రభాకర్‌రావ్ సాబ్‌కు సహకరించండి. ప్రభుత్వానికి, మీ ఉద్యోగులకు నడుమ ప్రభాకర్‌రావు వారధిగా వుంటారు' అని కూడా చెప్పారు.

'రాష్ట్రంలో సరిపోయినంత కరంటు ఉంటే, గ్రామాల నుంచి వలసలు తగ్గుతాయి. రైతులు మంచి పంటలు పండిస్తారు. గ్రామాల్లో చిన్న పరిశ్రమలు బతుకుతాయి. కొత్త పరిశ్రమలు వచ్చి, రాష్ట్ర ఆదాయం, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయి'.. ఇవీ తెలంగాణలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా వెనుక కేసీఆర్ గారి ఆలోచనలు. టీఎస్‌జెన్‌కో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే, అనగా 2014 జూలై మాసంలోనే, కేసీఆర్ తెలంగాణ విద్యుత్ ప్రసార సంస్థ చైర్మన్‌గా కూడా బాధ్యతలు అప్పగించారు. విద్యుత్ పంపిణీ సంస్థల సమ న్వయ పరిచే కమిటీ చైర్మన్ బాధ్యతలు కూడా వచ్చిచేరాయి. బాధ్యతలు స్వీకరించిన తర్వాత, మొదటి అడుగుగా విద్యుత్‌సంస్థల కీలక అధికారులతో నాగార్జునసాగర్‌లో ఒక మేధోమథనం నిర్వహించాం. ఆ సమావేశంలో కేసీఆర్ గారు విద్యుత్ రంగానికి నిర్దేశించిన లక్ష్యాలను ఎట్లా సాధించాలన్న విషయమై అనేక ఆలోచనలు పంచుకున్నాం.

బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిగా దృష్టి సారించిన అంశం, తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల ప్లాంట్ లోడ్ ఫాక్టర్ (పీఎల్‌ఎఫ్)ను మెరుగుపరుచడం. దీనివల్ల వెంటనే అందుబాటులో ఉన్న విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల నుంచి ఎక్కువ విద్యుత్తును పొందే అవకాశం ఉంటుంది. అందుకోసం, అన్ని టీఎస్‌జెన్‌కో విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల్లో యుద్ధ ప్రాతిపదికన విడి భాగాలను అందుబాటులో ఉంచాం. మేము తీసుకున్న చర్యలు ఫలించి, జెన్‌కో విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల పీఎల్‌ఎఫ్ గణనీయంగా మెరుగుపడింది.

ఒకవైపు ముఖ్యమంత్రి నిర్దేశించిన భారీ విద్యుత్తు లక్ష్యాలు, మరొకవైపు తెలంగాణ ప్రజల విద్యుత్తు ఆకాంక్షలు, ఇటుచూస్తే చాలినంత విద్యుత్తు లేని స్థితి, అత్యవసరంగా ఆర్థిక వనరుల సమీకరణపై దృష్టి పెట్టవలసిన స్థితి. ఈ పరిస్థితుల్లో, అకస్మాత్తుగా ఆంధ్ర ప్రభుత్వ ఇంధన కార్యదర్శి తెలంగాణ ప్రభుత్వానికి ఒక పిడుగులాంటి లేఖ పంపించారు. ఆంధ్రలో ఉన్న వీటీపీఎస్, ఆర్‌టీపీపీ వంటి విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల నుంచి తెలంగాణకు విద్యుత్తు అందించవలసిన అవసరం లేదన్నది అటునుంచి వచ్చిన ఆ లేఖ సారాంశం. ఉన్న విద్యుత్తు కొరతకు తోడు, ఆంధ్ర ప్రభుత్వం విభజన చట్టాన్ని అతిక్రమించి తీసుకున్న ఏకపక్ష నిర్ణయం వల్ల మరొక 700 మెగావాట్ల ఊహించని కొరత. అప్పటికే, కొత్తగా కొలువైన పార్లమెంట్ ప్రత్యేక సవరణ ద్వారా తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీకి అప్పగించడం వలన చౌకధర విద్యుత్తు అందించే 460 మెగావాట్ల సీలేరు జల విద్యుత్తు కేంద్రాన్ని పోగొట్టుకున్న బాధలో ఉన్నాం. అయినా సరే, ఎక్కడా ధైర్యాన్ని కోల్పోలేదు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనగలమన్న విశ్వాసాన్ని పోగొట్టుకోలేదు. ఆంధ్రలోని కృష్ణపట్నం విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం నుంచి విద్యుత్తును ఇవ్వవలసిన అవసరం లేదని ఆంధ్ర విద్యుత్తు సంస్థలు వాదించినందువల్ల, మనం కూడా సింగరేణి విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం నుంచి విద్యుత్తును ఇవ్వవలసిన అవసరం తెలంగాణకు లేదని తేల్చిచెప్పాం. దానివల్ల తెలంగాణకు మేలే జరిగింది.

చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న 600 మెగావాట్ల కేటీపీపీ భూపాలపల్లి విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని ఏడాదిన్నరకాలంలో విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభించేలా చేశాం. అదేవిధంగా, 120 మెగావాట్ల పులిచింతల జల విద్యుత్తు కేంద్రం విషయంలో కూడా మెరుపు వేగంతో నిర్ణయాలు తీసుకొని పనిచేయవలసి వచ్చింది. టెండర్ల ప్రక్రియ ద్వారా, కొంత చౌక ధరకు నెల్లూరులోని విద్యుత్తు ఉత్పత్తి కేంద్రంతో 570 మెగావాట్ల విద్యుత్తు సరఫరాకు ఒప్పందం కుదుర్చుకొని, సమస్య నుంచి కొంత బయట పడ్డాం. అట్లానే, కేటీపీఎస్ పాల్వంచలో తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి 800 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్ర నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తిచేసి, ఉత్పత్తి ప్రారంభించినాం. తక్కువ సమయంలో పూర్తిచేయడం వల్ల వందల కోట్ల రూపాయల పెట్టుబడి వడ్డీ ఆదా అయింది. మన ఎలక్ట్రిసిటీ ఇంజినీర్స్, ఇతర ఉద్యోగుల పనితీరుకు ఇది మరొక నిదర్శనం. 4000 మెగావాట్ల యాదాద్రి భారీ విద్యుత్తు ఉత్పత్తి ప్రాంగణంలో కూడా పనులు ప్రారంభించాం. సింగరేణి సంస్థ ద్వారా కూడా 1200 మెగావాట్ల పవర్ ప్లాంట్స్ నిర్మాణం చేపట్టి, అవి సకాలంలో విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభించడం వల్ల కూడా సమస్యలను అధిగమించాం. సోలార్ పవర్ అయితే చాలా తక్కువకాలంలో అందుబాటులోకి వస్తుంది కాబట్టి, 2015లో 2000 మెగావాట్ల సోలార్ పవర్ కోసం బిడ్లను ఆహ్వానిస్తే మంచి స్పందన లభించింది. సాంప్రదాయిక పార్క్ పద్ధతిలో కాకుండా, దేశంలోనే తొలిసారిగా 'డిస్ట్రిబ్యూటెడ్ సోలార్' పద్ధతిలో వెళ్లడం జరిగింది. దీనివల్ల, ప్రసార–పంపిణీ వ్యవస్థల అభివృద్ధి కోసం వెచ్చించవల సిన వందల కోట్ల రూపాయలు ఆదా కావడమే కాకుండా, ప్రసార–పంపిణీ నష్టాల నియంత్రణ కూడా సాధ్యమైంది. ఇవాళ, దేశంలోని కొన్ని రాష్ట్రాలు తెలంగాణ చేపట్టిన ఈ పద్ధతిని అనుసరించడం ముదావహం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో 70 మెగావాట్లుగా ఉన్న సోలార్ విద్యుత్తు సామర్థ్యం, 3600 మెగావాట్ల సామర్థ్యం దాటి, కొంతకాలం పాటు దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది.

> అరువై ఏండ్ల ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో విద్యుత్‌రంగం ఎంత అభివృద్ధినైతే నమోదు చేసిందో, దాదాపు అంతే అభివృద్ధి ఈ 4-5 ఏండ్లలో జరిగింది. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరంటు సరఫరా ప్రస్తావన వచ్చినపుడు కూడా అందరూ వద్దని వారించారు. కానీ, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాత్రం 'సరఫరా చేయవలసిందే' అని తేల్చిచెప్పారు.

వార్ధా–డిచ్‌పలి లైన్ నిర్మాణం తొందరగా పూర్తిచేయించి, ఛత్తీస్‌గఢ్ విద్యుత్తుకు సరిపడా కారిడార్‌ను కూడా సాధించాం. ముఖ్యమంత్రి గారి సదా పర్యవేక్షణతోనే ఇది సాధ్యమైంది. తెలంగాణ విద్యుత్‌రంగం వృద్ధిచెందడం ఓర్వలేని కొందరు గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేసి అనేకరకాలైన వివాదాలను సృష్టించారు. రెండేండ్ల కిందటనే విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభించవలసిన 1080 మెగావాట్ల భద్రాచలం కేంద్ర నిర్మాణం ఆలస్యంగా ప్రారంభానికి సిద్ధమైంది. అరువై ఏండ్ల ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో విద్యుత్‌రంగం ఎంత అభివృద్ధినైతే నమోదు చేసిందో, దాదాపు అంతే అభివృద్ధి ఈ 4–5 ఏండ్లలో జరిగింది. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరంటు సరఫరా ప్రస్తావన వచ్చినపుడు కూడా అందరూ వద్దని వారించారు. కానీ, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాత్రం 'సరఫరా చేయవలసిందే' అని తేల్చిచెప్పారు. వ్యవసాయ కనెక్షన్లకు 24 గంటల ఉచిత కరంటు సరఫరా చేస్తున్న దేశంలోని ఒకే ఒక్క రాష్ట్రంగా కేసీఆర్ గారు రికార్డు సృష్టించారు.

ఈ ఐదేండ్ల కాలంలో ఎదుర్కొన్న పరీక్షలన్నీ ఒకెత్తు అయితే, తెలంగాణ ప్రసార వ్యవస్థలను రెండేండ్ల కాలం లోపలే నిర్మించి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మెప్పు పొందడం మరొక ఎత్తు. సీబీఐపీ, ఎకానమిక్ టైమ్స్, స్కోచ్ వంటి ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డులను మన విద్యుత్ సంస్థలు అందుకోవడం సంతోషం.

(వ్యాసకర్త: ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, టీఎస్ జెన్‌కో అండ్ టీఎస్ ట్రాన్స్ కో)

# బడ్జెట్ ఎవరికి వరం?

విశ్లేషణ



డాక్టర్ రామకృష్ణ బండారు

రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభు త్వం ప్రవేశపెట్టిన మొదటి బడ్జెట్ కొన్ని రంగాల కు ప్రోత్సాహకరంగా ఉన్నా, సామాన్య ప్రజలపై భారం మోపేలా ఉన్నది. దేశంలోని 125 కోట్ల మంది భవిష్యత్తును నిర్దేశించే బడ్జెట్ ప్రజలందర్ని పట్టించుకున్న ట్లు లేదు. బడ్జెట్‌లో కొత్తగా ప్రకటించిన వరాలు ఏమీ లేకపోగా గత ఓట్ బడ్జెట్‌కు కొనసాగింపుగా ఉన్నట్లుంది. ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా పన్నులు అవసరం లేదంటూనే పెట్రోల్, డిజిల్‌పై రూపాయి మేర 'సెస్' విధించడం ద్వారా సామాన్య, మధ్యతరగతి ప్రజానీకంపై ఊహించని భారం మోపింది. జాతీయ రహదారుల అభివృద్ధి పేరిట వసూలు చేసే ఈ రూపాయి సెస్‌ను పెట్రోల్, డీజిల్ మూల ధర మీద వేయడంతో అది పన్నులతో కలుపుకొని సుమారు లీటర్ పెట్రోల్‌పై 2.55 పైసల వరకు పెరిగింది. ఇది నేరుగా పెట్రోల్, డీజిల్ పోయించుకునే వారిమీదే కాకుండా పరోక్షం గా మొత్తం దేశ ప్రజలపై ప్రభావం చూపిస్తుంది.

డీజిల్ ధరలు పెరుగడం ద్వారా ఆ ప్రభావం రవాణాపై పడి అన్ని వస్తువుల ధరలు, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉన్నది. ఇప్పటికే ఆసియా దేశాలన్నిటిలోను మనదేశంలో మాత్రమే పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువ. కారణం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నులు. వాస్తవానికి అంతర్జాతీయంగా చమురు ధరలు క్షీణిస్తున్నయి. గత పన్నెండు నెలల్లో బారెల్ చమురు ధర సుమారు 14.06 శాతం మేర క్షీణించింది. అలాంటప్పుడు, వాటి ధరలు తగ్గించాల్సింది పోయి, సెస్ రూపంలో పన్నులు వేయడం సామా న్యుడి మీద భారం మోపడమే. అలాగే, బంగారం మీద కూడా ఇప్పటివరకు 10 శాతం వరకు ఉన్న దిగుమతి సుం కాన్ని ఏకంగా 12.5 శాతానికి పెంచారు. అంటే, ఒకేసారి 25 శాతం పెరుగుదల. దీనితో బంగారం ధరలకు రెక్కలు వచ్చా యి. పది గ్రాముల బంగారంపై సుమారు వెయ్యి రూపాయల మేర ధరలు పెరగనున్నాయి. విదేశాల నుంచి బంగారం దిగు మతులను క్రమంగా తగ్గించుకోవడానికి తీసుకున్న నిర్ణయమే అయినా, బంగారం కొనుగోలు అనేది మనదేశంలో సెంటిమెంట్‌తో కూడుకొని ఉన్న అంశం కాబట్టి బంగారం డిమాండ్‌ను దిగుమతి సుంకాల పెరుగుదల ప్రభావితం చేయలేకపోగా, ఆ మేర విదేశీ మారక మార్కెట్‌లో రూపాయి విలువ మీద తీవ్ర ప్రభావం పడే అవకాశం లేకపోలేదు. ప్రస్తుత బడ్జెట్‌లో పెంచిన చమురు, బంగారం ధరల ప్రభావం దేశంలోని అన్నిరంగాల మీద తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నది. సూక్ష్మంగా చూస్తే, దేశవ్యాప్తంగా పన్నుల రూపేణా ఆదాయాన్ని పెంచడమే కేంద్ర ఉద్దేశంలా కనిపిస్తుంది. వాస్తవానికి, జీఎస్టీతో ఆదాయం పెరిగినా, అది అనుకున్నంత స్థాయిలో రావడం లేదు. ఇక దేశంలో ప్రత్యక్ష పన్ను కట్టే వారి సంఖ్య చాలా తక్కువ. 2016–17నాటికి దేశంలో ప్రత్యక్ష పన్ను కట్టే వారి సంఖ్య 7.41 కోట్ల మంది కాగా వీరి ద్వారా కేంద్రానికి 8.5 లక్షల కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. దేశ జనాభాలో వీరి సంఖ్య కేవలం 3 శాతం మాత్ర మే. అందుకే, కేంద్రం ప్రస్తుత బడ్జెట్‌లో ఆదాయమార్గాల రూపంలో చమురు, బంగారం వంటి వస్తువులను ఎంచు కున్నదని చెప్పవచ్చు. అలాగే ఆటో విడి భాగాలు, ఆప్టికల్ ఫైబర్, డిజిటల్ వస్తువులు, సింథటిక్ రబ్బర్, జీడిపప్పు, ఫర్నిచర్ వంటి వస్తువులపై దిగుమతి సుంకం పెంచింది.

ఇలా బడ్జెట్‌లో ఆదాయ సముపార్జనే కాకుండా, కొన్ని వర్గాలకు మేలుచేసే కీలక నిర్ణయాలు లేకపోలేదు. అందులో ముఖ్య మైనది, వ్యవసాయరంగం. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేయాలన్న నరేంద్ర మోదీ తొలి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించే దిశగా బడ్జెట్ కేటాయింపులున్నాయి. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. వ్యవసాయ రంగానికి సుమారు 1.39 లక్షల కోట్ల రూపాయలు కేటా యింపు చేశారు. గతేడాది బడ్జెట్లో రూ.77,752 వేల కోట్లు కేటాయించగా, ఈసారి ఏకంగా రెట్టింపు స్థాయిలో 78 శాతం అదనంగా నిధులు కేటాయించారు. అందులో రూ.75 వేల కోట్లు కేవలం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి కేటాయించారు. అలాగే తక్కువ ఖర్చుతో సొంతింటి కలను నిజంచేసుకునే వారి కోసం 45 లక్షల మేర తీసుకునే రుణాలపై వడ్డీ రాయితీని 2 లక్షల నుంచి 3.5 లక్షల వరకు పెంచారు. ఇది నిజంగా పేద, మధ్యతరగతి వారికీ ఉపయోగపడేది. అలాగే రాబోయే సంవత్సర కాలంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద సుమారు 1.9 కోట్ల నివాసాల నిర్మాణం కూడా హర్షించదగ్గదే. రియల్ ఎస్టేట్ రంగానికి ప్రోత్సాహక రమే. వీటితోపాటు, విద్యుత్ వాహనాల కొనుగోలుకు తీసు కునే రుణాలపై పన్ను మినహాయింపు పరిమితిని 1.5 లక్షలకు పెంచారు. తద్వారా, విద్యుత్ వాహనాల ధరలు తగ్గడమే కాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుంది.

ప్రస్తుత బడ్జెట్‌లో బీమా రంగంపై కూడా కీలక నిర్ణయాలున్నాయి. 2015లో బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను 26 నుంచి 49 శాతానికి పెంచారు. ఇప్పుడు కేంద్రం వాటిని బీమా రెగ్యులేటరీ కంపెనీలలో 100 శాతానికి, బీమా కంపెనీలలో 74 శాతానికి పెంచారు. తద్వారా దేశీయ బీమా రంగంలో పోటీతత్వం పెరిగి వినియోగదారునికి నాణ్యమైన సేవలు, కేంద్రానికి జీఎస్టీ రూపంలో ఆదాయమూ లభించే అవకాశం ఉన్నది. ఇక ఈ ఆర్థిక సంవత్సరానికి పన్ను స్లాబులలో ఎలాంటి మార్పులు చేయలేదు. అలాగే ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలుచేసే విధానాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేశారు. అదేవిధంగా బ్యాంకు నుంచి రూ.కోటి పైబడి తీసుకునే వారి నుంచి 2 శాతం టీడీఎస్ విధించడం వ్యాపార లావాదేవీల పారదర్శకతను పెంచడమే. దేశంలో వ్యవస్థాపకత పెంచడం కోసం స్టార్టప్‌లకు 'ఏంజెల్ టాక్స్' విషయంలో ఊరట కల్పించారు. అదేవిధంగా, తెలంగాణలో అమలుచేస్తున్న మిషన్ భగీరథను స్ఫూర్తిగా తీసుకొని 'జల్ జీవన్ మిషన్' అనే పథకం ద్వారా గ్రామాలకు 2024 నాటికీ మంచినీరు అందించేందుకు గాను రూ.28 వేల కోట్లు కేటాయించారు. ఇలా.. తొలి మహిళా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మహిళా సాధికారతకు, అభ్యున్నతికి, సంక్షేమానికి ప్రత్యేక చర్యలు కనిపించకపోవటం గమనార్హం.

> ప్రస్తుత బడ్జెట్‌లో బీమా రంగంపై కూడా కీలక నిర్ణయాలున్నాయి. 2015లో బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను 26 నుంచి 49 శాతానికి పెంచారు. ఇప్పుడు కేంద్రం వాటిని బీమా రెగ్యులేటరీ కంపెనీలలో 100 శాతానికి, బీమా కంపెనీలలో 74 శాతానికి పెంచారు. తద్వారా దేశీయ బీమా రంగంలో పోటీతత్వం పెరిగి వినియోగదారునికి నాణ్యమైన సేవలు, కేంద్రానికి జీఎస్టీ రూపంలో ఆదాయమూ లభించే అవకాశం ఉన్నది.

(వ్యాసకర్త: ఉస్మానియా యూనివర్సిటీలో ఆచార్యులు)



కమ్యూనిస్టులు, అంబేద్కర్‌వాదులు హిందుత్వాన్ని విమర్శిస్తున్న తరహా విమర్శలతో హిందూ మతోన్మాదాన్ని నిలువరించలేం. రాజ్యాంగంలో చెప్పుకున్న సిద్ధాంతాల వెలుగులో మనం లౌకికవాదాన్ని సంరక్షించుకోవాలి. !

**సుధీంద్ర కులకర్ణి**



మనకు కొత్త ప్రపంచకప్ ఛాంపియన్ వస్తున్నాడు. క్రికెట్‌కు ఇది గొప్పతనం. గత మూడేండ్లుగా ఇంగ్లండ్ గొప్ప వన్డే టీంగా అవతరించింది. న్యూజీలాండ్ టీమ్ కూడా కార్యసాధకులు. మేధస్సు ఇంగ్లండ్ గెలుపును చెబుతుంటే, హృదయం మాత్రం కివీస్ వైపున్నది. ఎవరు గెలుస్తారో ఊహిద్దామా..!

**రాజ్‌దీప్ సర్దేశాయ్**



ప్రపంచంలోనే అతిసారవంతమైన భూమి ఉన్న భారతదేశంలో ఇప్పుడు ఎక్కువభాగం ఎడారిగా మారుతున్నది. వ్యవసాయ యోగ్యమైన భూమిలో 40 శాతం, ఏ విధమైన పరిరక్షణ చర్యలు తీసుకోకపోతే.. భవిష్యత్తులో సాగుకు పనికిరాకుండా పోతుంది.!

**జగ్గీ వాసుదేవ్**



పాక్ లాగా.. జాతి రక్షణ దేశంగా దేశాన్ని మల్చటానికి బదులు దేశ భద్రతకు మోదీ ముప్పు కలిగిస్తున్నారు. అదే సమయంలో సైనిక బలగాలను ఆధునీకరించి అనాలోచిత సైనిక విస్తరణను నిలిపివేయాలి. రక్షణ బడ్జెట్‌ను తగ్గించటం మానాలి.

**శేఖర్ గుప్తా**

# చిరుధాన్యాలకూ ప్రోత్సాహం

వ్యవసాయం



డాక్టర్ పిడిగెం సైదయ్య

వ్యవసాయంపై దేశ దృక్పథం మారుతున్నది. తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే రైతుబంధు పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తున్నది. తాజాగా భారతీయ వ్యవసాయ పరివర్తన (ట్రాన్స్‌ఫార్మేషన్ ఆఫ్ ఇండియన్ అగ్రికల్చర్) కోసం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కన్వీనర్‌గా హైపవర్డ్ కమిటీని నీతి ఆయోగ్ నియమించింది. దేశంలో వ్యవసాయరంగంలో తీసుకురావాల్సిన మార్పులు, రైతుల ఆదాయాలు పెంచేందుకు కావాల్సిన విధానాలను రెండు నెలలలోపు నివేదించాలని కోరింది. ఇంతవరకు బాగానే ఉన్నది. కానీ కొత్త రాష్ట్రమైనా వ్యవసాయాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకుని వచ్చి దేశానికి మార్గదర్శిగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ఈ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించకపోవడం శోచనీయం. ఉద్యమ సమయం నుంచి రైతుల సాధకబాధకాలు చూసిన కేసీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యాక రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా పథకాలను తెచ్చి అమలుచేస్తున్నారు. ముఖ్యంగా రైతుబంధు పథకాన్ని కేంద్ర ప్రభుత్వంతో పాటు అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. ప్రపంచ మేలిమి వ్యవసాయ పథకాలుగా రైతుబంధు, రైతుబీమాలు పేరు పొందాయి.

రైతుబంధు పెట్టుబడి సహాయంతో రైతులు సంతోషంగా సాగు చేసుకుంటున్నారు. రైతుబీమా కోసం ప్రభుత్వమే రైతుల తరపున ప్రీమియం చెల్లిస్తున్నది. ఈ పథకాలు ఉత్తమమైనవని, రైతులకు మేలు చేసేవని, పారదర్శకతను పెంచేవని నీతి ఆయోగ్ కూడా ప్రశంసించింది. ఆర్థిక సర్వే అభిప్రాయమూ ఇదే. తెలంగాణ రాష్ట్రానికి కూడా ప్రాతినిధ్యం లభించి ఉంటే ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోని రైతులందరికీ మేలు జరిగే అనేక సూచనలు చేసేవారు.

దేశంలో వ్యవసాయ రూపురేఖలను మార్చిన మొదటి అంశం– హరిత విప్లవం. ఇది ప్రధాన ఆహారధాన్యమైన వరి, గోధుమల దిగుబడుల పెరుగుదలతో సాధ్యమైంది. ముఖ్యంగా ఉత్తర, దక్షిణ భారత దేశాలకు ఈ ఫలితాలు అందాయి. ఆ తర్వాత డెయిరీ రంగంలో శ్వేతవిప్లవం చోటుచేసుకున్నది. ఫలితంగా పాల దిగుబడి పెరిగింది. ప్రాంతీయంగా మరికొన్ని అద్భుత ఫలితాలు చరిత్రలో ఉన్నాయి. గుజరాత్‌లో పత్తి, బీహార్‌లో మక్కజొన్న, ఉత్తరప్రదేశ్‌లో చెరుకు, మధ్యప్రదేశ్‌లో గోధుమ, పశ్చిమబెంగాల్‌లో ఆలుగడ్డలలో దేశం గర్వించదగిన ఫలితాలు సాధించాం. అయితే అంతా సవ్యంగా ఉన్నదని చెప్పలేం. రెండు అంశాల్లో మన దేశం పూర్తిగా వెనుకబడింది. సరాసరి వ్యవసాయ కూలీ ఉత్పాదకత చాలా తక్కువ. చైనాతో పోలిస్తే మూడోవంతు కూడా లేదు. పంట ఉత్పాదకతలోనూ భారత్ వెనుకంజలో ఉన్నది. పలుదేశాల కన్న భారత్‌లో హెక్టార్‌కు పంటల సరాసరి ఉత్పాదకత తక్కువే. వరిలో భారతీయ వరి దిగుబడులు చైనా దిగుబడులలో సగమే. అమెరికా దిగుబడులతో పోలిస్తే 33 శాతం మాత్రమే.

ఏ రంగంలోని ఉపాధి అయినా జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడానికే. కానీ రైతు ఆదాయం అరకొరగానే ఉన్నది. ఈ దశకంలో మధ్యస్థ కుటుంబం కలిగిన రైతు నికర సరాసరి ఆదాయం రూ. 19,250. అంటే నెలకు రూ. 1600. దారిద్ర్యరేఖకు దగ్గరగానే ఈ ఆదాయం ఉన్నది. ఈ నేపథ్యంలో రైతు ఆదాయం పెరుగడానికి కార్యాచరణ కావాలి. అయితే వాతావరణ మార్పు నేపథ్యం, నేల నాణ్యతపై ప్రభావాన్ని గమనంలోకి తీసుకోవాలె. దురదృష్టం కొద్దీ పర్యావరణ మార్పులు వ్యవసాయ ఉత్పాదకతపైన, రైతుల ఆదాయాలపైన వ్యతిరేక ప్రభావం చూపనున్నాయి. దేశంలో అమలుచేసిన వ్యవసాయ విధానాలు ఇప్పటివరకు ప్రధానంగా ఆహారధాన్యాలైన వరి, గోధుమలకు ఉపయోగపడినాయి. ముఖ్యంగా ఉత్తరభారత రాష్ట్రాలు వరి, గోధుమ పండించే రాష్ట్రాలు ఈ విధానాలతో లబ్ధి పొందాయి. విద్యుచ్ఛక్తి, నీరు, ఎరువులు, విత్తనాలు, పరపతిపై సబ్సిడీలు, ఆదాయ పన్నుల నుంచి వ్యవసాయదారులకు మినహాయింపు, తరచుగా రుణమాఫీలతో కొన్నిరాష్ట్రాలే బాగుపడ్డాయి. ఆ పంటలు పండించని రాష్ట్రాల రైతు లు వర్షాధార ప్రాంతాలు ప్రభుత్వ పరపతి సహాయానికి నోచుకోని ఫలితంగా దెబ్బతిన్నారు.

ఆర్థిక సర్వే ప్రకారం ఎరువుల విషయంలో చిన్న, సన్నకారు రైతులకు 30 శాతం కంటే తక్కువగానే అందింది. తక్కువ వడ్డీ రుణాలు సరాసరిన రైతులకు అందింది 60 శాతం కంటే తక్కువే. ఆశ్చర్యం కలిగించే విషయం పంట రుణాల మాఫీ. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల నుంచి అందుతున్న రుణాలు 50 శాతం కంటే తక్కువే. పెద్ద రైతులకే 75 శాతానికి పైగా వ్యవస్థాగత సంస్థల నుంచి రుణాలు అందుతున్నాయి. విద్యుచ్ఛక్తి వినియోగంలోనూ అదే జరిగిం ది. మొత్తం సబ్సిడీలలో 10 శాతం మాత్రమే చిన్న రైతులకు అందుతున్నది. 37 శాతానికి పైగా రాయితీ విద్యుచ్ఛక్తి వినియోగిస్తున్నది పెద్ద రైతులే.

దేశం అపరాలు, నూనెగింజలు, పండ్లు, కూరగాయల విషయంలో భారీగా విదేశీ దిగుమతులపై ఆధారపడుతున్నాం. ఫలితంగా అత్యంత అనువైన వాతావరణం ఉండి, నిపుణులైన రైతులు ఉండి విదేశీ మారక ద్రవ్యం కోల్పోవలసి వస్తున్నది. మూడు, నాలుగు ఏండ్లుగా మద్దతు ధరలు పెంచటంతో 20 లక్షల టన్నుల పప్పుధాన్యాలు అధికంగా ఉత్పత్తి అయ్యాయి. అయితే దళారుల బెడద ఇంకా తగ్గని మార్కెట్లలో రైతులకు మద్దతు ధరలు అందటం లేదు. వినియోగదారులకు సరసమైన ధరలలో లభించడం లేదు. త్వరగా చెడిపోయే గుణం ఉన్న పండ్లు, కూరగాయలను మార్కెట్‌తో నిమిత్తం లేకుండా నేరుగా ఫ్యూచర్ మార్కెట్లు తీసుకునే వీలు కల్పించాల్సింది. అయితే ఇదింకా కార్యరూపం దాల్చలేదు.

ఎరువులు, విద్యుత్, ఉపాధిహామీ పథకాల అమలుకు ఇస్తున్న సబ్సిడీని పరోక్షంగా కాకుండా నేరుగా నగదు రూపంలో రైతులకు ఇస్తే కచ్చితంగా మేలైన ఫలితాలు ఉంటాయి. ఇందుకు అవసరమయ్యే మొత్తం నగదు రైతులకు సరాసరిన సంవత్సరానికి ఒక లక్ష రూపాయల లోపే ఉంటుంది. కానీ బ్రహ్మాండమైన ఫలితాలుంటాయి. సబ్సిడీలు పక్కదారి పట్టవు. నేరుగా రైతులకు అందుతాయి. దళారుల ప్రమేయం ఉండదు. పథకాలలో పారదర్శకత పెరుగుతుంది. చిన్న, సన్నకారు రైతుల జీవితాలలో వెలుగులు నిండుతాయి. సబ్సిడీ ఉత్పత్తి కారకాలతో ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న వరి, గోధుమ పంటలకు ఇస్తున్న రాయితీలను అపరాలు, చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయలకు ఇస్తే వర్షాధార ప్రాంతాలలో మరో హరిత విప్లవం సాధ్యమవుతుంది. ఆ ప్రాంతాలలో రైతుల ఆదాయాలు మెరుగుపడుతాయి. అధిక పోషక విలువలుండే పంటలు కాకుండా సాంఘిక కోణం అవసరం ఇప్పుడు ఉన్నది. అధిక నీటి వనరులున్నాయని ఈశాన్య ప్రాంతంలో వరిసాగును ప్రోత్సహించడంతో ఇప్పటికే పర్యావరణ సమస్యలు తలెత్తాయి. భూసారం దెబ్బతిన్నది. మానవ ఆరోగ్యంపై ప్రభావం చూపింది. అక్కడ సహజసిద్ధంగా పెరుగుతున్న పంటలు, వైవిధ్యం దెబ్బతిన్నది.

> ఎరువులు, విద్యుత్, ఉపాధిహామీ పథకాల అమలుకు ఇస్తున్న సబ్సిడీని పరోక్షంగా కాకుండా నేరుగా నగదు రూపంలో రైతులకు ఇస్తే కచ్చితంగా మేలైన ఫలితాలు ఉంటాయి. ఇందుకు అవసరమయ్యే మొత్తం నగదు రైతులకు సరాసరిన సంవత్సరానికి ఒక లక్ష రూపాయల లోపే ఉంటుంది. కానీ బ్రహ్మాండమైన ఫలితాలుంటాయి. సబ్సిడీలు పక్కదారి పట్టవు. నేరుగా రైతులకు అందుతాయి. దళారుల ప్రమేయం ఉండదు. పథకాలలో పారదర్శకత పెరుగుతుంది. చిన్న, సన్నకారు రైతుల జీవితాలలో వెలుగులు నిండుతాయి. సబ్సిడీ ఉత్పత్తి కారకాలతో ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న వరి, గోధుమ పంటలకు ఇస్తున్న రాయితీలను అపరాలు, చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయలకు ఇస్తే వర్షాధార ప్రాంతాలలో మరో హరిత విప్లవం సాధ్యమవుతుంది.

(వ్యాసకర్త: శాస్త్రవేత్త, రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం)

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.





శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో సభ్యత్వాన్ని అందజేస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి


జనగామ జిల్లా పాలకుర్తిలో సభ్యత్వ నమోదుపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి. చిత్రంలో సభ్యత్వ నమోదు ఇంచార్జి మందుల సామేల్ తదితరులు


సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏడోవార్డు టీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు సరితకు సభ్యత్వమిస్తున్న మంత్రి తలసాని, ఎమ్మెల్యే జీ సాయన్న


జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారికి సభ్యత్వం అందజేస్తున్న ఎంపీ బండా ప్రకాశ్. చిత్రంలో ఎమ్మెల్సీ పోచంపల్లి, ఎమ్మెల్యే గండ్ర తదితరులు


వరంగల్ రూరల్ జిల్లా ఖానాపురంలో సభ్యత్వం అందజేస్తున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

# మరింత వేగంగా సభ్యత్వాలు

## దూసుకుపోతున్న టీఆర్‌ఎస్ శ్రేణులు ▪ లక్ష్యసాధన దిశగా అడుగులు

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:** గులాబీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. పలుచోట్ల లక్ష్యానికి మించి చేపడుతుండగా చాలాచోట్ల లక్ష్యానికి చేరువలో ఉన్నారు. గడువు సమీపిస్తున్న కొద్దీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొని పలువురికి సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ.. పిడికెడు మందితో ఉద్యమ పార్టీగా అవతరించిన టీఆర్‌ఎస్, ఇప్పుడు మహావృక్షంగా ఎదిగిందన్నారు. 70లక్షల సభ్యత్వాలతో దేశంలోనే అధిక సభ్యత్వాలు గల పార్టీగా టీఆర్‌ఎస్ నిలిచిందన్నారు. శనివారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్, సభ్యత్వ నమోదు ఇంచార్జి మందుల సామేల్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ సుధాకర్‌రావు, జీసీసీ చైర్మన్ ధరావత్ మోహన్‌గాంధీ నాయక్, నియోజక వర్గ పరిశీలకుడు జన్ను జకర్య తదితరులతో కలిసి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సభ్యత్వ నమోదుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో 75 వేల సభ్యత్వ నమోదే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని సూచించారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే పాలకుర్తిని ప్రథమ స్థానంలో నిలుపాలని, 15వ తేదీలోగా సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో నిర్వహించిన సభ్యత్వ నమోదులో పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యే జీ సాయన్న, నాయకులు తలసాని సాయికిరణ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ చిరుమల్ల రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో టీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదులో పాల్గొన్న సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదును ఉద్యమంలా కొనసాగుతున్నదన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో దాదాపు 80 శాతం వరకు పూర్తయిందని, మరో రెండు రోజుల్లో వంద శాతం పూర్తికానున్నదని తెలిపారు. అనంతరం సభ్యత్వ నమోదు ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఖమ్మం నగరంలోని 16వ డివిజన్‌లో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, పాలేరు నియోజకవర్గంలోని చేగొమ్మలో ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరులో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు శేరి నర్సింగ్‌రావు తదితరులకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, సివిల్ సప్లయిస్ కార్పొరేష్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ సభ్యత్వాలను అందజేశారు.


నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లో మాజీ వైస్ ఎంపీపీ రాములుకు సభ్యత్వం అందజేస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**ఉమ్మడి వరంగల్‌లో..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బండా ప్రకాశ్ చేతుల మీదుగా మాజీ స్పీకర్ మధుసూదనాచారి సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వికలాంగుల అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. కాగా ములుగులో జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు సమీక్షలో రాజ్యసభ సభ్యుడు బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి అజ్మీరా చందూలాల్, మాజీ ఎంపీ సీతారాంనాయక్ పాల్గొన్నారు. వరంగల్ రూరల్ జిల్లా ఖానాపురంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు. వరంగల్ నగరంలోని 9వ డివిజన్ లక్ష్మీపురం కూరగాయలు, పండ్ల మార్కెట్లలో వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదులో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని సభ్యత్వాలను అందజేశారు. ఖతార్‌లో టీఆర్‌ఎస్ ఎన్నారై శాఖ అధ్యక్షుడు అబ్బగాని శ్రీధర్, ఉపాధ్యక్షుడు నర్సయ్య దొనికేని ఆధ్వర్యంలో శనివారం సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఖతార్ శాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి నరేశ్ కోరం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మెట్‌పల్లి, జగ్గసాగర్‌లో సభ్యత్వ నమోదు చేపట్టారు.


రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో రాష్ట్ర నాయకుడు శేరి నర్సింగ్‌రావుకు సభ్యత్వాన్ని అందజేస్తున్న పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య


ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పోచారంలో సర్పంచ్ శశికళకు సభ్యత్వం అందజేస్తున్న మాజీ ఎంపీ పొంగులేటి, ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి


వరంగల్‌లోని కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులకు టీఆర్‌ఎస్ సభ్యత్వాన్ని అందజేస్తున్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్


మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో టీఆర్‌ఎస్ సభ్యత్వాన్ని అందజేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని మంత్రులు ఈటల రాజేందర్, కొప్పుల ఈశ్వర్ తమ కాన్వాయ్ వాహనంలో దవాఖానకు తరలించి మానవత్వం చాటుకున్నారు. కొడిమ్యాల మండలం ఇస్లాంపూర్ వద్ద బైక్, కారు ఢీకొన్నాయి. బైక్‌పై ఉన్న కోమటి చంద్రశేఖర్, అతని భార్య నళిని, కొడుకు నళినిచంద్ర గాయపడగా అదే సమయంలో మంత్రులు కరీంనగర్ నుంచి జగిత్యాల వెళ్తుండగా.. క్షతగాత్రులను గుర్తించి వెంటనే తమ కాన్వాయ్‌లోని వాహనంలో కరీంనగర్ దవాఖానకు తరలించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఈటల వైద్యులకు ఫోన్లో సూచించారు. - కొడిమ్యాల

# ఆరోగ్య తెలంగాణే లక్ష్యం

- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్
- జగిత్యాలలో మంత్రి కొప్పులతో కలిసి నర్సింగ్ కళాశాల భవనం ప్రారంభం
- నిర్మల్‌లో మంత్రి ఐకేరెడ్డితో కలిసి ఏరియా దవాఖాన సందర్శన

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:** ఆరోగ్యవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కరీంనగర్, జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో శనివారం మంత్రి విస్తృతంగా పర్యటించారు. తొలుత కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో రూ.5 కోట్లతో నిర్మించిన 30 పడకల నూతన ప్రభుత్వ దవాఖానను ఎంపీ బండి సంజయ్ కుమార్, జెడ్పీ అధ్యక్షురాలు కనుమల్ల విజయతో కలిసి ఈటల ప్రారంభించారు. అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలో రూ.17.85 కోట్లతో నిర్మించిన బీఎస్సీ నర్సింగ్ కళాశాల నూతన భవనాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక వైద్య రంగంలో గుణాత్మక మార్పులు సాధించామన్నారు. కార్పొరేట్‌కు తీసిపోని విధంగా ప్రభుత్వ దవాఖానల్లో అధునాతన సౌకర్యాలు కల్పించినట్టు చెప్పారు. ఐసీయూ, డయాబెటిస్ యూనిట్లు, కేసీఆర్ కిట్ల ద్వారా ప్రజల్లో సర్కారు దవాఖానలపై నమ్మకం పెరిగిందన్నారు. నర్సింగ్ కళాశాల విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని నిరుపేదలకు వైద్యసేవలు అందించాలన్నారు. జిల్లాలో నర్సింగ్ కళాశాలతోపాటు కోరుట్ల నియోజకవర్గంలో వెటర్నరీ కళాశాలలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారనీ, ఇక్కడి ప్రజల ఆకాంక్ష, వైద్య కళాశాల కలను సీఎం కేసీఆర్ నెరవేరుస్తారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అనంతరం మంత్రి ఈటల నిర్మల్ ఏరియా దవాఖానలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి పర్యటించారు. కొత్త జిల్లాలు ఏర్పాటయ్యాక దవాఖానలను అప్‌గ్రేడ్ చేశామన్నారు. వైద్యులపై దాడులు జరగకుండా ప్రభుత్వం తరపున అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. అటవీ ప్రాంతాల్లో ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించేందుకు మొబైల్ ల్యాబోరేటరీ వ్యాన్లను ఏర్పాటు చేస్తామన్నారు. నిర్మల్‌లో ట్రామా కేర్ సెంటర్‌తో అదనంగా భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా కేంద్ర దవాఖానలో పేదల సౌకర్యార్థం కిడ్నీ డయాలసిస్, ఐసీయూ ఏర్పాటు చేశామన్నారు. అక్కడి నుంచి ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ వైద్య కళాశాలను సందర్శించి, సమీక్షించారు. ఆయా కార్యక్రమాల్లో జగిత్యాల జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్‌కుమార్, విద్యాసాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


జగిత్యాలలో నర్సింగ్ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు ఈటల రాజేందర్, కొప్పుల ఈశ్వర్. చిత్రంలో ఎమ్మెల్సీ నారదాసు, ఎమ్మెల్యేలు సంజయ్‌కుమార్, విద్యాసాగర్‌రావు

## నేటినుంచి బాసరలో గురుపౌర్ణమి ఉత్సవాలు

**బాసర:** బాసర జ్ఞాన సరస్వతీ ఆలయం గురుపౌర్ణమి వేడుకలకు ముస్తాబైంది. ఆదివారం నుంచి మంగళవారం వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. చివరి రోజైన మంగళవారం ఉదయం 10.30 గంటలకు రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో పనిచేస్తున్న కొందరు వేద పండితులను సన్మానించనున్నారు.

**16న ఆలయం మూసివేత**

చంద్రగ్రహణం సందర్భంగా ఈ నెల 16న బాసర సరస్వతీ అమ్మవారి ఆలయాన్ని మూసివేయనున్నట్టు ఈవో వినోద్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు మూసి వేసి, 17వ తేదీ ఉదయం ఐదు గంటలకు తెరువనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

**శ్రీశైలం ఆలయంలో..**

**శ్రీశైలం:** శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయాలు చంద్రగ్రహణం కారణంగా మంగళవారం సాయంత్రం కాలపూజ చేసి మూసివేయనున్నట్టు ఈవో శ్రీరామచంద్రమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం తెల్లవారుజామున ఆలయ ద్వారాలు తెరచి ఆలయ శుద్ధి, సంప్రోక్షణలు చేసి స్వామి అమ్మవార్లకు ప్రాత:కాల పూజలు నిర్వహిస్తారన్నారు.

# కేసీఆర్‌పై విశ్వాసంతోనే పట్టం


కోదాడలో సెంట్రల్ లైటింగ్‌ను స్విచ్ ఆన్‌చేసి ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి. చిత్రంలో ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తదితరులు

- విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

**కోదాడ, నమస్తే తెలంగాణ:** 14 ఏండ్ల పోరాటంతో తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన ఉద్యమ నేత కేసీఆర్‌పై విశ్వాసంతోనే ప్రజలు తిరిగి టీఆర్‌ఎస్‌కు పట్టం కట్టారని విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కోదాడలో పలు అభివృద్ధి పనులను ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌తో కలిసి ప్రారం భించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా తదితర సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. విద్య, వైద్యం, పట్టణ మౌలిక వసతుల కల్పనకు సీఎం సముచిత స్థానం ఇస్తున్నారనీ, ఆక్రమంలోనే సూ ర్యాపేటలో వైద్య కళాశాలతో పాటు కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ దవాఖానాలను రూపుదిద్దుతున్నామన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**ఉట్నూర్, నమస్తే తెలంగాణ:** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో బీర్సాయిపేట్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. లక్కారం గ్రామానికి చెందిన రాజన్న, నర్సయ్య తోడల్లుండ్లు. రాజన్న చిన్న కుమారుడు నరేశ్(25)కు ఇటీవల జగిత్యాల జిల్లాకు చెందిన యువతితో వివాహమైంది. పుట్టింటికి వెళ్లిన భార్యను తీసుకొచ్చేందుకు చిన్నమ్మ కొడుకు అలిసెట్టి లక్ష్మణ్(18)తో కలిసి నరేశ్ వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో భార్యను బస్సులో ఎక్కించి నరేశ్, లక్ష్మణ్ బైక్‌పై వస్తున్నారు. బీర్సాయిపేట్ మలుపు వద్ద ఎదురుగా గుంటూరుకు వెళుతున్న ఆదిలాబాద్ డిపోబస్సు వేగంగా ఢీకొట్టగా లక్ష్మణ్ అక్కడికక్కడే మృతిచెందగా.. నరేశ్‌ను దవాఖానకు తరలిస్తుండగా మృతిచెందాడు.


వనపర్తిలో గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

## వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి, నమస్తే తెలంగాణ :** మున్సిపాలిటీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ అర్బన్ ఫైనా న్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడీసీ) నుంచి మంజూరైన నిధులతో జిల్లా కేంద్రంలో రూ.1.04 కోట్లతో వెజ్ మార్కెట్‌ను, జిల్లా గ్రంథాలయ నూతన భవనానికి శనివారం మంత్రి శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యతను పాటించాలని కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు.

## ఎంపీటీసీ శ్రీనివాసరావుకు కన్నీటి వీడ్కోలు


శ్రీనివాసరావు (ఫైల్)

**చర్ల రూరల్:** మావోయిస్టుల చేతిలో హత్యకు గురైన టీఆర్‌ఎస్ నాయకుడు, పెద్దమిడిసిలేరు ఎంపీటీసీ, రైతు నల్లూరి శ్రీనివాసరావుకు శనివారం కన్నీటి వీడ్కోలు పలికారు. శనివారం ఉదయం పోస్టుమార్టం అనంతరం స్వగ్రామం చర్ల మండలం బెస్తకొత్తూరు గ్రామానికి మృతదేహాన్ని తీసుకొచ్చారు. శ్రీనివాసరావును కడసారి చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాతా మధు, భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి తెల్లం వెంకట్రావు, పలువురు నాయకులు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాసరావు భార్య దుర్గ, కుమారుడు ప్రవీణ్‌ను ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్సీ బాలసాని, తాతా మధు మీడియాతో మాట్లాడుతూ మావోయిస్టుల చర్యను ఖండించారు. శ్రీనివాసరావు హత్య నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు.


కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ ఎనిమిదో ప్యాకేజీ మోటర్ ఫ్లోర్‌లో బాహుబలి మోటర్ల పనితనాన్ని ట్రైనీ ఐఏఎస్‌లకు వివరిస్తున్న ప్రాజెక్టు ఈఈ శ్రీధర్

# 'కాళేశ్వరం ప్రాజెక్టు దేశానికే గర్వకారణం'

**రామడుగు/గజ్వేల్‌రూరల్:** తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దేశానికే గర్వకారణమని ట్రెయినీ ఐఏఎస్‌లు, గ్రూప్-1 అధికారులు కొనియాడారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్‌లోని కాళేశ్వరం ఎనిమిదో ప్యాకేజీ, సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలోని కోమటిబండ గుట్టపై ఉన్న మిషన్‌భగీరథ సంపును శనివారం సందర్శించారు. అరవై మీటర్ల లోతులో ఉన్న సర్వీస్‌బే విభాగానికి చేరుకుని సర్జిపూల్‌ను పరిశీలించారు. మరో యాభై మీటర్ల లోతులో ఉన్న మోటర్ ఫ్లోర్‌కు చేరుకొని బాహుబలి మోటర్లను చూశారు. ఈ సందర్భంగా ఐఏఎస్ టాపర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లావాసి అనుదీప్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ ప్రాజెక్టు ల్లో కాళేశ్వరం మొదటిస్థానంలో నిలుస్తుందన్నా రు. అంతకుముందు సిద్దిపేట జిల్లా కోమటిబండ సంప్‌హౌస్‌కు వెళ్లిన బృందం నీటి సేకరణ, శుద్ధీకరణ, గ్రామాలకు నీటి సరఫరా తదితర విషయాలను మిషన్ భగీరథ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# భారత్ శాసించగలదు

## కమోడిటీ మార్కెట్లపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి ఠాకూర్



**న్యూఢిల్లీ, జూలై 13:** కమోడిటీ మార్కెట్ల (వస్తు విపణి)లో ధరల నిర్ణయాత్మక శక్తిగా ఎదిగే సామర్థ్యం భారత్‌కు ఉందని కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. బలమైన కమోడిటీ మార్కెట్ నిర్మాణం కూడా ఉద్యోగ, ఉపాధి కల్పనకు దోహదపడుతుందని చెప్పారు. శనివారం ఇక్కడ 'ఉద్యోగ సృష్టి–సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కోసం భారతీయ కమోడిటీ మార్కెట్ నిర్మాణం'పై జరిగిన 7వ అంతర్జాతీయ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. భాగస్వాములందరికీ కమోడిటీల ట్రేడింగ్ కోసం భద్రమైన, రక్షణాత్మకమైన ఓ వ్యవస్థ అవసరం అన్నారు. ఈ క్రమంలోనే కమోడిటీ మార్కెట్లలో భారత్.. ధరల నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతున్నదని తెలిపారు. ఇటీవలే డైమండ్ డెరివేటివ్‌లను ప్రారంభించామని గుర్తుచేసిన ఆయన ఈ ఘనత సాధించిన తొలి దేశం భారతేనని స్పష్టం చేశారు. ఇది భారతీయ కమోడిటీ మార్కెట్లకున్న శక్తి, సామర్థ్యాలకు ప్రతీకగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. 2015 నుంచి కమోడిటీ మార్కెట్లను సెబీ నియంత్రిస్తున్నదని, ఈ వ్యవస్థను సెబీ చక్కగా పర్యవేక్షిస్తున్నదని కొనియాడారు. ఇదిలావుంటే కమోడిటీ మార్కెట్లలో భాగస్వాములను పెంచేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, రైతులు, ఇతర వస్తూత్పత్తిదారులు పాల్గొనేలా ప్రోత్సహించాలని కమోడిటీ పార్టిసిపెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీపీఏఐ) వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎస్‌కేఐ గ్రూప్ ఎండీ నరీందర్ వాద్వా అన్నారు. ఎంసీఎక్స్, ఎన్‌సీడీఈఎక్స్, ఎన్ఎస్ఈ, బీఎస్ఈ, ఐసీఈఎక్స్, ఎంఎస్ఈఐ వంటి గుర్తింపు పొందిన కమోడిటీ ఎక్స్ఛేంజ్‌ల సంఘంగా సీపీఏఐ వ్యవహరిస్తున్నది.

## డీహెచ్ఎఫ్ఎల్ నష్టం రూ.2,223 కోట్లు

**న్యూఢిల్లీ, జూలై 13:** దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (డీహెచ్ఎఫ్ఎల్) శనివారం భారీ నష్టాలను ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం (2018–19) చివరి త్రైమాసికం (జనవరి–మార్చి)లో ఏకంగా రూ.2,223 కోట్ల నికర నష్టాన్ని చూపింది. పెరిగిన మొండి బకాయిలు (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ), తగ్గిన రుణాల పంపిణీ.. సంస్థ నష్టాలను విపరీతంగా పెంచేశాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2017–18) ఇదే వ్యవధిలో సంస్థ రూ.134 కోట్ల లాభాన్ని అందుకోవడం గమనార్హం. ఇదిలావుంటే మొత్తం 2018–19లో సంస్థ నష్టం రూ.1,036 కోట్లుగా ఉండగా, 2017–18లో ఇది రూ.1,240 కోట్ల లాభంగా ఉన్నది.

# అలహాబాద్ బ్యాంక్‌కూ రూ.1,775 కోట్ల నష్టం

### ఒక్కొక్కటిగా బయటపడుతున్న భూషణ్ పవర్ అండ్ స్టీల్ మోసాలు

**న్యూఢిల్లీ, జూలై 13:**

భూషణ్ పవర్ అండ్ స్టీల్ మోసాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టిన ఈ సంస్థ.. వాటిని మోసం చేసి పొందినట్లు తేటతెల్లమవుతున్నది. తాజాగా ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ అలహాబాద్ బ్యాంక్ కూడా భూషణ్ పవర్ అండ్ స్టీల్ రుణం మోసం చేసి తీసుకున్నదేనని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కు శనివారం తెలిపింది. రూ.1,774.82 కోట్లు మోసపోయామని చెప్పింది. సంస్థ మొండి బకాయిల (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ) కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ఆడిటింగ్‌ల ఆధారంగా మోసం వెలుగుచూసిందని బ్యాంక్ తెలిపింది. ఇప్పటికే ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) సైతం రూ.3,800 కోట్లకుపైగా మోసాన్ని గుర్తించిన విషయం తెలిసిందే. బ్యాంక్‌కు రూ.3,805.15 కోట్లు బకాయిపడ్డ భూషణ్ పవర్ అండ్ స్టీల్ లిమిటెడ్.. ఈ రుణాలను మోసపూరితంగా పొందినట్లు గుర్తించామని వారం రోజుల కిందటే వెల్లడించింది. ఈ సమాచారాన్ని ఇప్పటికే ఆర్బీఐకి నివేదించినట్లు కూడా గత శనివారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు బ్యాంక్ తెలియజేసింది. ఫోరెన్సిక్ ఆడిటింగ్ దర్యాప్తు, కంపెనీ డైరెక్టర్లపై సూమోటోగా నమోదు చేసిన సీబీఐ ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈ రుణాల సొమ్ము దారి మళ్లినట్లు గుర్తించామని పీఎన్‌బీ స్పష్టం చేసిన సంగతి విదితమే. దేశీయంగా రూ.3,191.51 కోట్లు, విదేశాల్లో దుబాయ్ శాఖకు సుమారు రూ.345.74 కోట్లు, హాంకాంగ్ శాఖకు దాదాపు రూ.267.90 కోట్లు భూషణ్ పవర్ అండ్ స్టీల్ యాజమాన్యం బకాయిపడినట్లు ఈ సందర్భంగా పీఎన్‌బీ వివరించింది. పీఎన్‌బీకి భూషణ్ పవర్ అండ్ స్టీల్ మొత్తం బకాయి రూ.4,399 కోట్లుగా ఉన్నది. బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికి సంస్థ.. ఖాతా పుస్తకాల్లో అవకతవకలకు పాల్పడిందని ఆరోపించింది. 200లకుపైగా షెల్ కంపెనీలను సృష్టించి ఈ సంస్థ పలు బ్యాంకుల నుంచి మరో రూ.2,348 కోట్ల నిధులను మళ్లించిందని కూడా తెలుస్తున్నది. ప్రస్తుతం భూషణ్ పవర్ అండ్ స్టీల్ దివాలా తీయగా, దాని రుణాలు మొండి బకాయిలుగా మారాయి. ప్రస్తుతం ఈ కేసు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో ఉండగా, ఆశాజనక రికవరీ ఉంటుందన్న విశ్వాసంతో బ్యాంక్ ఉన్నది.






## సినిమాలతో ఎస్సీఆర్‌కు రూ.51 లక్షల ఆదాయం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రైల్వే ఆస్తుల వినియోగం, స్టేషన్లలో షూటింగ్ తదితర అనుమతుల ద్వారా గత ఆర్థిక సంవత్సరం (2018–19)లో దక్షిణ మధ్య రైల్వే (ఎస్సీఆర్)కు రూ.51 లక్షల ఆదాయం సమకూరింది. నిరుడు మొత్తం 29 అనుమతులను మంజూరు చేసినట్లు రైల్వే వర్గాల ద్వారా తెలుస్తున్నది. దేశీయ సినిమా రంగానికి, రైల్వేలకు విడదీయరాని అనుబంధమే ఉండగా, ఏండ్ల తరబడి రైల్వే ఆస్తులను సినీ రంగం వాడుకుంటున్నది. ఇందుకుగాను కొంత మొత్తాన్నీ చెల్లిస్తున్నది. ఇటీవల వచ్చిన 'ఎన్టీఆర్ మహానాయకుడు', 'మజిలీ', 'జర్సీ' సినిమాలకూ దక్షిణ మధ్య రైల్వే ఆస్తులను షూటింగ్ కోసం సినీ పరిశ్రమ వినియోగించుకున్నది. కాగా, కాచిగూడ, వికారాబాద్, తిమ్మాపూర్ స్టేషన్లతోపాటు మౌలాలిలోని డీజిల్ లోకో షెడ్, సికింద్రాబాద్‌లోని క్రీడా మైదానాన్ని సినిమా షూటింగ్ కోసం ఎక్కువగా అడుగుతుంటారని రైల్వే శాఖలోని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయితే నాంపల్లి, సికింద్రాబాద్ వంటి రద్దీ ఉండే స్టేషన్లలో అనుమతులు ఇవ్వడం లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఫ్యూచర్ ఎంటర్‌ప్రైజెస్ సీఎఫ్‌వోను అరెస్టు చేసిన డీఆర్ఐ

**కోల్‌కతా, జూలై 13:** ఫ్యూచర్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) దినేశ్ మహేశ్వరీని డైరెక్టరేట్ ఆఫ్ రెవిన్యూ ఇంటిలిజెన్స్ (డీఆర్ఐ) అరెస్టు చేసింది. రూ.14.58 కోట్ల కస్టమ్స్ సుంకాన్ని ఎగవేశారన్న ఆరోపణలపై ఆయన్ను డీఆర్ఐ అదుపులోకి తీసుకున్నది. బంగ్లాదేశ్ నుంచి రెడిమేడ్ దుస్తులను దిగుమతి చేసుకున్న ఫ్యూచర్ ఎంటర్‌ప్రైజెస్.. కనీస కస్టమ్స్ సుంకాన్నీ చెల్లించకుండా పెట్రోపోల్ లాండ్ కస్టమ్స్ స్టేషన్ (ఎల్‌సీఎస్) ద్వారా దక్షిణాసియా స్వేచ్ఛా వాణిజ్య ప్రాంత (ఎస్ఏఎఫ్‌టీఏ) ప్రయోజనాలను పొందింది. అయితే దుబాయ్, సింగపూర్‌లలోని థర్డ్ పార్టీలు ఈ దుస్తులను సరఫరా చేశాయని, సుంకాల ఎగవేత కోసం వాటికి బంగ్లాదేశ్‌లో అరకొర మెరుగులు దిద్ది, భారత్‌కు తెచ్చారని డీఆర్ఐ చెబుతున్నది. ఈ మేరకు తమ దర్యాప్తులో తేలినట్లు డీఆర్ఐ శనివారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.

# అవినీతిని కడిగిపారేయాలి!

### దేనిపైనైనా నిర్మొహమాటంగా చర్చించాలి
### యువతకు ఇన్ఫీ మూర్తి పిలుపు



**ముంబై, జూలై 13:** 'నేడు దేశంలో ఏం జరుగుతున్నది?..' అని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన నారాయణ మూర్తి ప్రశ్నించారు. యువత నిర్మొహమాటంగా నిలదీయాలని, దేనికైనా చర్చకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన పెద్దలు.. ఇప్పుడున్న సమాజాన్ని ఏమాత్రం హర్షించరని ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఇక్కడ సెయింట్ జేవియర్స్ కళాశాల 150వ వార్షికోత్సవాల్లో పాల్గొన్న ఆయన ఇన్ఫోసిస్‌లో తనకు ఎదురైన అనుభవాన్ని పంచుకున్నారు. సంస్థ మాజీ సీఈవో విశాల్ సిక్కాతో విభేదాలను ప్రస్తావించారు. తాము ఎంతో కష్టపడి నిర్మించిన ఇన్ఫోసిస్ పరువు, ప్రతిష్ఠలను సిక్కా గంగపాలు చేశారన్నారు. ఇన్ఫోసిస్‌లో పరిస్థితులు నానాటికీ దిగజారిపోవడాన్ని తాను భరించలేకపోయానని దీంతో గళమెత్తాల్సి వచ్చిందని చెప్పా రు. మూడు దశాబ్దాలకుపైగా శ్రమించి ఇన్ఫోసిస్‌ను దేశీయ ఐటీ రంగంలో ఓ దిగ్గజ సంస్థగా నిలబెట్టామంటూ గత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ క్రమంలోనే అవినీతిని కడిగి పారేయాలని, నిర్మొహమాటంగా చర్చించే నైజాన్ని యువత అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. తాను కూడా చూసీచూడనట్లుగా ఉంటే ఇన్ఫోసిస్ పరిస్థితి ఏమైపోయేదోనన్న భయాందోళనను మూర్తి ఈ సందర్భంగా వ్యక్తం చేయడం గమనార్హం. నిజానికి భారతీయులు ఎవరినీ నొప్పించరని, మృధు స్వభావులన్న ఆయన అవసరమైనప్పుడు కూడా ఉదాసీనత పనికిరాదన్నారు. సిక్కా నియామకంతో తొలిసారి ఓ వ్యవస్థాపకేతర వ్యక్తి ఇన్ఫోసిస్ సీఈవోగా ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే సిక్కా తీరుపై మూర్తి మండిపడగా, ఆ తర్వాతి పరిణామాలతో 2017లో ఆయన రాజీనామా చేసిన సంగతీ విదితమే. నిజానికి సిక్కాను మూర్తి ఏరికోరి తెచ్చుకున్నారు. 2014లో సంస్థ సారథ్య బాధ్యతలను అప్పగించారు. తన తర్వాత సంస్థకు దిశా–నిర్దేశం చేస్తారని భావించారు. కనీవినీ ఎరుగని రీతిలో జీతభత్యాలనూ అందించారు. కానీ సిక్కా వైఖరి, సంస్థ యాజమాన్యం పరిపాలనా విధానాలు మూర్తికి ఎంతమాత్రం నచ్చకపోవడంతో వ్యవస్థాపకులు, యాజమాన్యం మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఈ నేపథ్యంలో సంస్థ పగ్గాలు మళ్లీ నందన్ నీలేకనీ చేతికి వచ్చినది తెలిసిందే.

### అసహనం, నేరాలతో ఆర్థికంగా ఇబ్బందే: గోద్రేజ్

అసహనం, నేరాలు.. దేశ ఆర్థిక ప్రగతిని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని ప్రముఖ వ్యాపార, పారిశ్రామికవేత్త ఆదీ గోద్రేజ్ అన్నారు. సామాజిక పరంగా దేశంలో కొంత మార్పు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డ ఆయన ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని స్వాగతించారు. 2024కల్లా దేశ జీడీపీ రెండింతలు కావాలన్న లక్ష్యంతో ముందుకెళ్తే మంచిదేనని వ్యాఖ్యానించారు. సెయింట్ జేవియర్స్ కళాశాల వార్షికోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ దేశంలో పెచ్చుమీరే అసహనం, నేర ప్రవృత్తి, అరాచకాలు.. దేశ ఆర్థిక ప్రగతికి పెద్ద అవరోధాలుగా తయారవుతాయన్నారు. సామాజిక అస్థిరత, మహిళలపై వేధింపులు, కుల, మత విద్వేషాలు ఏమాత్రం మంచివి కావని యువతకు ఉద్బోధించారు. కాగా, దేశంలో నిరుద్యోగం 6.1 శాతంతో నాలుగు దశాబ్దాల గరిష్ఠం గా ఉందన్న ఆయన దీన్ని ముందుగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నీటి కొరత, వాతావరణ కాలుష్యం, అరకొర వైద్య సదుపాయాలు.. ఇతర పోటీ దేశాలతో పో ల్చితే భారత్‌లో దారుణంగా ఉన్నాయని గోద్రేజ్ ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు.



# ఫేస్ 'బుక్కైంది'

### రూ.34 వేల కోట్ల జరిమానా విధించిన ఎఫ్‌టీసీ
### ప్రైవసీ, డేటా నిబంధనల ఉల్లంఘనే కారణం



**వాషింగ్టన్, జూలై 13:** ప్రముఖ సోషల్ మీడియా వెబ్‌సైట్ ఫేస్‌బుక్‌పై అమెరికా వాణిజ్య సంఘం మునుపెన్నడూ లేనివిధంగా భారీ జరిమానాకు సిద్ధమైంది. ప్రైవసీ, డేటా రక్షణ లోపాల కేసు పరిష్కారంలో భాగంగా 5 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.34,300 కోట్లు) ఫైన్‌ను వేయాలని నిర్ణయించింది. ఇందుకు 3:2 నిష్పత్తిలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టీసీ)కు ఓట్ల మద్దతూ లభించినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ దినపత్రిక తెలియజేసింది. కాగా, ప్రైవసీ నిబంధనల ఉల్లంఘనలో ఈ స్థాయిలో ఎఫ్‌టీసీ జరిమానా వేయడం ఇదే తొలిసారి అని సదరు పత్రిక పేర్కొన్నది. అయితే ఎఫ్‌టీసీ నిర్ణయాన్ని న్యాయ శాఖ ఆమోదించాల్సి ఉన్నది.

**మారనున్న వ్యాపార విధానం**

ప్రపంచవ్యాప్తంగా ఫేస్‌బుక్‌కున్న క్రేజ్ ఎంతో అందరికీ తెలిసిందే. నెటిజన్లలో అత్యధికులు ఫేస్‌బుక్ ఖాతాదారులే. దీంతో ఫేస్‌బుక్ ఆదాయం అమాంతం పెరిగిపోయి, దాని నిర్వాహకులు కోట్లకు పడగలెత్తిన సంగతీ విదితమే. ప్రతిష్ఠాత్మక ఫోర్బ్స్ మ్యాగజైన్ కుబేరుల జాబితాలో ఫేస్‌బుక్ వ్యవస్థాపకుల్లో ఒకరైన మార్క్ జూకర్‌బర్గ్ పేరునూ చూస్తూనే ఉంటాం. అయితే వ్యక్తిగత వివరాల భద్రత విషయంలో ఫేస్‌బుక్‌పై ఇటీవలి కాలంలో తరచూ అనేకానేక ఆరోపణలూ వస్తున్నాయి. ఈ క్రమంలో ఫేస్‌బుక్ వ్యాపార విధానం మారాలన్న అభిప్రాయాలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అమెరికా రెగ్యులేటర్ల నుంచే ఈ తరహా సూచనలు వస్తుండటం, తాజా జరిమానాల మధ్య ఫేస్‌బుక్ వ్యాపార విధానం, నిర్వహణ మారే అవకాశాలే ఎక్కువని సమాచారం. అయితే ఇందుకు సంబంధించి ఇప్పటిదాకా తమకు ఎలాంటి సలహాలు, సూచనలు అందలేదని ఫేస్‌బుక్ గ్రూప్ కాంపిటీషన్ పాలసీ కౌన్సిల్‌కు చెందిన కార్లోట్ స్లైమన్ అన్నారు.

**నియంత్రణ పెంచాలి**

ఫేస్‌బుక్‌పై విమర్శల నేపథ్యంలో సోషల్ మీడియాపై నిఘా పెంచాలని, మరింతగా నియంత్రణ చర్యలు తీసుకోవాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ సర్వీసులపై ప్రత్యేకంగా నియంత్రణ ఉండాలని అంటున్నారు. కాగా, ఈ ఏడాది జనవరి–మార్చిలో ఫేస్‌బుక్ ఆదాయం గతంతో పోల్చితే 26 శాతం పెరిగి 15.1 బిలియన్ డాలర్లుగా ఉంటే, లాభం 2.4 బిలియన్ డాలర్లుగా ఉన్నది. దీంతో తాజా జరిమానా సంస్థపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చన్న అంచనాలూ వినిపిస్తున్నాయి. మరోవైపు సంస్థ సారథి జూకర్‌బర్గ్‌పైనా జరిమానా వేయాలన్న అభిప్రాయాలు వినిపిస్తుండటం గమనార్హం. కేవలం సంస్థ ఆర్థిక వృద్ధిపైనే దృష్టి పెట్టి.. ఖాతాదారుల భద్రత, నీతి, స్వేచ్ఛలను జూకర్‌బర్గ్ గాలికొదిలేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.


www.prabhakarreddymatrimony.com



22 సంవత్సరాల అనుభవం అన్ని కులములు 1వ, 2వ, లేట్, India/Abroad
Email: prabhakarpinnama@gmail.com
P. Prabhakar Reddy, M.Com., L.B. Nagar, Hyderabad
Cell No. 9391198332 (W) 9059430595
Branch Office: దిల్‌సుఖ్‌నగర్, సెల్ నం: 63008 65815
www.bcmatrimony.in - 8919664670
రైతు బిడ్డలకు ఉచితంగా సంబంధాలు చూపబడును

**వరుడు కావలెను**

★రెడ్డి: 26Y/ 5'5"/ Fair MS-USA/ SWE-USA/ 90K 4Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 28Y/ 5'5"/ Fair MS-USA/ SWE-USA/100K 5Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 26Y/ 5'4"/ Fair/ MS-USA SWE-Hyd 80,000/- p/m 2Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 23Y/ 5'5"/ Fair/ B.Tech SWE-EMP 70,000/-P/m 5Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 26Y/ 5'5"/ Fair M.Tech Govt Emp 78,000/-p/m 1Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు: 26Y/ 5'5"/ Fair /B.Tech SWE-EMP 50,000/- P/m 2Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★ముదిరాజ్: 28Y/ 5'5"/ Fair/ B.Tech SWE-EMP 30,000/- PM 50 Lac's ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★గౌడ్: 27Y/ 5'4"/ Fair/Graduation Pvt Job 20,000/-PM 30 Lac's ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★పద్మశాలి: 26Y/ 5'5"/ Fair/ B.Tech SWE-EMP 40,000/- PM గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రజక: 26Y/ 5'4"/ Fair/ Inter Pvt Job 12,000/- PM/ గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★వడ్డెర: 27Y/ 5'5"/ Fair Graduation Pvt Job 15,000/- pm గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★SC-Mala Hindu: 28Y/ 5'4"/Fair Graduation Pvt Job 50,000/- PM ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★SC-Madiga:26Y/5'5"/Fair M.Com (Accountancy), Jr. Lecturer 40,000/- PM గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు రెండవ పెళ్ళి: 27Y/ 5'4"/ Fair/ B.Tech Pvt Job 28,000/- PM/ పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

**వివాహ పరిచయ వేదిక**
★కాపు, మున్నూరుకాపు, బలిజ, వెలమ వధూవరుల వివాహ పరిచయ వేదిక: 28-07-2019
9.30 AM to 2.00 PM. Uppal, Hyd.
Fee: 1500/-
7095596623, 9391198332

★రెడ్డి రెండవ పెళ్ళి: 27Y/ 5'5"/ Fair/ B.Tech SWE-EMP 50,000/- P/M 1Cr. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★గౌడ్ రెండవ పెళ్ళి: 29Y/ 5'3"/ Fair/ B.Tech SWE-EMP 1 Lac P/M గల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★Caste No Bar రెండవ పెళ్ళి: 34Y/ 5'4"/ Fair/ B.Tech SWE-EMP 90,000/-P/M గల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

SC-Mala, మాదిగ వధూవరుల పరిచయ వేదిక 28-07-2019 2:00 pm to 6:00 pm వరకు Uppal, Hyd. 9133908508, 9391198332. Fee: 900/-

**వధువు కావలెను**

★రెడ్డి: 28Y/ 5'10"/ Fair/ MS-USA/ SWE-USA/ 140K 10Cr's ఆస్తి గల వరుడుకు తగిన వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 27Y/ 5'9"/ Fair/ MS-USA/ SWE-USA/ 150K 15Cr's ఆస్తి గల వరుడుకు తగిన వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 26Y/ 5'7"/ Fair/ B.Tech AEE Govt Emp 75,000/-pm 3Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'8"/ Fair MBA Govt Group-II Officer 55,000/- pm 2Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు: 32Y/ 5'8"/ Fair/ MSc, LLM, Central Govt A.E Officer 80,000/- pm 3Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు: 26Y/5'8"/Fair/ M.E. IISE Asst Manager 12 Lac's p/a, 4Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★ముదిరాజ్: 31Y/ 5'10"/ Fair/ B.Tech MS-SWE-Hyd 23 Lac's p/a 7 Cr. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★గౌడ్: 28Y/ 5'10"/ Fair/ B.Tech SWE-EMP 8 Lac's p/a 2Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రజక: 29Y/5,8"/Fair/B.Tech/ SWE EMP 50,000/- P/m 2Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★వడ్డెర: 28Y/5,9"/Fair/ B.Tech SWE-EMP 60,000/- p/m 1Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★బలిజ: 28Y/ 5'9"/ Fair/ MBA Team Lead in Genpact 50,000/- PM 5Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★పద్మశాలి: 27Y/ 5'8"/ Fair M.Tech SWE-EMP 15 Lac's p/a 5Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★SC-Madiga Hindu: 31Y/ 5'8"/Fair MBBS-MD Anaesthesia Doctor 1 Lac' PM 5 Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'8"/ Fair/ Graduation Pvt Job 25,000/- P/M 2Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి క్రిస్టియన్: 29Y/ 5'9"/ Fair/ B.Tech SWE-EMP 70,000/- p/m 3Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్ళి: 35Y/ 6' / Fair/ B.Tech/ SWE-EMP/ 6 Lac's P/M 7Cr ఆస్తిగల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్ళి: 31Y/ 5'8"/ Fair/ MBA Business 1 Lac P/m 6Cr ఆస్తిగల పిల్లలు లేని వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

కాపు, మున్నూరుకాపు, బలిజ, వెలమ వధూవరుల వివాహ పరిచయ వేదిక: 28-07-19 9:30 am to 2:00 pm Uppal, Hyd. 7095596623, 9391198332 Fee: 1500/-

**శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో**



అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి.
H.O.:తార్నాక, షాప్ నెం.48, హుడా కాంప్లెక్స్,
Konala Bhagyalakshmi Reddy, M.A.
President: Telangana Marriage Links.
B.O.: Beside Santoshimaatha Temple, Backside RTC Bus Depot, Dilsukhnagar,
Whatsapp: 9866044439

**వధువు కావలెను**

★కాపు: 28Yrs, 5'11", BE, MS, SWE,USA, 100 KPA గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★మున్నూరుకాపు: 31Yrs, 5'7", MBA, B.Sc, SWE, 50,000/- PM, గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★పద్మశాలి: 31Yrs, 5'6", B.Tech, SWE, 12 LPA గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★గౌడ్స్: 31Yrs, 5'8", B.Tech, SWE, USA, 100 KPA, గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★ముదిరాజ్: 29Yrs, 5'9", B.Tech, IT, Manager, Papuwa Near by Australia, 15 LPA గల వరునికి తగిన వధువు కావలెను. 6301634833

★గంగపుత్ర: 28Yrs, 5'5", B.Tech, MS, Australia, 1.5 LPM గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★Naibrahmin: 33Yrs, 5'10", M.Sc, B.Ed, Govt Employee, 25,000 PM గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★మాల క్రిష్టియన్: 37Yrs, 6'2", MBA, Manager/CEO Own Business, USA, 20 LPM గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★హిందూ మాదిగ: 26Yrs, 5'9", B.Tech, SWE, USA, 100 KPA గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★మున్నూరు కాపు రెండవపెళ్ళి: 32 Yrs, 5'9", B.Tech, SWE, USA, 110 KPA, గల వరునికి తగిన వధువు కావలెను. 6301634833

**వరుడు కావలెను**

★వైశ్యా: 26Yrs, 5'4", MBA, Tax Consultant, 6LPA, 25 Crores Property గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★పద్మశాలి: 22Yrs, 5'2", MBA, Central Govt Employee 30,000/- PM వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★గౌడ్స్: 24Yrs, 5'3", B.Tech, SWE, 19,000 PM, వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★ముదిరాజ్: 29Yrs, 5'5", MBA, SWE, 40,000 PM, గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★యాదవ: 26Yrs, 5'0", Degree, Bank Employee, 25,000 PM వధువుకు తగిన వరుడు కావలెను. 6301634833

★విశ్వబ్రాహ్మణ: 29Yrs, 5'4", M.Pharmacy, SWE, 9.5 LPA వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★గంగపుత్ర: 26Yrs, 5'3", B.Tech, SWE, 6.8 LPA, వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★Naibrahmana: 25Yrs, 5'1", B.Tech, SWE, 35,000 PM వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★మాల హిందూ: 26Yrs, 5'2", B.Tech, SWE, 16,000 PM, వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★మాదిగ హిందూ: 28 Yrs, 5'1", M.Tech, SWE, 50,000 PM వధువుకు తగిన వరుడు కావలెను. 6301634833

**వెంకటేశ్వర మ్యారేజ్ లైన్స్**



మున్నూరు కాపు స్పెషల్
అన్ని కులములు 1వ, 2వ, లేట్ /India/Abroad
కొలిశెట్టి సోమయ్య నాయుడు
Head Office: అల్కాపురి, నాగోల్, హైదరాబాద్
9247523555/9666160907/040-48509994
Branch Office: RTC 'X' Road, Piller No.3
7093499919/8639065571/040-40032881

**వధువు కావలెను**

★ మున్నూరు కాపు :డాక్టర్: 30Y, 5'9", MBBS, MD, 40 Cr Property లక్ష రూపాయలు నెల జీతము గల అందమైన అబ్బాయికి తగిన అమ్మాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు : డాక్టర్: 29Y, 5'10", MBBS, Radiology, సెకండ్ ఇయర్ 25 కోట్లు ఆస్తి కలిగిన అందమైన వరునికి అందమైన వధువు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు : 33Y, 5'10", B.Tech, MS, USA, H1 B 15 కోట్ల ప్రాపర్టీ నెలకు 6,50,000/– జీతము కలిగిన అందమైన వరునికి అందమైన వధువు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు : 29Y, 5'11", B.Tech, MS, USA, H1B 5 కోట్ల ప్రాపర్టీ కలిగిన నెలకు 7 లక్షలు జీతము వున్న అందమైన వరునికి తగిన వధువు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు : 28Y, 5'11", B.Tech, S.B.I. మేనేజర్ నెలకు 80 జీతము కలిగిన మూడు కోట్ల ప్రాపర్టీ కలిగిన అందమైన వరునికి తగిన వధువు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు : 29Y, 5'10", B.Tech, A.E. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ తెలంగాణలో పని చేయుచున్న మంచి ఆస్తి పరుడు నెలకు 65000/- జీతము కలిగిన అందమైన వరునికి తగిన వధువు కావలెను. 7093499919.

★ మున్నూరు కాపు : 28Y, 5'7", B.Tech, MBA, SWE 5 లక్షలు నెల జీతము 5 కోట్ల ఆస్తి కలిగిన అందమైన వరునికి తగిన వధువు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు : 35Y, 5'11", B.Tech, IIT సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, వెల్ సెటిల్, నెలకు 1,25000 జీతము కలిగిన అందమైన వరునికి తగిన వధువు కావలెను. 7093499919.

★ మున్నూరు కాపు :డైవర్సు: 35Y, 5'11", B.Tech, MBA, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, నెలకు 1,20,000 జీతము కలిగిన లీగల్‌గా కోర్టు నుండి డైవర్సు తీసుకొన్న అందమైన వరునికి తగిన వధువు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు :డైవర్సు: 33Y, 5'9", MBA స్వంత వ్యాపారము నెలకు లక్ష రూపాయల సంపాదిస్తాడు. వ్యవసాయ భూమి ఉంది. 10 ఎకరాలు స్వంత ఇల్లు వుంది. ఉన్నత కుటుంబము గల అందమైన వరునికి తగిన వధువు కావలెను. 7093499919

**వరుడు కావలెను**

★ మున్నూరు కాపు :డాక్టర్: 26Y, 5'4", MBBS చేసి P.G. చేస్తున్న అందమైన రెండు కోట్లు ప్రాపర్టీ కలిగిన డాక్టర్ వధువుకు అందమైన డా|| వరుడు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు :డాక్టర్: 28Y, 5'3", MBBS పూర్తిచేసి గైనకాలజీ చదువుతున్న అందమైన వెల్ సెటిల్ డా|| వధువుకు అందమైన వరుడు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు : 25Y, 5'4", B.Tech, MS, USA, H1 B కలిగి నెలకు 6 లక్షల జీతము కలిగిన 3 కోట్ల ఆస్తి కలిగిన అందమైన వధువుకు USA లో వున్న అందమైన వరుడు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు : 27Y, 5'5", B.Tech, MS, USA, H1 B కలిగి నెలకు 5,50,000 జీతము కలిగిన అందమైన వధువుకు అమెరికాలో ఉద్యోగము చేయు అందమైన వరుడు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు : 25Y, 5'7", B.Tech, హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగము ప్రముఖ కంపెనీలో చేయు 10 లక్షల జీతము కలిగిన అందమైన వధువుకు హైదరాబాద్‌లో ఉద్యోగము చేయు అందమైన వరుడు కావలెను. 7093499919.

★ మున్నూరు కాపు : 26Y, 5'4", B.Tech, SBI బ్యాంక్‌లో క్యాషియర్ పని చేయుచున్న అందమైన యువతికి ప్రభుత్వ ఉద్యోగము కలిగిన అందమైన వరుడు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 30Y, 5'5", M.A. చదివిన కోటి రూపాయల ఆస్తి కలిగిన అందమైన యువతికి ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగము చేయుచున్న వరుడు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు : 32Y, 5'6", B.Tech హైదరాబాద్‌లో SWE ఉద్యోగము చేయుచున్న అందమైన వధువుకు తగిన అందమైన వరుడు కావలెను. 7093499919.

★ మున్నూరు కాపు: డైవర్సు: 34Y, 5'3", B.Sc., B.Ed చదివి ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా ఉద్యోగము చేయుచున్న అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: డైవర్సు: 30Y, 5'3", B.Tech, MS, USA, H1B కలిగిన అందమైన యువతికి అమెరికాలో ఉన్న అందమైన మొదటి సంబంధము వరుడు కావలెను (పెళ్ళి అయిన రెండో రోజు విడి పోయారు)7093499919.

## నేడే వన్డే ప్రపంచకప్ ఫైనల్

### హిట్టర్లతో ఇంగ్లండ్.. బౌలర్లతో న్యూజిలాండ్

### తుదిపోరుకు సిద్ధమైన ఇరుజట్లు

భారీ సెంచరీలు.. భీకర బౌలింగ్ ప్రదర్శనలు.
కళాత్మక కవర్ డ్రైవ్‌లు.. చూడచక్కని స్ట్రెయిట్ డ్రైవ్‌లు.
కండ్లు చెదిరే క్యాచ్‌లు.. అబ్బుర పరిచే రనౌట్‌లు.
గుండెను హత్తుకునే హ్యాట్రిక్‌లు.. ఒళ్లు గగుర్పొడిచే ఫీల్డింగ్ విన్యాసాలు.
ఒంటి చేత్తో మ్యాచ్‌ను గెలిపించిన వీరులు కొందరైతే..
సమిష్టి ప్రదర్శనతో ముందుకు సాగిన జట్లు మరికొన్ని..
ఇలా 45 రోజుల పాటు 47 మ్యాచ్‌ల్లో నమోదైన పరుగుల జడివానలో తడిసి ముద్దైన అభిమానులను మరింత అలరించేందుకు మెగా ఫైనల్ ముస్తాబైంది. నెలన్నరగా ప్రతీ ఒక్కరినీ ఉర్రూతలూగించిన వన్డే ప్రపంచకప్ తుది అంకానికి చేరింది. నాలుగేండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించే సమయం ఆసన్నమైంది. మరి కొద్ది గంటల్లో ప్రపంచకప్‌ను ముద్దాడే జట్టేదో తేలిపోనుంది.

# కింగ్ ఎవరో?




గత ప్రదర్శన ఎలా ఉందనే విషయాలు పక్కన పెట్టి చక్కటి ఆటతీరు కనబర్చడం ముఖ్యం. ఏ టోర్నీలోనైనా తుదిపోరుకు చేరడం అనేది పెద్దవిషయం. సానుకూలంగా ముందుకు నడవాలనుకుంటున్నాం
– కేన్ విలియమ్సన్, న్యూజిలాండ్ కెప్టెన్

నాలుగేండ్ల కష్టానికి ప్రతిఫలం దక్కే టైమ్ వచ్చింది. తుది సమరం కోసం జట్టు సభ్యులంతా ఉత్సుకతతో ఉన్నారు. ట్రోఫీని హత్తుకోవడం గురించి ఇప్పుడే ఆలోచించడం లేదు.
– మోర్గాన్, ఇంగ్లండ్ కెప్టెన్

### సండే బ్లాక్ బస్టర్

ఆదివారం ఇంగ్లండ్‌లో మూడు మెగా ఈవెంట్లు జరుగనున్నాయి. ఓ వైపు వన్డే ప్రపంచకప్ తుదిపోరు.. మరోవైపు వింబుల్డన్ పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌తో పాటు బ్రిటీష్ గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ రేసింగ్ జరుగనుంది. దీంతో సండే ట్రిపుల్ ధమాకాకు అభిమానులు రెడీ అయిపోయారు.

**లండన్:**

ఎన్ని కప్పులు సొంతం చేసుకున్నా.. మరెన్ని సిరీస్‌లు చేజిక్కించుకున్నా.. ప్రపంచకప్‌ను ముద్దాడటంలో ఉన్న మజానే వేరు. అందులో అది తొలిసారైతే ఆ అనుభూతి అనిర్వచనీయం. ఇలాంటి దశలోనే ఆదివారం ఐసీసీ 12వ ప్రపంచకప్ ఫైనల్‌కు ఇంగ్లండ్, న్యూజిలాండ్ రెడీ అయ్యాయి. టోర్నీ ఆరంభంలో వరుస విజయాలతో పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన న్యూజిలాండ్.. చివరి మూడు లీగ్ మ్యాచ్‌ల్లోనూ ఓడి నాకౌట్ చేరుతుందా అనే అనుమానాలు రేకెత్తించినా.. రన్‌రేట్ మెరుగ్గా ఉండటంతో చచ్చీచెడి సెమీస్ చేరింది. ఏడాది ముందు నుంచే మంచి కాక మీద కనిపించిన ఇంగ్లండ్ హాట్ ఫేవరెట్‌గా బరిలో దిగినా.. అనూహ్య పరాజయాలతో ఒకదశలో నాకౌట్ చేరడం కష్టమే అనిపించింది. అయితే చివరి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గడం ఆ జట్టుకు కలిసొచ్చి సెమీస్ చేరింది. అక్కడి వరకు ఒక లెక్క అక్కడి నుంచి మరో లెక్క అన్నట్లు సెమీఫైనల్లో రెండు జట్లు అదరగొట్టాయి. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన భారత్‌కు న్యూజిలాండ్ షాకిస్తే.. ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ ఆస్ట్రేలియాను ఇంగ్లండ్ ఇంటి దారి పట్టించి 27 ఏండ్ల తర్వాత తుది సమరానికి చేరింది. అకుంఠిత దీక్ష, అసమాన పట్టుదల ఉన్నా.. ఆవకాయంత అదృష్టం ఉండాలంటారు. మరి ఆ లక్కీ చాన్స్ ఎవరు కొట్టేస్తారో చూడాలి.

**జే జే జెజ్జెజె..**

బ్యాటింగే ప్రధానాయుధంగా ఇంగ్లండ్ తుదిపోరుకు చేరింది. బ్యాటింగ్‌లో 'జె'చతుష్టయం జానీ బెయిర్‌స్టో (496), జాసన్ రాయ్ (426), జో రూట్ (549), జోస్ బట్లర్ (253) పరుగులు వరద పారిస్తుంటే.. కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ (362), ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ (381) మెరుపులు మెరిపిస్తున్నారు. సొంత మైదానాలు, ఫ్లాట్ పిచ్‌లు, చిన్న బౌండ్రీలు ఇలా అనేక సానుకూలతల మధ్య బరిలో దిగిన ఇంగ్లండ్ అనుకున్నట్లే తుదిపోరుకు చేరింది. 1979, 1987, 1992 ప్రపంచకప్‌ల్లో ఫైనల్ చేరినా.. తుదిమెట్టుపై బోల్తా కొట్టిన ఇంగ్లండ్ ఈ సారి ఆ తప్పు జరగకూడదని కృతనిశ్చయంతో ఉంది. బౌలింగ్‌లో ఆర్చర్ (19), వుడ్ (17), వోక్స్ (13), రషీద్ (11) ఫర్వాలేదనిపిస్తున్నా.. ఇంగ్లండ్ గెలిచిన మ్యాచ్‌ల్లో ఎక్కువ శాతం బ్యాట్ పవర్‌తో వచ్చినవే. హిట్టర్లకు నెలవుగా మారిన ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను అడ్డుకోవడంపైనే ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. ఓపెనర్లు రాయ్, బెయిర్‌స్టో చూస్తుండగానే మ్యాచ్‌పై పట్టు సాధించడంలో సిద్ధ హస్తులు. మూడో నంబర్‌లో నిలకడకు మారుపేరైన జో రూట్ స్థిరంగా ఆడుతున్నాడు. ఆ తర్వాత మోర్గాన్, స్టోక్స్, బట్లర్, వోక్స్ భారీ స్కోర్లు చేయడానికే ఉన్నదన్నట్లు రెచ్చిపోతున్నారు. రెండో స్పిన్నర్ లోటు కనిపిస్తున్నా ఆదిల్ రషీద్ తన బాధ్యత సక్రమంగా నిర్వర్తిస్తున్నాడు. మొత్తంగా ఆతిథ్య జట్టు ఈ సారి కప్పు కొట్టి తమ అభిమానుల ఐదు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలని తహతహలాడుతున్నది.

### లీగ్ దశలో ఇంగ్లండ్‌దే పైచేయి

ఇంగ్లండ్ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై విజయంతోనే నాకౌట్‌కు చేరింది. ఈ నెల 3న జరిగిన పోరులో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 305 పరుగులు చేసింది. బెయిర్‌స్టో (106) సెంచరీతో చెలరేగగా.. రాయ్ (60), మోర్గాన్ (42) రాణించారు. అనంతరం లక్ష్య ఛేదనలో లాథమ్ (57) మినహా మిగతావారు పెద్దగా ఆకట్టుకోలేకపోవడంతో కివీస్ 186 పరుగులకే ఆలౌటైంది. విలియమ్సన్ (27) విఫలమయ్యాడు.

**సమిష్టితత్వమే మంత్రంగా..**

నాయకుడు ముందుండి నడిపిస్తే.. ఆ జట్టు పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పడానికి సరైన ఉదాహరణ న్యూజిలాండ్. గత ప్రపంచకప్‌లో మెకల్లమ్ ప్రదర్శనను మైమరిపిస్తూ.. టీమ్‌ను ఫైనల్‌కు చేర్చిన విలియమ్సన్.. ఆఖరి పోరాటంలోనూ అదే స్ఫూర్తితో చెలరేగిపోవాలని భావిస్తున్నాడు. ఈ టోర్నీలో ఇప్పటికే 91.33 సగటుతో 548 పరుగులు చేసిన విలియమ్సన్ జట్టులో ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో నిలకడ లోపించినా.. ఆల్‌రౌండర్ల నైపుణ్యం, బౌలర్ల పట్టుదలతో కేన్ జట్టును తుదిపోరుకు చేర్చాడు. టేలర్ (335) ఓ మోస్తరుగా రాణిస్తుంటే.. ఎన్నో ఆశలు పెట్టుకున్న గప్టిల్ (167) స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నాడు. ఆల్‌రౌండర్లు నీషమ్ (213), గ్రాండ్‌హోమ్ (174) అవసరమైనప్పుడు ఆదుకుంటున్నారు. బౌలింగ్ విభాగంలో బ్లాక్‌క్యాప్స్‌కు తిరుగులేదనే చెప్పాలి. ఫెర్గూసన్ (18), బౌల్ట్ (17), హెన్రీ (13), నీషమ్ (12) కీలక సమయాల్లో వికెట్లు తీసి జట్టును పోటీలో నిలుపుతూ వచ్చారు. సెమీస్‌లో భారత్‌పై చెలరేగిపోయిన శాంట్నర్‌ను తక్కువ అంచనా వేస్తే మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉంది. కీలక మ్యాచ్‌లో కెప్టెన్‌కు గప్టిల్, టేలర్ సహకారం తోడైతే.. కివీస్‌కు బ్యాటింగ్‌లో కొండంత బలం చేకూరినట్లే. ఫైనల్లో ఇంగ్లండే ఫేవరెట్‌గా బరిలో దిగుతున్నా.. పోరాట పటిమలో ఎవరికీ తీసిపోని బ్లాక్ క్యాప్స్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే అనేది విశ్లేషకుల మాట.

విశ్వసమరంలో భాగంగా జూన్ 16న పాకిస్థాన్‌పై భారత్ జయభేరి మోగించిన అనంతరం ఇంగ్లండ్ కెప్టెన్ మోర్గాన్ ఓ ప్రశ్నకు బదులిస్తూ.. 'భారత్ పటిష్టంగా ఉన్న మాట వాస్తవమే కానీ.. న్యూజిలాండ్‌ను తక్కువ అంచనా వేయకూడదు. ప్రశాంతంగా తన పని తాను చేసుకుంటూ వస్తున్న ఆ జట్టు అత్యంత ప్రమాదకారి'అని అన్నాడు. నెలరోజులు తిరగకముందే.. మోర్గాన్ అంచనా నిజమైంది. సెమీస్‌లో పటిష్ట భారత్‌ను మట్టికరిపించిన న్యూజిలాండ్ క్రికెట్ మక్కా లార్డ్స్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌తో అమీతుమీకి సిద్ధమైంది. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు.. ఆటకు ఓనమాలు నేర్పించి.. 44 ఏండ్లలో ఐదుసార్లు మెగాటోర్నీకి ఆతిథ్యమిచ్చినా.. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా కప్పును అక్కున చేర్చుకోలేకపోయిన ఇంగ్లండ్.. క్రితంసారి తుదిమెట్టుపై బోల్తా కొట్టిన న్యూజిలాండ్.. రెండు జట్లూ ఈసారి ట్రోఫీని ఒడిసి పట్టాలనే ఉద్దేశంతో పావులు కదుపుతున్నాయి.

**7** — గత 11 ప్రపంచకప్‌ల్లో మొదట బ్యాటింగ్ చేసిన జట్లు ఏడుసార్లు విజయం సాధించాయి. గత రెండు మెగాటోర్నీల్లో మాత్రం ఛేజింగ్ చేసిన జట్లే గెలిచాయి. ఇటీవల ఇంగ్లండ్ న్యూజిలాండ్ తలపడిన 9 మ్యాచ్‌ల్లో ఏడింట ఇంగ్లండ్ నెగ్గితే.. రెండింట కివీస్ విజయం సాధించింది.

**1** — మరొక్క పరుగు చేస్తే ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా.. శ్రీలంక మాజీ సారథి మహేళ జయవర్ధనే (548; 2007లో)ను అధిగమించి విలియమ్సన్ (548) అగ్రస్థానానికి చేరుతాడు. రెండు జట్లలో ఎవరు గెలిచినా వారికి ఇదే తొలి ప్రపంచకప్. గతంలో ఇంగ్లండ్ మూడుసార్లు (1979, 1987, 1992ల్లో) ఫైనల్ చేరినా.. రన్నరప్‌తోనే సరిపెట్టుకుంది. న్యూజిలాండ్ క్రితంసారి (2015లో) ఆసీస్ చేతిలో ఓడింది.

**తుది జట్లు (అంచనా)**

**ఇంగ్లండ్:** రాయ్, బెయిర్‌స్టో, రూట్, మోర్గాన్ (కెప్టెన్), స్టోక్స్, బట్లర్, వోక్స్, ప్లంకెట్, ఆర్చర్, రషీద్, వుడ్.

**న్యూజిలాండ్:** గప్టిల్, నికోల్స్, విలియమ్సన్ (కెప్టెన్), టేలర్, లాథమ్, నీషమ్, గ్రాండ్‌హోమ్, శాంట్నర్, హెన్రీ, బౌల్ట్, ఫెర్గూసన్.

### ఫైనల్ చేరాయిలా..

**ఇంగ్లండ్**

1. దక్షిణాఫ్రికాపై 104 పరుగులతో గెలుపు
2. పాకిస్థాన్ చేతిలో 14 పరుగులతో ఓటమి
3. బంగ్లాదేశ్‌పై 106 రన్స్‌తో జయభేరి
4. వెస్టిండీస్‌పై 8 వికెట్లతో గెలుపు
5. ఆఫ్ఘనిస్థాన్‌పై 150 పరుగులతో విజయం
6. శ్రీలంక చేతిలో 20 పరుగులతో ఓటమి
7. ఆస్ట్రేలియా చేతిలో 64 రన్స్‌తో పరాజయం
8. భారత్‌పై 31 పరుగులతో విజయం
9. న్యూజిలాండ్‌పై 119 రన్స్‌తో గెలుపు
10. సెమీస్‌లో ఆస్ట్రేలియాపై 8 వికెట్లతో విజయం

**న్యూజిలాండ్**

1. శ్రీలంకపై 10 వికెట్లతో జయభేరి
2. బంగ్లాదేశ్‌పై 2 వికెట్లతో గెలుపు
3. ఆఫ్ఘనిస్థాన్‌పై 7 వికెట్లతో విజయం
4. భారత్‌తో మ్యాచ్ రద్దు
5. దక్షిణాఫ్రికాపై 4 వికెట్లతో గెలుపు
6. వెస్టిండీస్‌పై 5 రన్స్‌తో విజయం
7. పాకిస్థాన్‌పై 6 వికెట్లతో గెలుపు
8. ఆస్ట్రేలియా చేతిలో 86 పరుగులతో ఓటమి
9. ఇంగ్లండ్ చేతిలో 119 పరుగులతో పరాజయం
10. సెమీస్‌లో భారత్‌పై 18 రన్స్‌తో గెలుపు

**పిచ్, వాతావరణం**

స్వల్పంగా పచ్చికతో కూడిన పిచ్ నుంచి పేసర్లు లబ్ధి పొందే అవకాశాలు ఉన్నాయి. మ్యాచ్‌కు వర్షం ముప్పు లేదు.



## వరల్డ్ సెవన్‌దే విజయం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** గ్రామీణ క్రీడ కబడ్డీలో ఉన్న మజా ఏంటో మరోమారు తెలిసింది. అభిమానులను మునివేళ్లపై నిలబెడుతూ ప్రొ కబడ్డీ లీగ్(పీకేఎల్)కు సన్నాహకంగా స్థానిక గచ్చిబౌలీ స్టేడియం వేదికగా శనివారం వరల్డ్ సెవన్, భారత్ సెవన్ జట్ల మధ్య పోరు నువ్వానేనా అన్నట్లు సాగింది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో వరల్డ్ సెవన్ 33-32తో భారత్‌పై విజయం సాధించింది. తొలి అర్ధభాగంలో మనోళ్లు ఆధిపత్యం చెలాయిస్తే..కీలకమైన ద్వితీయార్ధంలో వరల్డ్ జట్టు పుంజుకుని పోటీలోకి వచ్చింది. భారత్ తరపున స్ట్రైకర్ పవన్ షెరావత్ సూపర్ 10తో అదరగొట్టగా, వరల్డ్ టీమ్‌లో జాంగ్‌కున్‌లీ, మహ్మద్ నబీభక్ష్ సత్తాచాటారు. హైదరాబాద్ వేదికగా ఈనెల 20న పీకేఎల్ ఏడో సీజన్ మొదలవుతుంది.



# హాప్..హాప్..హాలెప్

### తొలి వింబుల్డన్ టైటిల్ దక్కించుకున్న రొమేనియా భామ

### ఫైనల్‌లో సెరెనాపై సునాయాస విజయం

**వింబుల్డన్ వేదికగా రొమేనియా భామ సిమోనా హలెప్ గర్జించింది. మహిళల సింగిల్స్ ఫైనల్లో తిరుగులేని ఆటతో మాజీ చాంపియన్ సెరెనా విలియమ్స్‌ను మట్టికరిపించి.. టైటిల్‌ను తొలిసారి ముద్దాడి పరవశించిపోయింది. ఈ ఘనత సాధించిన తొలి రొమేనియన్ మహిళగా చరిత్ర సృష్టించింది. మార్గరెట్ కోర్ట్ రికార్డును సమం చేయాలనుకున్న సెరెనా కలను నీరు గార్చింది.**

**లండన్:** అద్భుతం.. అమోఘం.. అనన్య సామాన్యం.. వింబుల్డన్ మహిళల సింగిల్స్ ఫైనల్‌లో సిమోనా హలెప్ ఆటను చూసిన ప్రతీఒక్కరూ అన్న మాటలు ఇవి. అంతలా రెచ్చిపోయి ఆడిన రొమేనియా భామ హలెప్.. ఏడుసార్లు వింబుల్డన్ చాంపియన్ సెరెనా విలియమ్స్‌ను శనివారం జరిగిన తుదిపోరులో కేవలం 56 నిమిషాల్లోనే మట్టికరిపించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. తొలిసారి వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ ట్రోఫీని ముద్దాడి... కొత్త చాంపియన్‌గా అవతరించడంతో పాటు.. ఈ ఘనత సాధించిన మొదటి రొమేనియన్ మహిళగా చరిత్ర సృష్టించింది. 6-2, 6-2తేడాతో సెరెనాను వరుససెట్లలో ఎవరూ ఊహించని రీతిలో హలెప్ ఓడించింది. మ్యాచ్ ప్రారంభం నుంచే ఆధిపత్యం ప్రదర్శించిన హలెప్ తొలిసెట్‌లో ఓ దశలో 4-0తో నిలిచి చివరకు 6-2 తేడాతో కైవసం చేసుకుంది. అదే దూకుడుతో రెండోసెట్‌ను సైతం 6-2తో దక్కించుకొని జయకేతనం ఎగురవేసింది.

**హలెప్ 3, సెరెనా 26:** హలెప్ దూకుడైన ఆటతీరుతో ఖంగుతిన్న సెరెనా విలియమ్స్ మ్యాచ్ మొత్తం మీద 26 తప్పిదాలు చేసింది. హలెప్ 3సార్లు మాత్రమే తడబడింది. టోర్నీలో ఇంతవరకు 45ఏస్‌లు కొట్టిన అమెరికా స్టార్‌ను ఈ మ్యాచ్‌లో రెండింటికే పరిమితం చేసి హలెప్ ఒత్తిడిలోకి నెట్టింది. ఆమె సర్వీస్‌ను ఒక్కసారి కూడా సెరెనా బ్రేక్ చేయలేకపోయింది.

**చెదిరిన సెరెనా కల:** ఈ టైటిల్ గెలిచి... టెన్నిస్ దిగ్గజం మార్గరెట్ కోర్ట్ పేరిట ఉన్న వ్యక్తిగత గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల(24) రికార్డును సమం చేయాలన్న సెరెనా(23) కల ఈ ఓటమితో నీరుగారింది. గతేడాది ఫైనల్లో ఏంజెలిక్ కెర్బర్ చేతిలో కూడా ఆమె పరాజయం పాలైంది. 2017 ఆస్ట్రేలియన్ ఓపెనే అమెరికా స్టార్ సెరెనా సాధించిన చివరి గ్రాండ్‌స్లామ్ టైటిల్.



**ప్రైజ్‌మనీ**

| విజేత | రన్నరప్ |
|---|---|
| రూ.20కోట్ల25లక్షలు | రూ.10కోట్ల 8లక్షలు |

**నేటి ఫైనల్: ఫెదరర్ X జొకోవిచ్**
సా. 6.30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో..

నమస్తే తెలంగాణ
# జిందగీ
ఆదివారం 14 జూలై 2019 WWW. NTNEWS.COM /nt.zindagi



‘అదృష్టాన్ని కాకుండా ప్రతిభను నమ్ముకొని సినీరంగంలోకి అడుగుపెట్టాను. అర్థవంతమైన పాత్రల్ని ఎంచుకుంటూ నాకంటూ ప్రత్యేకతను సంపాదించుకోవాలన్నదే లక్ష్యం’ అని అంటున్నది మలయాళీ సుందరి **నివేథా థామస్**. ‘జెంటిల్‌మన్’తో తెలుగు చిత్రసీమలో మొదలైన ఆమె ప్రయాణం విజయవంతంగా కొనసాగుతున్నది. ఎలాంటి పాత్రలోనైనా పరిపూర్ణత ప్రదర్శించడం ఆమె ప్రత్యేకతగా చెబుతారు. ఇటీవలే ఆమె ‘బ్రోచేవారెవరురా’ చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. తన సినీ ప్రయాణం గురించి ఈ నివేథా ‘నమస్తే తెలంగాణ’తో పంచుకున్న అనుభవాలివి..

# చీరకట్టులోనే గ్లామర్ ఉంటుంది

**తెలుగు సినిమా ప్రయాణం ఎలా సాగుతుంది?**
ఒకేరకమైన సినిమాలు చేయడం నాకు నచ్చదు. రొటీన్‌కు భిన్నంగా కథ, పాత్రలో వైవిధ్యత కనిపించాలని కోరుకుంటాను. నా ఆలోచనలకు అనుగుణంగా తెలుగులో తొలి సినిమా ‘జెంటిల్‌మన్’ నుంచి తాజా చిత్రం ‘బ్రోచేవారెవరురా’ వరకు ఒకదానితో మరొకటి సంబంధం లేని కథాంశాల్లో నటించే అవకాశం దొరికింది. భవిష్యత్తులో కొత్తదనాన్ని నమ్మే సినిమాలు చేస్తాను.

**‘జై లవకుశ’ తర్వాత దాదాపు ఏడాదిన్నర పాటు సినిమాలకు దూరమయ్యారు? ఎందుకలా?**
ఆర్కిటెక్చర్ చివరి ఏడాదిలో ఉండటంతో చదువుపై సీరియస్‌గా దృష్టిసారించాలనే ఆలోచనలతో సినిమాలకు విరామం తీసుకున్నాను. చదువు, సినిమాలు రెండు ఇష్టమే. సినిమాలతో మంచి పేరు వచ్చింది కదా అని చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. చదువు కారణంగా మధ్యలో సినిమాలు విరామం తీసుకుంటే మళ్లీ అవకాశాలు వస్తాయో రావో అనే భయం లేదు. అదృష్టాన్ని కాకుండా ప్రతిభను నమ్ముకొని ఇండస్ట్రీలోకి వచ్చాను. అందుకే ఎలాంటి సంశయాలు పెట్టుకోకుండా ఆర్కిటెక్చర్ పూర్తిచేశాను.

**నటనకే పరిమితం అవుతారా? ఇతర విభాగాలపై దృష్టిసారించే ఆలోచన ఉందా?**
దర్శకత్వం వహించాలనే కోరిక ఉంది. ఆ కల ఎప్పుడు నెరవేరుతుందో చెప్పలేను. అయితే నటనలో అనుభవంతో ఉంది కదా దర్శకురాలిగా మారను. స్వీయ ప్రతిభతోనే దర్శకురాలిగా పేరుతెచ్చుకోవాలనే మెళుకువల్ని నేర్చుకుంటున్నాను.

**సినిమాల కోసం కథలు రాస్తుంటారా?**
చాలా కథలు ఉన్నాయి. అయితే సినిమా స్క్రిప్ట్ శైలిలో ఇప్పటివరకు ఏదీ రాయలేదు. ఎలా రాయాలో ముందుముందు నేర్చుకోవాలి.

**చదువు, సినిమాలు రెండింటికి ఎలా టైమ్ కేటాయించారు?**
సినిమాల కారణంగా అటెండెన్స్ చాలా తక్కువగా ఉండేది. కొన్నిసార్లు రోజుల తరబడి క్లాస్‌లకు వెళ్లే అవకాశం దొరికేది కాదు. స్కూల్ నుంచి నేరుగా షూటింగ్‌లకు వెళ్లిన సందర్భాలున్నాయి. క్లాస్‌మేట్స్ నోట్స్ తీసుకొని మిస్సయిన పాఠాలు నేర్చుకునేదాన్ని.

**స్కూల్, కాలేజ్ డేస్‌లో బాగా అల్లరి చేసేవారా?**
సైలెంట్‌గా కనిపిస్తాను కానీ నేనూ అల్లరి అమ్మాయినే. నా అల్లరి వేరే టైప్‌లో ఉండేది. ఓ సారి విహారయాత్రకు వెళ్తున్నప్పుడు క్లాస్‌మేట్స్ అందరికి భోజనాలు వడ్డించే బాధ్యత నాపై పడింది. అందరికి ఖాళీ బాక్స్‌లు ఇచ్చి ఏడిపించాను. చాలా చిలిపి పనులు చేశాను.

**గ్లామర్‌పాత్రలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారా?**
గ్లామర్ అనే పదానికి ప్రస్తుతం అర్థం మారిపోయింది. దానినో తప్పుడు పదంగా చూస్తున్నారు. స్కిన్‌షో, బికినీలలో కనిపిస్తేనే గ్లామరస్ ఉంటారని అనుకోవడం సరికాదు. నా దృష్టిలో చీరకట్టులో గ్లామర్ ఉంది. నిండైన వస్త్రధారణతో అందంగా కనిపించవచ్చని నమ్ముతాను. అలాంటి పాత్రలు మాత్రమే చేస్తాను.

**కాలేజీలో మిమ్మల్ని సెలెబ్రిటీగా చూస్తుంటారా?**
నేనో స్టార్‌ను, సెలబ్రిటీనని ఎప్పుడూ భావించుకోను. కాలేజ్‌లో అడుగుపెట్టగానే స్టూడెంట్‌లా మారిపోయేదాణ్ణి. సినిమా ప్రపంచాన్ని మర్చిపోయి స్నేహితులతో సరదాగా కలిసి తిరుగుతుండేదాణ్ణి. స్నేహితులు పక్కన ఉండగా ఇతరులు నన్ను గుర్తుపట్టి ఆటోగ్రాఫ్, ఫొటోగ్రాఫ్‌లు అడిగితే మాత్రం ఫ్రెండ్స్ అసూయగా ఫీలయ్యేవారు.



**మలయాళీ నాయికలు ఎక్కువగా అభినయానికి ప్రాధాన్యమున్న పాత్రలు చేస్తుంటారనే అభిప్రాయం ఇండస్ట్రీలో ఉంది. దీనిపై మీరేమంటారు?**
నేను మలయాళీ అయినా పుట్టింది మాత్రం చెన్నైలోనే. ఇండస్ట్రీలో అందరి అభిరుచులు, ప్రయాణాలు ఒకేలా ఉండవు. ఇక్కడ ఎవరి ఒపినీయన్ వారిది. ప్రత్యేకంగా మలయాళీ కథానాయికలే అభినయానికి ఆస్కారమున్న సినిమాలు చేస్తున్నారని, ఇతర భాషలవారు చేయలేననడం సరికాదు. ప్రతి ఇండస్ట్రీలో అభినయప్రతిమ కలిగిన నాయికలు ఉన్నారు. దర్శకనిర్మాతలు మంచి కథలు ఎంచుకున్నప్పుడే వారిలోని నటన వెలుగులోకొస్తుంది.

**మీరు నటించిన సినిమాల్ని అమ్మానాన్నలకు చూపిస్తుంటారా?**
నేను నటించిన ప్రతి సినిమాను తొలి రోజు కుటుంబంతో కలిసి చూడడం ఆనవాయితీగా మారింది. నా సినిమాలకు పెద్ద క్రిటిక్ మా తమ్ముడే. నేను బాగా నటించకపోయినా చెబుతుంటాడు. నా దగ్గరకు వచ్చిన ప్రతి కథను అమ్మానాన్నలకు వినిపిస్తుంటాను. వారి అభిప్రాయాల్ని తెలుసుకుంటాను. అయితే అంతిమ నిర్ణయం మాత్రం నేను తీసుకుంటాను.

**సినిమాలు కాకుండా మీరు ఎక్కువగా ఇష్టపడేవి?**
సినిమాలే సర్వస్వం కాదు. అంతకుమించి ఇష్టమైనవి చాలా ఉన్నాయి. సినీ పరిశ్రమలోనే నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. నటనపై దృష్టిసారిస్తూనే కెమెరావర్క్, దర్శకత్వ పనితీరు గురించి తెలుసుకుంటుంటాను. వీటి వల్ల ఓ సినిమా కోసం వందలాది మంది సాంకేతిక నిపుణులు పడే కష్టం ఏమిటో వారి దృక్కోణం నుంచి తెలుసుకోవచ్చు.

**చిన్నతనంలోనే కమల్‌హాసన్, మోహన్‌లాల్ వంటి గొప్ప నటులతో సినిమా చేశారు. వారి నుంచి ఏం నేర్చుకున్నారు?**
కమల్‌హాసన్ గొప్ప నటుడు. ఆయన కలిసి నటించే అవకాశం వస్తే కాదనే వారు ఉండరు. సినిమాలే కాకుండా ప్రాపంచిక విషయాలపై ఆయనకు అపరిమితమైన పరిజ్ఞానం ఉంది. పాపనాశంలో ప్రపంచ సినిమాల గురించి ఆయన నుంచి నేర్చుకున్నాను. కమల్‌హాసన్, మోహన్‌లాల్, జయరామ్‌తో పనిచేయడం నా నటనలో పరిణితికి ఉపకరించింది.

**హైదరాబాద్‌లో అనుబంధం ఎలా ఉంది?**
హైదరాబాద్ సొంతూరిగా మారిపోయింది. ఇక్కడే ఇల్లు కొనుక్కొని స్థిరపడాలని అనుకుంటున్నాను.

**పేరు, డబ్బులలో మీరు దేనికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు?**
సినిమా అనేది డబ్బుతో ముడిపడిన వ్యాపారం. కమర్షియల్ సక్సెస్‌తో పాటు ప్రశంసలు రెండు అవసరమే. సినిమా కోసం నటీనటులు పడిన కష్టానికి ప్రశంసలే ఎక్కువ ఆనందాన్నిస్తాయి. కమర్షియల్ సక్సెస్‌లు మరిన్ని మంచి సినిమాలు చేయడానికి ప్రోత్సాహాన్నిస్తాయి.

**డ్రీమ్‌రోల్స్ ఉన్నాయా?**
అలాంటివేమీ లేవు. మనం ఊహించనవేవీ నిజజీవితంలో చాలా వరకు జరగవు. అందుకే సినిమాల పరంగా ఎలాంటి ప్లాన్స్ వేసుకోలేదు. బ్రోచేవారెవరురా, నిన్నుకోరి లాంటి సినిమాలు చేస్తానని కలలో కూడా ఊహించలేదు.

**ఇప్పటివరకు మీరు పనిచేసిన హీరోల్లో గురించి చెప్పాలంటే?**
ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్, నాని ఇలా ప్రతి ఒక్కరూ అపారమైన ప్రతిభను కలిగిన నటులు. నాని, శ్రీవిష్ణు రూపంలో బాధ, సంతోషం ఏదైనా పంచుకునే మంచి మిత్రులను తెలుగు ఇండస్ట్రీ ఇచ్చింది.

... నరేష్ నెల్కి

సీఎం ప్రవీణ్‌కుమార్

# తెలంగాణ యాస నేర్చుకున్నా!

అల్లరి మాటలతో ఉరకలెత్తే అందమైన నవ్వుల జలపాతం **నభా నటేష్**. ఈ కన్నడ కస్తూరి ప్రతి పలుకులో చలాకీతనం ఉట్టిపడుతుంటుంది. ‘నన్ను దోచుకుందువటే’, ‘అదుగో’ చిత్రాలతో ఈ సొగసరి కుర్రకారు హృదయాల్ని దోచుకుంది. అరంగేట్రం చేసిన అనతికాలంలోనే దక్షిణాదిలో చక్కటి అవకాశాలతో దూసుకుపోతున్నది. రామ్ సరసన నభా నటేష్ కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం ‘ఇస్మార్ట్ శంకర్’ ఈ నెల 18న ప్రేక్షకులముందుకురానుంది. ఈ సందర్భంగా ఆమె పంచుకున్న ముచ్చట్లివి.



**టీజర్‌లో ‘వరంగల్ కాలేజీల పోరగాళ్లను..’ అంటూ హీరో రామ్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు. సినిమాలో మీ పాత్ర చిత్రణ ఒక్కొక్కరిని హడలెత్తించినట్లు కనిపిస్తున్నది?**
ఈ సినిమాలో నేను చాందిని అనే సివిల్ ఇంజినీర్ పాత్రను పోషించాను. నా పక్కన పనిచేసే వాళ్లందరూ మగవాళ్లే కాబట్టి వారిని డామినేట్ చేస్తూ ఉంటాను. చాందినికి చలాకీతనంతో పాటు ధైర్యమూ ఎక్కువే. హీరో రామ్‌తో కూడా ఢీ అంటే ఢీ అనేలా వ్యవహరిస్తుంటాను. అదెందుకనేది సినిమా చూస్తే తెలుస్తుంది.

**తెలంగాణ యాసను బాగా ప్రాక్టీస్ చేసినట్లున్నారు?**
డబ్బింగ్ నేను చెప్పలేదు కానీ నా పాత్ర కోసం తెలంగాణ డైలాగ్స్‌ను బాగా ఒంటపట్టించుకున్నాను. కథ చెప్పిన తర్వాత నా పాత్రకు సంబంధించిన డైలాగ్ వెర్షన్ తీసుకొని నెలరోజుల పాటు ప్రాక్టీస్ చేశాను. ప్రతి పదానికి అర్థం తెలుసుకున్నాను. తెలంగాణ యాసలో ఎలా మాట్లాడాలో బాగా తెలుసుకున్నాను. అయితే సంభాషణల వ్యక్తీకరణలో మరికొంత పరిపూర్ణత వస్తే డబ్బింగ్ చెప్పేదాన్ని.

**ఈ సినిమా నిర్మాతల్లో ఛార్మి ఒకరు. ఆమెతో షూటింగ్ అనుభవాలు..?**
కథానాయికగా ఛార్మికి సుదీర్ఘ అనుభవం ఉంది కాబట్టి నిర్మాతగా బాధ్యతల్ని సమర్థవంతంగా నిర్వహించింది. షూటింగ్ జరుగుతున్నప్పుడు ఎలాంటి సందేహాలున్నా నిర్మొహమాటంగా ఆమెతో చర్చించేదాన్ని. మహిళలు నిర్మాతలుగా ఉండడం వల్ల కథానాయికలకు కొంత స్వేచ్ఛ ఉంటుంది.

**ప్రతి సినిమాలో హుషారైన అమ్మాయి పాత్రల్ని పోషిస్తున్నారు. బయట కూడా మీరు అలాగే ఉంటారని తెలిసింది?**
‘నన్ను దోచుకుందువటే’ చిత్రంలో చలాకీ అమ్మాయిగా కనిపించాను. ‘ఇస్మార్ట్ శంకర్’లో నా పాత్ర అందుకు భిన్నంగా ఉంటుంది. ఇది కొంచెం మాస్ టైప్. నిజ జీవితంలో కూడా నేను ఎప్పుడూ హుషారుగా ఉంటాను. కాలేజీ రోజుల్లో బాగా అల్లరి చేసేదాన్ని. దాంతో కాలేజీ వాళ్లు ఇంటికి ఫోన్ చేసి కంప్లైంట్ చేస్తారేమోనని భయపడేదాన్ని (నవ్వుతూ).

**పూరి జగన్నాథ్ వంటి సీనియర్ దర్శకుడితో కలిసి పనిచేయడం ఎలాంటి అనుభూతినిచ్చింది?**
పూరిగారు సెట్స్‌లో చాలా కూల్‌గా ఉంటారు. పర్‌ఫార్మెన్స్ గురించి ఎప్పుడూ ఒత్తిడి చేయరు. ‘నీకు నచ్చినట్లుగా యాక్ట్ చేయి. అవసరంలేనిని ఎడిటింగ్‌లో తీసివేద్దాం’ అని చెప్పేవారాయన. దాంతో ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రతి సీన్‌లో సహజంగా అభినయించగలిగాను.

**శంకర్‌తో మీ ఫైట్ ఎలా ఉంటుంది?**
సినిమాలో మా ఇద్దరి పాత్రలు డామినేటింగ్‌గా సాగుతాయి. ప్రేమ-ద్వేషం చుట్టూ తిరిగే బంధం మాది. చివరకు మా ఇద్దరి ప్రయాణం ఏ గమ్యానికి చేరుకుందనేది ఆసక్తిగా ఉంటుంది. రామ్ శంకర్ పాత్రలో పరకాయం ప్రవేశం చేశారు. సెట్స్‌లో కూడా ఆయన తెలంగాణ యాసలోనే మాట్లాడేవారు. అంతగా తన పాత్రను ప్రేమించారు.

**సినిమాలో రొమాన్స్ మోతాదుకు మించి ఉన్నట్లనిపిస్తున్నది?**
అలాంటిదేమి లేదు. పాటల్లో ఏవో కొన్ని సన్నివేశాల్లో తప్ప సినిమాలో క్యూట్ రొమాన్స్ ఉంటుంది. ఎక్కడా హద్దులు దాటినట్లు కనిపించదు.

**తెలుగులో ప్రయాణం ఎలా సాగుతున్నది. భవిష్యత్తు ప్రణాళికలు?**
తెలుగులో మంచి అవకాశాలొస్తున్నాయి. ‘ఇస్మార్ట్ శంకర్’ నా మూడో సినిమా. ప్రస్తుతం రవితేజతో కలిసి ‘డిస్కోరాజా’ చిత్రంలో నటిస్తున్నాను. మరికొన్ని పెద్ద చిత్రాల్లో నాయికగా అడిగారు. అన్ని కన్‌ఫర్మ్ అయ్యాక వివరాల్ని వెల్లడిస్తాను. తమిళంలో కూడా ఓ సినిమాకు అంగీకరించాను. అరంగేట్రం చేసిన అనతికాలంలోనే చక్కటి అవకాశాలు వరించడం ఆనందంగా ఉంది. కమర్షియల్ చిత్రాలతో పాటు నటనాపరంగా సవాలుతో కూడుకున్న పాత్రల్లో నటించాలని ఉంది.

... కళాధర్ రావు

# మేకప్‌తో ఆత్మస్థైర్యం!



అందంగా ఉండాలని కోరుకోని వారుండరు. అందాన్ని రెట్టింపు చేసేందుకు ప్రయత్నించని వారూ ఉండరు. అయితే ఆత్మస్థైర్యం పెరిగేందుకు మేకప్‌ను సాధనంగా చేసుకోవచ్చంటున్నారు న్యూయార్క్‌కు చెందిన గాయని లేడీ గాగా. ఇటీవల ఆమె సామాజిక మాధ్యమాల్లో చేసిన ఓ పోస్ట్‌ను అనేక మంది షేర్ చేస్తున్నారు.

న్యూయార్క్‌కు చెందిన లేడీ గాగా ఓ వైపు గాయనిగా మంచి పేరు తెచ్చుకున్నది. మరోవైపు మోడల్‌గానూ ప్రత్యేక ముద్రను వేసుకుంటున్నది. ఇటీవల తన ఆత్మస్థైర్యాన్ని, తన అందానికి రహస్యాన్ని ట్విట్టర్ ద్వారా వెల్లడించారు లేడీ గాగా. ‘నా చిన్నప్పుడు అమ్మ అద్దం ముందు నిల్చుని మేకప్ వేసుకునేది. ఆ సమయంలో అమ్మలో ఆత్మస్థైర్యం రెట్టింపయ్యేది. దానికి కారణం మేకప్ అని నేను గమనించాను. నేనెప్పుడూ అందం గురించి పట్టించుకోకపోయేదాన్ని. కానీ ఒక రోజు అద్దం ఎదుట నిలబడి నేనిలాగే ఎందుకుండాలి. నాకిష్టమైనట్లుగా ఎందుకు ఉండకూడదని అనుకున్నాను. మేకప్‌ను ఆశ్రయించి కొత్తగా కనిపించాను. ప్రతి ఒక్క స్త్రీ మేకప్‌తో తన అందాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవచ్చు. నా అందానికి, ఆత్మస్థైర్యానికి రహస్యం మేకప్’ అని లేడీ గాగా ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. అయితే చాలా మంది తనను విమర్శించారని, అయినప్పటికీ తానెప్పుడూ తన ప్రయత్నాన్ని విరమించలేదని ఆమె పేర్కొంటున్నారు. మేకప్ ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని సామాజిక మాధ్యమాల్లో చేసిన ఆమె పోస్టు ప్రస్తుతం వైరల్ అవుతున్నది.

# మేలిమి ఛాయ కోసం!



- బాదంపప్పును నానబెట్టి, పొట్టుతో సహా పేస్ట్ చేయాలి. టీ స్పూన్ బాదంపప్పు పేస్టులో ఆరు చుక్కల నిమ్మరసం కలిపి ముఖానికి అప్లై చేయాలి.
- ఇరవై నిమిషాల తర్వాత శుభ్రపరుచుకోవాలి. ప్రతి మూడు రోజులకోసారి ఇలా రెండు వారాల పాటు చేస్తే చర్మం కాంతివంతంగా, మృదువుగా అవుతుంది.
- అరటిపండు గుజ్జులో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి ముఖానికి ప్యాక్ చేసుకోవాలి.
- ఇరవై నిమిషాల తర్వాత శుభ్రపరుచుకోవాలి.
- నాలుగు టేబుల్ స్పూన్ల కాఫీ గింజలను పొడిచేసి, అందులో ఎనిమిది టేబుల్ స్పూన్ల బాదంపాలు కలిపి పేస్ట్ చేయాలి.
- దీంట్లో టీ స్పూన్ తేనె కలిపి ముఖానికి రాయాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రపరుచుకోవాలి. దీని వల్ల చర్మం మెరుస్తుంది.
- కప్పు బార్లీ గింజలను పొడిచేసి, నీళ్లు కలిపి ఉడికించాలి. చల్లారిన తర్వాత ఈ మిశ్రమంలో అర టీ స్పూన్ నిమ్మరసం కలిపి ముఖానికి రాసుకోవాలి.



నమస్తే తెలంగాణ
సింగిడి
[ కరీంనగర్ ]
ఆదివారం 14 జూలై 2019



# పావు లీటర్ నీళ్లు రూ. 2వేలు!

**పావు లీటర్ నీళ్లకు అంత డిమాండా!? అని ఆశ్చర్యపోకండి. ఇంకో విషయం తెలుసా? అవి ఓ అందమైన అమ్మాయి స్నానం చేసిన నీళ్లు! వినడానికి వింతగానే ఉన్నా.. ఇది నమ్మలేని నిజం. ఇంతకూ ఆ అందాల సుందరి ఎవరంటే..?**

బ్రిటన్‌కు చెందిన 19 యేండ్ల ఇన్‌స్టాగ్రామ్ స్టార్ బెల్లె డెల్ఫినె.. సోషల్ మీడియాలో మంచి పాపులారిటీ సంపాదించుకున్నది. కారణం ఆమె ప్రతిరోజూ అప్‌లోడ్ చేసే ఫొటోలు, వీడియోలే. తన అందమైన ఫొటోలు, వీడియోలకు దాదాపు 30 లక్షల మంది ఫాలోవర్లను కూడా సొంతం చేసుకున్నది డెల్ఫినె. అయితే ప్రస్తుతం బెల్లె డెల్ఫినె స్నానం చేసే నీళ్లకు భారీ డిమాండ్ ఏర్పడింది. ఇందుకోసం ఆమె రోజంతా స్నానం చేయాల్సి వస్తుంది. ఆమె స్నానం చేసిన బాటిల్ నీళ్ల ధర 30 డాలర్లు (సుమారు రూ.2000). 'గేమర్ గర్ల్ బాత్వాటర్' అనే పేరుతో తాను స్నానం చేసిన నీటిని విక్రయిస్తున్నది. ఆ నీళ్లకు ఎందుకంత డిమాండ్ అంటే.. బెల్లె స్నానం చేసేప్పుడు నీటిలో కొన్ని రకాల ఫ్లూయిడ్లు కలుపుతుంది. అవి సువాసన వెదజల్లడమే కాకుండా, ఆమె శరీర వాసనలు వాటితో కలుస్తాయని చెబుతున్నది బెల్లె. అయితే ఈ వ్యాపారం తాను కావాలని ప్రారంభించలేదని, సరదాగా మొదలుపెడితే.. అభిమానులు నిజమనుకొని వాటిని కొంటున్నారని అంటున్నది. 'ప్రస్తుతం 500 బాటిళ్లను అమ్మాను. పెండింగ్‌లో ఉన్న ఆర్డర్లు పూర్తి చేయడానికి మరి కొన్ని సార్లు స్నానం చేయాల్సి ఉంది. కానీ, ఇక స్నానం చేసే ఓపిక లేదు. అందుకే, కొద్ది రోజులు అమ్మకాలను ఆపేశాను. అయినా కూడా ఆర్డర్లు వస్తూనే ఉన్నాయి' అంటున్నది బెల్లె.



పెండ్లి చేసుకోకుండా స్త్రీ, పురుషులు కలిసి ఉండడాన్ని మన సమాజం అంగీకరించదు. అయినా ఎన్నో అడ్డంకులు, ఎన్నో అనుమానాలు, మరెన్నో అవమానాలు.. ఎదుర్కొని ఓ నూతన ఒరవడికి నాంది పలికారు ఈ జంట. అసభ్యపోకడలకు కేరాఫ్‌గా ఉన్న సహజీవనానికి నిజమైన అర్థాన్నిచ్చి.. సమాజం చూపును తమవైపు తిప్పుకున్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ.. స్నేహితులుగా మారి, జీవితాంతం స్నేహితులుగానే ఉండిపోవాలని నిర్ణయించుకున్న ఆదర్శ జంట పరిచయం ఇది.

# రైతు కోసం

# కొత్త బంధం!

**సహజీవనం** అనగానే చాలామందికి ఏవేవో ఆలోచనలు వస్తుంటాయి. మన దేశానికీ పరిచయమైన ఈ సంస్కృతి పట్ల ఎన్నో భిన్నాభిప్రాయాలున్నాయి. కారణం.. పెండ్లికాని యువతీ యువకులు కలిసి ఉండడమే. అయితే రెండు భిన్న ప్రాంతాలు, వేర్వేరు ప్రదేశాలకు చెందిన వీరిద్దరూ సహజీవనానికి కొత్త అర్థాన్ని ఇచ్చారు. వారే కేరళకు చెందిన ఇలియాస్, మహారాష్ట్రకు చెందిన షమికా మోన్. సేంద్రియ వ్యవసాయంతో రైతులను రాజులుగా చూడాలనేది వీరిద్దరి లక్ష్యం. ఆ లక్ష్యమే వీరిద్దరిని కలిపింది. ఒకరినొకరు అర్థం చేసుకొని, జీవితాంతం కలిసుండే మంచి స్నేహితులుగా మార్చింది.

కేరళకు చెందిన కేపీ ఇలియాస్, మహారాష్ట్రకు చెందిన షమికా మోన్ దేశంలో ఒక వ్యవసాయ విప్లవాన్ని నిశ్శబ్దంగా నడిపిస్తున్నారు. అనుభవజ్ఞులైన రైతులకు మార్గనిర్దేశం చేయడమే కాకుండా, సేంద్రీయ వ్యవసాయాన్ని కొనసాగించడానికి యువతలో ఆసక్తిని పెంచుతున్నారు. కేరళలోని కోజికోడ్ జిల్లాలోని చెరువన్నూర్ పట్టణానికి చెందిన ఇలియాస్‌ది నిరుపేద కుటుంబం. ఏడుగురు సంతానంలో ఇలియాస్ ఒకరు. కేవలం 5 సెంట్ల భూమిలో వ్యవసాయం కలిసిరాక, కుటుంబాన్ని పోషించడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డాడు ఇలియాస్ తండ్రి. దీంతో తండ్రితోపాటు కుటుంబ భారాన్ని మోశాడు ఇలియాస్. చిన్నప్పటి నుంచే పెయింటింగ్ పనులకు వెళ్లాడు. మొక్కల నర్సరీల్లో పనిచేశాడు. కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూనే చదువు కొనసాగించాడు ఇలియాస్. నర్సరీల్లో పనిచేసేటప్పుడే సేంద్రియ వ్యవసాయంపై ఇష్టం పెంచుకున్నాడు. ఈ క్రమంలో కేరళ రాష్ట్రంలోని సేంద్రియ రైతులకు ఫోరమ్‌గా పనిచేస్తున్న ప్రభుత్వేతర సంస్థ అయిన 'కేరళ జైవ కర్షక సమితి' (కెజెకెఎస్)తో కలిసి పనిచేయడం ప్రారంభించాడు. అలా 2002 నుంచి సేంద్రియ వ్యవసాయంపై అనేక కార్యక్రమాలు, వర్క్‌షాపులకు హాజరయ్యేవాడు ఇలియాస్. దేశవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయంపై జరుగుతున్న పరిశోధనలను తెలుసుకున్నాడు.

### ఆదర్శవంతమైన బంధం!

షమికా, ఇలియాస్‌ది ప్రేమతో కూడిన స్నేహపూర్వక బంధం. అందుకోసమే వీరిద్దరూ జీవితాంతం పెండ్లి చేసుకోవద్దని నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు ఇద్దరి తరపు తల్లిదండ్రులు కూడా అంగీకారం తెలిపారు. మొదట్లో వీరిద్దరి బంధంపై స్థానికంగా అనుమానాలు వ్యక్తమైనా.. వీరి ఆదర్శ ప్రయాణం చూసి.. ఎంతోమంది మెచ్చుకుంటున్నారు. రైతుల కోసం ఆహర్నిశలు పడుతున్న శ్రమకు అభినందనలు తెలుపుతున్నారు. తమను అర్థం చేసుకొని, ప్రోత్సహిస్తున్న బంధువులు, స్నేహితులకు ధన్యవాదాలు చెబుతున్నారీ జంట.



ఈ క్రమంలో కొంత భూమిని కౌలుకు తీసుకొని సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయడం ప్రారంభించాడు. సేంద్రియ వ్యవసాయం చేస్తున్న చాలామంది యువకులను కలుసుకొని, కొత్త విషయాలు తెలుసుకున్నాడు. ఈ సమయంలో పర్యావరణ పరిరక్షణ, సుస్థిరతకు తోడ్పాటునందిస్తున్న 'తానాల్' అనే సంస్థతో కలిసి పనిచేశాడు. ఇలా అతని స్నేహితులు, బంధువులు కూడా సేంద్రియ వ్యవసాయంపై మొగ్గు చూపేలా కృషి చేశాడు ఇలియాస్. అతని పట్టుదల చూసి కొందరు స్నేహితులు తమ భూమిని వ్యవసాయం చేయమని అతనికి ఇచ్చారు.

### షమికాతో పరిచయం..

ఒకవైపు సేంద్రియ వ్యవసాయం చేస్తూనే దేశ వ్యాప్తంగా జరిగే వర్క్‌షాపులకు హాజరయ్యేవాడు ఇలియాస్. ఓ సందర్భంలో ఓ సమస్యపై షమికా ఫోన్ చేస్తే మాట్లాడాడు ఇలియాస్. ఇలా మొదలైన వీరి పరిచయం స్నేహంగా మారింది. ఓ జాతీయ వర్క్‌షాపులో తొలిసారిగా కలుసుకున్నారు షమికా, ఇలియాస్. షమిక చాలా భిన్నమైన నేపథ్యం నుంచి వచ్చింది. పారిశ్రామిక మైక్రోబయాలజీలో గ్రాడ్యుయేషన్, జీవవైవిధ్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసింది. దేశంలోని అతిపెద్ద సేంద్రియ రైతుల నెట్‌వర్క్ అయిన 'ఆర్గానిక్ ఫార్మింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' తో కలిసి పని చేస్తూ.. రైతులకు అండగా నిలిచేది షమికా. కరువులు, రైతు ఆత్మహత్యలపై డాక్యుమెంటరీలు తీస్తూ.. సేంద్రియ వ్యవసాయంతో వచ్చే లాభాలను రైతులకు వివరించేంది షమికా. 'కరువులు, రైతు ఆత్మహత్యలు – పరిష్కారాలు' అనే అంశంపై పీహెచ్‌డీ చేసింది. ఆ తర్వాత ఇలియాస్‌తో పరిచయం ఆమెలో అనూహ్యమైన మార్పులు తీసుకొచ్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ కలిసి పూర్తిస్థాయిలో రైతుల కోసం పనిచేసేందుకు కలిసి బతుకుతున్నారు.

### రైతుల సేంద్రియ దుకాణం

2018లో ఇలియాస్, షమికా రైతుల కోసం ఇరింజలకుడలో ఓ సేంద్రియ ఉత్పత్తుల దుకాణాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, కర్ణాటక, తమిళనాడుకు చెందిన రైతు సేంద్రియ ఉత్పత్తులను విక్రయిస్తారు. ఆయా ఉత్పత్తులపై రైతుల పేర్లు, గ్రామం, పరిచయం, వివరాలన్నీ ఉంటాయి. ప్రజలు తమ ఉత్పత్తుల కోసం రైతులను నేరుగా సంప్రదించవచ్చు. ఈ దుకాణం ద్వారా, ఈ రైతులు బియ్యం, కాయధాన్యాలు, ఆవాలు, జీలకర్ర, వివిధ రకాల తృణ ధాన్యాలు అందుబాటు ధరల్లో లభ్యమవుతాయి.

### వృత్తిపరమైన హోదాల్లో..

రైతు సంక్షేమం, అభివృద్ధిపట్ల ఎంతో నిబద్ధతతో ఇలియాస్, షమికా పనిచేస్తున్నారు. తన టీనేజ్‌లో కేజీకేఎస్ సంచికలతో సేంద్రియ వ్యవసాయం నేర్చుకున్న ఇలియాస్.. ఇప్పుడు కేజీకేఎస్ సంయుక్త కార్యదర్శులలో ఒకరు. 'ఆర్గానిక్ ఫార్మింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా'కు షమికా డైరెక్టర్‌గా పనిచేస్తున్నది. వృత్తిపరంగా ఇద్దరూ చాలా బిజీగానే ఉన్నప్పటికీ ఎవరో ఒకరు ఇటు వ్యవసాయం, అటు దుకాణాన్ని చూసుకుంటారు. వీరిద్దరి ఆదర్శవంతమైన అడుగుతో ఎంతో మంది యువకులు ప్రేరేపితులవుతున్నారు. సేంద్రియ వ్యవసాయంపై అడుగులు వేస్తూ.. ఆర్గానిక్ ఫార్మింగ్ నెట్‌వర్క్‌లతో అనుసంధానం అవుతున్నారు. ఈ ఏడాది మేలో దక్షిణ కొరియాలోని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఆర్గానిక్ అగ్రికల్చర్ మూవ్మెంట్ (ఐఫోమ్) ఆసియా ప్రదానం చేసిన 'ఆర్గానిక్ మెడల్ ఆఫ్ ఆనర్'ను కేజేకేఎస్ గెలుచుకున్నది. వీరిద్దరూ కలిసి దేశవ్యాప్తంగా ఎక్కువమంది సేంద్రియ వ్యవసాయం చేసేలా ప్రోత్సహిస్తున్నారు.

- దప్పు రవి



# నటిస్తూ జీవిస్తా!

**జీవితం ప్రవహించే నదిలాంటిది. నదిలో నీళ్లు లేకపోతే గాంభీరత్వం కోల్పోతుంది. కానీ కళ మనిషిలోని రక్తం వంటిది. బతికున్నన్నాళ్లు నిరంతరం ప్రవహిస్తూనే ఉంటుంది. కాలం కరిగినా కళ సజీవంగానే ఉంటుంది. నది ఎండినా మనలోని జీవనది పరుగులు పెడుతూనే ఉంటుంది. నిత్యం ఉనికిని చాటుతూనే ఉంటుంది. ఊహతెలియని వయసులోనే స్టేజీపై జీవించిన ఈమె.. తన కళను సమాధి చేయాలనుకోలేదు. తన ఆశలు, ఆశయాల్ని అన్నీ పక్కన పెట్టి 'ఒక్క చాన్స్' అంటూ ముందుకొచ్చింది. 'గుండమ్మకథ' సీరియల్‌లో గీతగా తెలుగు ఆడపడుచుల మనసు దోచుకుంది.**

ఊహ తెలియని వయసులో స్టేజీపై కళను కౌగిలించుకున్న పసిపాప ఇప్పుడు గీతగా పేరు తెచ్చుకుంది. తన సహజ నటనతో సీరియల్ ప్రేక్షకుల మనసు దోచేస్తున్నది. గీతగా మనకు కనిపించే ఆమె అసలు పేరు పూజా మూర్తి. తండ్రి పేరు శ్రీనివాస్ మూర్తి, తల్లి కళావతి. వీరిది బెంగళూరు. తండ్రి కాంట్రాక్టర్ కాగా, తల్లి ఎక్స్‌పోర్ట్ కంపెనీ మేనేజర్. పూజామూర్తి బీకాం చేసింది. అందరిలాగే 'ఒక్క ఛాన్స్' అంటూ అవకాశాల కోసం ఆమె ప్రయత్నించింది. తన సహజ నటనతో 'జీ తెలుగు'లో గుండమ్మ కథ సీరియల్‌లో గీతగా అందరికీ సుపరిచితమైంది. మన పక్కింటి అమ్మాయి లాగే కనిపిస్తూ, పంచ్ డైలాగ్‌లతో అలరిస్తూ బుల్లితెరపై తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించుకున్నది పూజా మూర్తి.

### బాల్యం నుంచే..

పూజామూర్తికి బాల్యం నుంచే నటన అంటే ఆసక్తి. ఆమె ఎల్‌కేజీ వయసులో చదువుతున్నప్పుడు పాఠశాల వార్షికోత్సవంలో స్టేజీపై నాటక ప్రదర్శన ఇచ్చింది. అక్కడ నటనకు పడిన బీజం ఆమెను బుల్లితెర మీద వెలుగు వెలిగించింది. పూజా మూర్తి ఎల్‌కేజీలో అద్భుతంగా నటించడంతో ఆ తర్వాత ఆమెను అనేక అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కన్నడలో 'రైలు జీవి' సీరియల్‌లో నటించింది. చిన్నతనంలోనే భయపడకుండా కెమెరా ముందు అద్భుతంగా నటించింది పూజామూర్తి. ఆమె ప్రతిభను గుర్తించిన అనేక మంది బుల్లితెర దర్శకులు ఎన్నో సీరియళ్లలో అవకాశాలు ఇచ్చారు. కానీ చదువుపై శ్రద్ధ చూపుతుందో లేదోనని తల్లిదండ్రులు పూజ నటనకు పుల్‌స్టాప్ పెట్టేశారు.

### చదువుపై ఆసక్తి పెంచేందుకు..

ఏడోతరగతిలో ఉండగా ఆమె తల్లిదండ్రులు పూజ చదువుపైనే పూర్తిగా ధ్యాస పెట్టారు. పూజను డాక్టర్‌గా చూడాలనేది వారి కల. అందుకుగాను బాగా చదవాలని ప్రోత్సహించారు. కానీ పూజకు కళలంటే ప్రాణం. భరతనాట్యమంటే చాలా ఇష్టం. ఆ ఇష్టంతోనే భరతనాట్యం నేర్చుకుంది. అంతేకాకుండా ఆమె చదువుకు మరేమీ అడ్డు రాకూడదని తల్లిదండ్రులు ఆమెను సీరియళ్లు, సినిమాలు చూడనిచ్చే వారు కాదు. డాక్టర్ అయ్యి పేద ప్రజలకు సేవ చేయాలని తరచూ ఆమెతో చెబుతూ ఉండేవారు. ఈ క్రమంలోనే సంగీతంపై కూడా ఆసక్తి కలిగింది పూజకు. తల్లిదండ్రుల ఆలోచనలు బాగానే ఉన్నప్పటికీ తన ఇష్టానికే ప్రాధాన్యమివ్వాలని పూజ నిర్ణయించుకుంది. ప్రజలకు సేవ చేయాలంటే డాక్టర్ మాత్రమే కావాల్సిన అవసరం లేదని, మంచి మనసుంటే చాలని ఆమె నిరూపించాలనుకుంది. డిగ్రీలో బీకాం తీసుకుని ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యింది. ఆ తర్వాత మంచి కంపెనీలో ఉద్యోగం చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లింది.

### కలలో కూడా ఊహించలేదు!

డిగ్రీ పూర్తయిన అనంతరం పూజ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఐదంకెల జీతానికి ఉద్యోగంలో చేరింది. కానీ బాల్యంలో నటించిన జ్ఞాపకాలు మాత్రం ఆమెను వీడలేదు. తనలోని ప్రతిభను బాల్యంతోనే ఆపేద్దామనుకోలేదు. మళ్లీ ప్రయత్నాలు మొదలు పెట్టింది. కొల్లార్‌లో అమ్మమ్మ వాళ్లు ఉండడంతో ఆమెకు తెలుగు మాట్లాడడం బాగానే వచ్చేది. ఈ కారణంగా తెలుగు బుల్లితెరపైనా తన ప్రతిభను కనబర్చుకునేందుకు ఓ అవకాశం వచ్చింది. కొన్ని కారణాలతో కన్నడలో గుండమ్మ కథకు ఎంపికకాలేదు. పట్టు వదలకుండా తెలుగులో గుండమ్మకథ ఆడిషన్స్‌లో నటనతో మెప్పించి సీరియల్‌లో గీత పాత్రకు ఎంపికైంది. మరో నాలుగు తెలుగు సీరియళ్లలో గెస్ట్ అప్పియరెన్స్‌గా మెరిసింది.

- పడమటింటి రవికుమార్



### నాకు నేనే గురువు!

కన్నడ సీరియళ్లలో డబ్బింగ్ ఉండదు. తెలుగులో నటించాలంటే మళ్లీ డబ్బింగ్ చెప్పాలి. ఈ కారణంగా నేను తెలుగులో నటించడానికి కాస్త వెనకడుగు వేశా. కానీ నాకు నటన బాల్యం నుంచే పరిచయం. మొదటిసారి తెలుగులో బాగానే నటించా. తెలుగు మనుషుల ప్రేమ, ఆప్యాయతల మధ్య ఉన్న కాస్త భయం కూడా తొలిగిపోయింది. నటించడానికి ఏ గురువు అవసరం లేదు. నటించడం కాదు జీవిస్తేనే ప్రేక్షకులకు గుర్తుండిపోతాం. నాకు నేనే గురువు. నేను నటించిన సీరియళ్లు ప్రసారమైన వెంటనే ఒకటికి పదిసార్లు చూస్తాను. నటనలో దొర్లే తప్పుల్ని ఏ రోజుకారోజు సరిదిద్దుకుంటూ ఉంటాను. సీనియర్ నటుల నుంచి రోజూ ఏదో ఒకటి కొత్తగా నేర్చుకుంటూనే ఉంటాను. నన్ను ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక ధన్యవాదాలు. నా తండ్రి ఆలోచనలకు అనుగుణంగా వీలు దొరికినప్పుడల్లా ఫుట్‌పాత్‌పై నిద్రించే వారికి ఆహారపొట్లాలు అందిస్తున్నా. ప్రతి యేటా నా పుట్టిన రోజున ఒక అనాథాశ్రమంలో కొందరికి కడుపు నిండా భోజనం పెట్టడం నాకు ఆనందాన్ని కలిగిస్తున్నది.

- పూజామూర్తి, సీరియల్ నటి



# నీటితో అద్భుతాలు!

**నిత్యం ఉపయోగించే నీటితో అద్భుతాలు సృష్టిస్తున్నాడు జర్మన్ ఫొటో గ్రాఫర్. నీటి చుక్కలనే ఫొటోలు తీస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. అతని ప్రతిభకు ఇవికొన్ని మచ్చుతునకలు.**

జర్మనీకి చెందిన ఈ ఫొటోగ్రాఫర్ పేరు మార్కస్ రూజెల్స్. నీటి బిందువులతో ప్రత్యేక ఫొటోలు తీస్తూ.. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. నీటి చుక్కలు, నీరు ఎగిరే విధానం, నీటి కదలికలతో అద్భుతమైన ఫొటోలు సృష్టిస్తున్నాడు. ఇందుకోసం అల్ట్రాఫాస్ట్ కెమెరాల్ని ఉపయోగిస్తున్నాడు మార్కస్. మామూలుగా మన కళ్లతో చూస్తే అలాంటి దృశ్యాలు కనిపించవు. మార్కస్ తీసే ఫొటోలు ఎంతో కాంతివంతంగా, అసాధారణంగా ఉంటాయి. అవి గ్రాఫిక్సా? నిజమా? అనిపిస్తాయి. రకరకాల రంగుల నీటిని వాడుతూ... అద్భుతాలు ఆవిష్కరిస్తున్నాడు. మొదట్లో ఈ ఫొటోలు గ్రాఫిక్స్ అనే ప్రచారం జరిగినా.. అంతర్జాతీయ స్థాయిల్లో జరిగిన వివిధ పరీక్షల్లో తనను తాను నిరూపించుకున్నాడు మార్కస్. ఆ తర్వాత అతని అమోఘమైన ప్రతిభ విశ్వవ్యాప్తం అయింది. దీంతో ఈ వాటర్ ఫొటోలను కొనుగోలు చేసేందుకు భారీగానే ఖర్చుపెడుతున్నారు ఔత్సాహికులు.





## సుడోకు

డైలీ సుడోకు 90 సమాధానం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 8 | 9 | 2 | 3 | 7 | 4 | 5 | 6 |
| 4 | 5 | 2 | 6 | 8 | 1 | 9 | 7 | 3 |
| 6 | 3 | 7 | 9 | 5 | 4 | 8 | 2 | 1 |
| 2 | 7 | 8 | 5 | 9 | 6 | 3 | 1 | 4 |
| 9 | 1 | 3 | 7 | 4 | 2 | 5 | 6 | 8 |
| 5 | 6 | 4 | 3 | 1 | 8 | 2 | 9 | 7 |
| 3 | 2 | 1 | 4 | 6 | 5 | 7 | 8 | 9 |
| 7 | 4 | 6 | 8 | 2 | 9 | 1 | 3 | 5 |
| 8 | 9 | 5 | 1 | 7 | 3 | 6 | 4 | 2 |

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

డైలీ సుడోకు -91

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 7 | | | 2 | 3 | | 9 | | |
| | | | | | | | | |
| | | 9 | | 7 | | 4 | 8 | 3 |
| 3 | | | | | | 1 | 9 | 8 |
| | 9 | | | | | | 4 | |
| 8 | 5 | 7 | | | | | | 2 |
| 1 | 4 | 3 | | 8 | | 7 | | |
| | | | | | | | | |
| | | 8 | | 1 | 2 | | | 4 |

## ట్వీట్

**సౌందర్య రజినీకాంత్**
@soundaryaarajni



**ఎనిమిదేండ్ల క్రితం నాన్న సింగపూర్‌లో వైద్య చికిత్స చేయించుకొని చెన్నైకి తిరిగి వచ్చిన రోజు మేం ఎప్పటికీ మర్చిపోలేం. నిజంగా నాన్నకు దేవుడి ఆశీర్వాదాలు, ప్రజల దీవెనలు ఉన్నాయనిపిస్తున్నది. నా తండ్రి కోసం, మా కుటుంబం కోసం ప్రార్థనలు చేసిన మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.**



సౌందర్యను ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న వారి సంఖ్య

28,92,604

## కామన్‌మ్యాన్ వాయిస్

మూసలోంచి లేచి మీసం మెలేస్తున్నట్టేనా? పసిడి వనంలోకి వెళ్తున్నట్టేనా? కొత్త కథకులు ఉబికి వస్తున్నట్టేనా? తెలుగు సినిమాలో మార్పు వస్తున్నట్టేనా?

– Subhash Rauthu

కేటీఆర్ ట్విట్టర్‌కే పరిమితం అయ్యారు: డీకే అరుణ
అదేమోగానీ అక్కయ్యా.. మీరు మాత్రం మేకప్ కిట్‌కే పరిమితం అయ్యారని మేము అన్నామా?

– సతీష్ పొన్నాల

ఒకప్పుడు జాతీయ అవార్డులన్నీ మలయాళీ సినిమాలకే వస్తుండే. ఆ స్థానం మనకు అసాధ్యం కాదనిపిస్తున్నది. భవిష్యత్ తెలంగాణ సినిమాదే.

– Reraja Regunta

## వైరల్ వీడియో




**ఇది వానాకాలం. ఈ సీజన్‌లో పిల్లలు ఎలా ఉండాలనుకుంటారు? ఎలా ఉంటారు? పేరెంట్స్ ఏమంటారు? చూడండి.**

KIDS In Monsoon – Types of Kids
Total views : 19,90,066+
Published on Jul 12, 2019

## చుక్కలు కలిపి రంగులు వేయండి



## పదాలు కలుపండి!

1. పశువుల మేత?
2. ఇనుప రాడ్‌ను ఇలా కూడా అంటారు?
3. టాయిలెట్‌ను తెలుగులో మరుగు.. అని అంటారు
4. గణితంలో ఈ లెక్కలు చాలా ముఖ్యం?
5. ఈ పేరుతో హిమాచల్ ప్రదేశ్‌లో ఒక పట్టణం ఉంది?
6. ..గ్యాంగ్ దొంగలు బాగా పాపులర్?




## దారి కనుక్కోండి



## చిక్కు ప్రశ్న



ఆకాశాన్ని ఆ చివరి నుంచి ఈ చివరి వరకు కప్పి వేసే ముచ్చటైన ఆయుధం ఏది?

## జవాబులు

పదాలు కలుపండి : 1. గడ్డి 2. కడ్డి 3. దొడ్డి 4. వడ్డి 5. బడ్డి 6. చెడ్డి
బ్లడ్ రిలేషన్స్ : 1. వదిన 2. పెదనాన్న 3. మామ 4. వదిన 5. మరదలు
చిక్కుప్రశ్న : ఇంద్ర ధనుస్సు
జతపరుచండి : 1.C, 2.A, 3.E, 4.B, 5.D
పజిల్ : 16, 8, 2, 24, 3


III.

నమస్తే తెలంగాణ
# అల్లరి
[ కరీంనగర్ ]
ఆదివారం 14 జూలై 2019


## జత పరుచండి

1. ఎయిర్‌టెల్
2. బిఎస్ఎన్ఎల్
3. ఐడియా
4. టాటా డొకొమో
5. వొడాఫోన్

A. దీపికా పడుకొనే
B. రామ్ చరణ్
C. సాషా చత్రి
D. జూ జూ
E. భావన మఖీజా

airtel 1 | BSNL Connecting India 2 | !dea 3 | TATA DOCOMO 4 | vodafone 5

నెట్‌వర్క్ యాడ్‌లో నటించిన సెలబ్రిటీలను కనిపెట్టండి




# యంగెస్ట్ డ్రమ్మర్ జయంత్

**రకరకాల కళల్లో ప్రావీణ్యం చాలామందే సంపాదిస్తారు. కానీ, కొందరు మాత్రమే తమ సత్తా చాటుతూ చరిత్ర పుటల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంటారు. సరిగ్గా ఈ కోవకు చెందిన వాడే డ్రమ్మర్ జయంత్ చల్లా. ప్రపంచంలోనే అతి చిన్న వయసులో సంగీతంలో పట్టు సాధించాడు. అంతేకాదు 15 ఏండ్లకే 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డు'ను సొంతం చేసుకున్నాడు. హైదరాబాద్‌కు చెందిన ఈ కళాకారుడు సంగీత ప్రపంచంలో కళాకారుల ప్రశంసలు అందుకుంటూ ముందుకు సాగుతున్నాడు. అటు చదువుతో పాటు ఇటు సంగీతంలోనూ తనదైన శైలితో దూసుకుపోతున్న డ్రమ్మర్ జయంత్ గురించిన విశేషాలు..**



**సంగీత** ప్రియులను మంత్రముగ్ధుల్ని చేసే వాటిలో రాక్, పాప్, జాజ్ వంటి సంగీత శైలిలున్నాయి. డ్రమ్స్ మ్యూజిక్ కూడా ఈ జాబితాలోనిదే . అటువంటి అరుదైన సంగీత రంగంలోకి 6 ఏండ్ల వయసులోనే అడుగు పెట్టాడు జయంత్ చల్లా. రెండేండ్ల ప్రాయం నుంచే సంగీతంపై ఆసక్తి కనబరిచాడు. అంతేకాదు పలురకాల శబ్దాలను గుర్తించ డంలో నేర్పరి. తమ చుట్టుపక్కల ఎవరైనా కార్ స్టార్ట్ చేస్తే చాలు కారు ఇంజిన్ శబ్దాన్ని బట్టి ఎవరి కారో గుర్తించగలడు. ఇంట్లో ఆటలతో పాటు కూని రాగాలు తీస్తుంటాడు. జయంత్ వాళ్ల తాతయ్య కృష్ణారావు కామర్స్ ప్రొఫెసర్. ఆయనకు సంగీతంలో ప్రావీణ్యం ఉంది. దీంతో అప్పుడప్పుడు ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం రేడియో స్టేషన్ ద్వారా పలు కచేరీలు నిర్వహించేవారు. నానమ్మ జయభారతి, తాతయ్య కృష్ణారావులు, జయంత్ తల్లిదండ్రులు తన అభిరుచిని గుర్తించారు. 6 ఏండ్లకే ప్రముఖ సంగీత కళాకారుల దగ్గర ఓనమాలు దిద్దడం మొదలు పెట్టాడు. అలా ఈ రంగంలోకి అరంగేట్రం చేశాడు.

### క్లాసికల్ -వెస్టన్ మ్యూజిక్‌లపై పట్టు..

ప్రముఖ సంగీత కళాకారులు ఇళయరాజ బృందంలో ఒకరైన నాగరాజన్ నాయుడు దగ్గర డ్రమ్స్ నేర్చుకున్నాడు. ఆ తర్వాత తబలా వాయిద్యకారుడు మోహన్ వద్ద తబలా, మృదంగం కళాకారుడు టి నారాయణ కుమార్ దగ్గర మృదంగం నేర్చుకున్నాడు. హిందుస్తానీ, కర్ణాటక వంటి క్లాసికల్ మ్యూజిక్స్‌తోపాటు వెస్టన్ మ్యూజిక్‌పై పట్టు సాధించాడు. ఎలక్ట్రో ట్రాక్స్‌కు డ్రమ్మింగ్ చేయడం ఈ రంగంలో అనుభవం ఉన్నవారికే సాధ్యమవుతుంది. అటువంటిది అనతి కాలంలోనే పలురకాల సంగీతంపై ప్రావీణ్యాన్ని సంపాదించాడు. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రో ట్రాక్స్‌కు డ్రమ్మింగ్ చేసే ఆర్టిస్ట్‌లో స్విట్జర్లాండ్‌కు చెందిన డ్రమ్మర్ జొజొ మేయర్ ఒకరు. ఆయన రెండేండ్ల నుంచి శిక్షణ మొదలు పెట్టినా 18 యేండ్లకు డ్రమ్మింగ్‌పై పట్టు సాధించాడు. అలాంటిది జయంత్ మాత్రం 15 ఏండ్లకే డ్రమ్మింగ్ మెళకువలు తెలుసుకొని ప్రొఫెషనల్ డ్రమ్మర్‌గా మారాడు. వీటితోపాటు భారతదేశ సంప్రదాయ సంగీతాన్ని, విదేశీ పాశ్చాత్య సంగీతంతో మేళవించి సరికొత్త మ్యూజిక్‌ను రూపొందిస్తున్నాడు జయంత్. క్లాసికల్ రిథమ్ కొనక్కోల్ నేర్చుకున్నాడు. ఆసక్తి ఉన్న రంగం కావడంతో జయంత్ 9 ఏండ్లకు తనదైన శైలిలో మ్యూజిక్ కంపోజ్ చేయడం మొదలు పెట్టాడు. ముంబై, బెంగళూరు వంటి నగరాల్లోనూ జీ తెలుగు, ఖుషి టీవీ షోల్లోనూ పాల్గొని అందరి ప్రశంసలు అందుకున్నాడు. లండన్‌లోని 'ట్రినిటి కాలేజ్ ఆఫ్ మ్యూజిక్' నుంచి డ్రమ్స్ విభాగంలో ఉండే 8 గ్రేడ్‌లను అతి తక్కువ సమయంలోనే పూర్తి చేశాడు.

### బ్రాండ్ అంబాసిడర్‌గా..

నా పూర్తి పేరు జయంత్ శ్రీసాయి కృష్ణ. మిడి (మ్యూజికల్ ఇన్‌స్ట్రూమెంట్ డిజిటల్ ఇంటర్ ఫేస్) విభాగంలో డ్రమ్స్‌ను ఉపయోగించి ప్రత్యేకంగా మ్యూజిక్ ట్రాక్ కంపోజ్ చేసిన వారిలో అత్యంత పిన్న వయస్కుడిని. అందుకుగాను 2019 ఫిబ్రవరి 28న 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్' యంగెస్ట్ డ్రమ్మర్‌గా స్థానం కల్పించింది. ఈ ఏడాది డిసెంబర్‌లో 10వేల మంది చిన్నారులతో 'తెలంగాణ వండర్ కిడ్స్' పేరుతో ర్యాంప్ వాక్ జరుగనున్నది. ఈ ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమానికి మ్యూజిక్ కంపోజ్ చేసి అందించనున్నాను .'తెలంగాణ వండర్ కిడ్స్' కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా వ్యవహరిస్తాను. భవిష్యత్‌లో నా సొంతంగా ఓ బ్యాండ్‌ను తయారు చేసుకొని సరికొత్త మ్యూజిక్‌ను అందించాలని ఉంది. సినిమాలకు కూడా సంగీత దర్శకుడిగా పనిచేయాలనుకుంటున్నా. నా ప్రతి అడుగు నా లక్ష్యం వైపే. నా సంగీతంతో సంచలనం సృష్టించాలనుకుంటున్నా. చదువులోనూ ముందంజలో ఉంటూ పదోతరగతిలో 85 శాతం మార్కులతో పాసయ్యాను. నా వెన్నంటి మా కుటుంబం సభ్యుల ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుంది.

**-జయంత్ చల్లా, యంగెస్ట్ డ్రమ్మర్**



### డ్రమ్మింగ్ లెజెండ్ నుంచి బహుమతి

డ్రమ్మింగ్ లెజెండ్ 'మైఖేల్ స్టీఫెన్ పోర్ట్నాయ్' 2014లో ముంబైలోని ఐఐటీలో ప్రత్యేక ప్రదర్శన ఇచ్చాడు. ఆ సమయంలో జయంత్ కూడా తన ప్రతిభను కనబరిచాడు. జయంత్ ప్రతిభను చూసిన ఆయన ప్రశంసలతో ముంచెత్తాడు. అంతేకాదు, జయంత్‌కు ఓ బహుమతి కూడా అందించాడు స్టీఫెన్ పోర్ట్నాయ్. ఆయన ఆన్‌లైన్ ద్వారా డ్రమ్మింగ్ నేర్చుకునేవారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ ఉంటాడు. ఆ మెళకువలను అనుసరిస్తూ తన ఆలోచనలకు క్రియేటివిటీని జతచేసి సరికొత్త ఆల్బమ్‌లను రూపొందిస్తున్నాడు జయంత్. 'కిల్లింగ్ వీరప్పన్ డ్రమ్ కవర్' పేరుతో రూపొందించిన మ్యూజిక్ వీడియోట్రాక్‌కు అనూహ్య స్పందన వచ్చింది. ప్రముఖ సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ట్విట్టర్ వేదికగా తన స్పందనను తెలిపాడు. మ్యూజిక్ డైరెక్టర్ రాజశేఖర్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలువురు సంగీత విద్వాంసులు జయంత్‌ను అభినందించారు. 2017లో నల్సార్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన విన్నోవ్ కార్యక్రమంలో బాటిల్ ఆఫ్ బ్యాండ్స్ విన్నర్‌గా నిలిచాడు. ముంబైలో జరిగే డ్రమ్మింగ్ వర్క్‌షాప్‌లకు ముఖ్యఅతిథిగా హాజరై తన కంటే పెద్దవారికి సైతం శిక్షణ ఇస్తున్నాడు. ఇండీవుడ్ నేషనల్ టాలెంట్‌హంట్ -2018 సంవత్సరానికిగాను సోలో మ్యూజిక్ విభాగంలో జాతీయ స్థాయిలో విజేతగా నిలిచాడు. ఫ్యూజన్ మ్యూజిక్ ఆల్బమ్‌ను తయారు చేసేందుకు జయంత్ ఓ బృందాన్ని ఏర్పాటు చేసుకుంటున్నాడు. దీనికి నునొ(న్యూక్లియర్ నోట్స్) బ్యాండ్ అని పేరు పెట్టాడు.

.. పసుపులేటి వెంకటేశ్వరరావు
గడసంతల శ్రీనివాస్

## జెండాని కనిపెట్టండి



## బ్లడ్ రిలేషన్స్



1. అక్క మామ అన్న కూతురు నీకేమవుతుంది?
2. నాన్న అమ్మ అక్క కొడుకు నీకేమవుతాడు?
3. అమ్మ అన్న నాన్న తమ్ముడు మీ నాన్నకేమవుతాడు?
4. మామ అక్క వదిన మీ మామకేమవుతుంది?
5. చెల్లి మేనత్త మీ అమ్మకేమవుతుంది?

## పజిల్




## క్రాస్ వర్డ్




# నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం

## రూర్కెలా స్టీల్ ప్లాంట్‌లో 361 ఖాళీలు

**ఒడిశాలోని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ పరిధిలో పనిచేస్తున్న రూర్కెలా స్టీల్ ప్లాంట్ (ఆర్ఎస్‌పీ) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న మెడికల్, పారామెడికల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలచేసింది.**

सेल SAIL Rourkela Steel Plant



- మొత్తం పోస్టులు: 361

విభాగాల వారీగా...
- మెడికల్ ఎగ్జిక్యూటివ్‌లు-23 (స్పెషలిస్ట్-12, మెడికల్ ఆఫీసర్-8, జూనియర్ మేనేజర్ (బయోమెడికల్-2, బయోస్టాటిస్టిక్స్-1)
- పారా మెడికల్ స్టాఫ్-338 ఖాళీలు ( నర్సింగ్ సిస్టర్ ట్రెయినీ-234, టెక్నీషియన్ ట్రెయినీ (ల్యాబొరేటరీ-30, రేడియాలజీ-15), టెక్నీషియన్ (న్యూరోటెక్నాలజిస్ట్-6, కార్డియాలజీ-14, నెఫ్రాలజీ-10, బయోమెడికల్-4, ఎంఆర్‌డీ-2, సీఎస్ఎస్‌డీ-4), డైటీషియన్-2, ఫొటోగ్రాఫర్-1, డ్రెస్సర్-బర్న్ & ప్లాస్టిక్-2. లాండ్రీ ఆపరేటర్-4, అటెండెంట్ డ్రెస్సర్-10)
- **పోస్టులవారీగా అర్హతలు:** మెడికల్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ, ఎంబీబీఎస్, డిగ్రీ (బయోమెడికల్ ఇంజినీరింగ్), ఎమ్మెస్సీ (మ్యాథమెటిక్స్/స్టాటిస్టిక్స్) ఉత్తీర్ణత.

**పారామెడికల్ స్టాఫ్ పోస్టులకు** 10+2 లేదా ఇంటర్ (సైన్స్)తో పాటు నర్సింగ్‌లో బీఎస్సీ/డిప్లొమా, బీఎస్సీ (బయోటెక్నాలజీ/మైక్రోబయాలజీ), బీఎస్సీ (హోం సైన్స్)/ పీజీ డిప్లొమా, ఇంటర్/డిప్లొమా, మెట్రిక్యులేషన్+ఐటీఐ ఉత్తీర్ణత. నిర్దేశించిన శారీరక ప్రమాణాలు ఉండాలి.
- **వయస్సు:** 2019 ఆగస్టు 20 నాటికి 18 నుంచి 28 ఏండ్ల మధ్య ఉండాలి. పోస్టులను బట్టి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **పే స్కేల్ :** స్పెషలిస్ట్ పోస్టులకు రూ. 32,900-58,000/-, పారామెడికల్ పోస్టులకు 16,800-24,110/-
- **గమనిక:** పోస్టులను బట్టి పేస్కేల్స్ వేర్వేరుగా ఉన్నాయి.
- **అప్లికేషన్ ఫీజు:** మెడికల్ ఎగ్జిక్యూటివ్‌లకు రూ. 500/-,పారామెడికల్ పోస్టులకు రూ. 250/-
- **ఎంపిక:** రాతపరీక్ష, ట్రేడ్ టెస్ట్ లేదా ఇంటర్వ్యూ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 20
- **వెబ్‌సైట్:** www.sail.co.in

## బీఈసీఐఎల్‌లో

**నోయిడాలోని బ్రాడ్‌కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బీఈసీఐఎల్) కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలచేసింది.**

BROADCAST ENGINEERING CONSULTANTS INDIA LIMITED (A Government of India Enterprise-Under Ministry of Information & Broadcasting (A Mini Ratna Company) BECIL

- మొత్తం పోస్టులు: 2684
- **పోస్టులు ఖాళీలు:** స్కిల్డ్ మ్యాన్ పవర్ -1336, అన్‌స్కిల్డ్ మ్యాన్ పవర్-1342, కన్సల్టెంట్-4, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్-2
- **అర్హత:** స్కిల్డ్ పోస్టులకు ఎలక్ట్రికల్/వైర్‌మ్యాన్ ట్రేడుల్లో ఐటీఐ ఉత్తీర్ణత. అన్‌స్కిల్డ్ పోస్టులకు ఎనిమిదో తరగతితో పాటు సంబంధిత విభాగంలో ఏడాది అనుభవం ఉండాలి. మిగతాపోస్టులకు బీఈ/బీటెక్, బీకాం, ఎంకాం, ఎంబీఏ ఉత్తీర్ణత.
- **వయస్సు:** 18-45 ఏండ్ల మధ్య ఉండాలి.
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 500/-
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ:** జూలై 25
- **వెబ్ సైట్:** www.becil.com

## 'రామానంద'లో ఉచిత శిక్షణ

**స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్ రాష్ట్రంలోని గ్రామీణ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.**

- అకౌంట్స్ అసిస్టెంట్ (ట్యాలీ)-బీకాం ఉత్తీర్ణత.
- ఆటోమొబైల్ -2,3 వీలర్ సర్వీసింగ్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ మెయింటెనెన్స్ (సెల్‌ఫోన్‌తోపాటు)
- కుట్టు మెషిన్ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్ (డొమెస్టిక్)
- **విద్యార్హత:** పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత.
- సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాలేషన్ అండ్ సర్వీస్, డీటీపీ & ప్రింట్ పబ్లిషింగ్ అసిస్టెంట్, కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్
- **విద్యార్హత:** ఇంటర్ ఉత్తీర్ణత. సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాలేషన్ అండ్ సర్వీస్‌కు ఇంటర్/ఐటీఐ ఉత్తీర్ణత ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **గమనిక:** ఎలక్ట్రీషియన్ కోర్సు మాత్రమే నాలుగు నెలలు. మిగతావన్నీ మూడున్నర నెలలు. ఫీజు రూ. 250/- చెల్లించాలి
- **దరఖాస్తు:** ఒరిజనల్ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్‌తో రిజిస్ట్రేషన్ కోసం 2019 జూలై 16న ఒరిజనల్ సర్టిఫికెట్లతో సంస్థలో హాజరుకావాలి.
- **ఫోన్ నంబర్:** 9948466111, 9133908000, లేదా జిల్లా డీఆర్‌డీఏ ఆఫీస్‌లోగల జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌ను సంప్రదించవచ్చును.
- **చిరునామా:** స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్, జలాల్‌పూర్ గ్రామం, భూదాన్ పోచంపల్లి మండలం, యాదాద్రి భువనగిరి-508284
- **వెబ్‌సైట్:** www.srtri.com

DDU-GKY Deen Dayal Upadhyaya Grameen Kaushalya Yojana Empowering India • Powering the World

## ఐఆర్‌డీఈలో

**డెహ్రాడూన్‌లోని డీఆర్‌డీవో-ఇన్‌స్ట్రుమెంట్స్ రిసెర్చ్ & డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఐఆర్‌డీఈ) అప్రెంటిస్‌షిప్ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.**

- మొత్తం అప్రెంటిస్‌లు-30
- **అర్హత:** పదోతరగతి,సంబంధిత ఐటీఐ ట్రేడుల్లో ఉత్తీర్ణత.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ
- **చివరితేదీ:** జూలై 21
- **వెబ్‌సైట్:** www.drdo.gov.in

## ప్రసార భారతిలో

**ప్రసార భారతి వివిధ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల (కాంట్రాక్టు ప్రాతిపదికన) భర్తీకి ప్రకటన విడుదల చేసింది.**

प्रसार भारती India's Public Service Broadcaster

- మొత్తం ఖాళీలు: 60

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు
- **అర్హత:** ఎంబీఏ (మార్కెటింగ్) లేదా పీజీ డిప్లొమా (మార్కెటింగ్) ఉత్తీర్ణత. సంబంధిత సేల్స్ రంగంలో ఏడాది అనుభవం ఉండాలి. మీడియా ఆర్గనైజేషన్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- **వయస్సు:** 2019 జూలై 31 నాటికి 35 ఏండ్లకు మించరాదు.
- **పే స్కేల్:** రూ. 30,000-42,000/- (కన్సాలిడేటెడ్ పే)
- **ఎంపిక:** రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ:** ఆగస్టు 6
- **వెబ్‌సైట్:** http://prasarbharati.gov.in


యష్ రంగినేని, శ్రీధర్‌రెడ్డి

'కథాబలం ఉంటే చిన్న చిత్రాలకు కూడా ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారు. మేము నమ్మిన విలువలకు అనుగుణంగా చిత్రసీమలో ప్రయాణాన్ని సాగిస్తున్నాం. నవ్యమైన ఇతివృత్తాల్ని ప్రేక్షకులకు అందించాలన్నదే మా సంకల్పం' అన్నారు నిర్మాతలు మధుర శ్రీధర్‌రెడ్డి, యష్ రంగినేని. వీరిద్దరు సంయుక్తంగా నిర్మించిన 'దొరసాని' చిత్రం ఇటీవలే పేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా మధుర శ్రీధర్‌రెడ్డి, యష్ రంగినేని పాత్రికేయులతో ముచ్చటించారు..

# కవితాత్మక ప్రణయగాథ 'దొరసాని'

హృదయాల్ని స్పృశిస్తూ కవితాత్మక భావాలు మేళవించిన అందమైన ప్రేమకథ 'దొరసాని'. ఆనాటి తెలంగాణ గడీల నేపథ్యాన్ని ఎంచుకొని 1980దశకంలో కథను నడిపించడం ప్రేక్షకులకు కొత్తగా అనిపిస్తున్నది. విడుదలైన అన్ని కేంద్రాల్లో చిత్రానికి అద్భుతమైన స్పందన లభిస్తున్నది. తెలంగాణలోనే కాక విజయవాడ, విశాఖపట్నంలో కూడా చక్కటి ఆదరణ సొంతం చేసుకుంటున్నది. మనసును కదిలించిన దృశ్యకావ్యాన్ని చూశామని ప్రతి ఒక్కరు ప్రశంసిస్తున్నారు. యథార్థ ఘటనల ఆధారంగా వాస్తవికత, సహజత్వం కలబోతగా ఆనాటి తెలంగాణ జనజీవితాన్ని దృశ్యమానం చేసిందని అభినందిస్తున్నారు.

**ఆనాటి రోజుల్ని పునఃసృష్టించాం..**

ఈ సినిమా కోసం ఎంతగానో శ్రమించాం. 80దశకం నాటి కాలమాన పరిస్థితుల్ని కళ్లకుకట్టినట్లుగా చూపించాలని టీమ్ అంతా కృషిచేశాం. షూటింగ్‌కు అనువైన గడీ కోసం రెండు నెలలపాటు అన్వేషించాం. చివరకు కోదాడ దగ్గరలోని నడిగూడెం గడీని ఎంపిక చేసుకున్నాం. ఈ సినిమా ద్వారా దాదాపు 60మంది నూతన నటీనటులను పరిచయం చేశాం. ప్రతి ఒక్కరూ కథలో మమేకమై అద్భుతమైన అభినయాన్ని కనబరిచారు. షూటింగ్ కోసం ఎంచుకున్న గడీని దాదాపు 15లక్షలతో బాగుచేశాం. ఆ ఊరి అభివృద్ధి కోసం ఐదులక్షల రూపాయల్ని విరాళంగా అందించాం.

**తెలుగులో వినూత్న ప్రేమకథ..**

పొయెటిక్ ఫీల్‌తో సంగీత ప్రధానంగా తమిళంలో ఎక్కువగా ప్రేమకథలు వస్తుంటాయి. తెలుగులో చాలా రోజుల తర్వాత అలాంటి అనుభూతి ప్రధానమైన సినిమాగా 'దొరసాని'ని అభివర్ణిస్తున్నారు. దర్శకుడు కెవీఆర్ మహేంద్ర తాను చిన్నతనంలో చూసిన ఘటనల ఆధారంగా ఈ స్క్రిప్ట్‌ను తయారుచేసుకున్నాడు. ఈ కథకు ఆనంద్ దేవరకొండ, శివాత్మిక పూర్తిగా న్యాయం చేశారు. వారిద్దరికున్న నేపథ్యాలకు భారీ కమర్షియల్ సినిమాలతో పరిశ్రమలో అరంగేట్రం చేసేవాళ్లు. కానీ 'దొరసాని' కథలోని భావోద్వేగాలు నచ్చి ఈ సినిమా చేయడానికి ముందుకొచ్చారు.

**కమర్షియల్ అంశాలు ఆలోచించకుండా..**

ఈ స్క్రిప్ట్ విషయంలో కమర్షియల్ అంశాల గురించి ఆలోచించలేదు. ఇందులో వాణిజ్య అంశాల్ని మేళవిస్తే కథకు సంబంధించిన ప్రామాణికత, స్వచ్ఛత పోతుందనిపించింది. ఈ సినిమాను కొందరు మరాఠి చిత్రం 'సైరట్'తో పోల్చుతున్నారు. ఆ సినిమాతో ఎలాంటి పోలిక లేదు. గొప్పింటి అమ్మాయి, పేదింటి అబ్బాయి ప్రేమకథలు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఆ పరంపరలో తెలంగాణ గడీల నేపథ్యంలో 'దొరసాని'ని తెరకెక్కించాం. 'సైరట్' సినిమాలో ఎన్నో వాణిజ్య అంశాలుంటాయి. అందుకు పూర్తిభిన్నంగా 'దొరసాని' ఓ కవితాత్మక భావనతో సాగుతుంది. ఈ సినిమా గురించి చాలా మంది ఫేస్‌బుక్‌లో కవిత్వాలు రాస్తున్నారు.

**స్క్రిప్ట్‌లు సిద్ధంగా ఉన్నాయి..**

మా సంస్థ ద్వారా త్వరలో మరికొన్ని చిత్రాల్ని ప్రకటించబోతున్నాం. ప్రస్తుతం నాలుగు స్క్రిప్ట్‌లు సిద్ధంగా ఉన్నాయి. కొత్త దర్శకుల్ని పరిచయం చేయబోతున్నాం. పెద్ద హీరోలతో సినిమాలు చేయాలంటే డేట్స్ సర్దుబాటు, బడ్జెట్..ఇలా ఎన్నో అంశాల్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం చిన్న సినిమాలకు వాతావరణం అనుకూలంగా ఉంది. కథాబలమున్న చిన్న సినిమాలను ఆదరించడానికి ప్రేక్షకులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు.

# అందరూ అభినందిస్తున్నారు!


దయా పన్నెం, అన్యాసింగ్, సందీప్‌కిషన్, వీజీ సుబ్రహ్మణ్యన్, శివచెర్రి

'కంటినిండా నిద్రపోయి వారం రోజులైంది. ఎంతో నమ్మి ఈ సినిమా తీశాం. ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో అని టెన్షన్ పడ్డాను. ఇప్పుడు సినిమాకు వస్తున్న స్పందన చూస్తుంటే సంతోషంగా వుంది' అన్నారు సందీప్‌కిషన్. ఆయన కథానాయకుడిగా నటించి, నిర్మించిన చిత్రం 'నిను వీడని నీడను నేనే'. కార్తీక్ రాజు దర్శకుడు. దయా పన్నెం, సందీప్‌కిషన్, విజి సుబ్రహ్మణ్యన్ నిర్మించిన ఈ చిత్రం ఈ శుక్రవారం విడుదలైంది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న అనూహ్య స్పందనను తెలియజేయడానికి పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సందీప్‌కిషన్ మాట్లాడుతూ 'సినిమా చూసిన ప్రతి ఒక్కరూ మంచి సినిమా తీశావని అభినందిస్తున్నారు. చాలా రోజుల తర్వాత డిస్ట్రిబ్యూటర్లు ఫోన్‌లు చేసి వసూళ్లు బాగున్నాయని చెబుతున్నారు. మదర్ అండ్ ఫాదర్ ఎమోషన్‌కు థియేటర్లలో మంచి రెస్పాన్స్ వస్తోంది. చాలా రోజుల తర్వాత ఎనర్జీ, ఎగ్జైట్‌మెంట్ వచ్చాయి. ఈ సక్సెస్‌ను ప్రేక్షకులతో పంచుకోవడానికి త్వరలో సక్సెస్‌టూర్‌ను ప్లాన్ చేస్తున్నాం' అని అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ 'మా తొలి ప్రయత్నంలోనే మంచి సక్సెస్ రావడం ఆనందంగా వుంది. సినిమా విడుదలకు ముందు ఎంతో ఒత్తిడితో వున్నాం. మార్నింగ్ షో రెస్పాన్స్ చూశాక టెన్షన్ తీరింది' అన్నారు. ఈ సమావేశంలో కథానాయిక అన్యాసింగ్, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు శివచెర్రి, సీతారామ్ పాల్గొన్నారు.


యష్, విజయ్ దేవరకొండ

'డియర్ కామ్రేడ్' మ్యూజిక్ ఫెస్టివల్‌ను శుక్రవారం చిత్ర బృందం బెంగళూరులో న్విహించింది. ఈ కార్యక్రమానికి కన్నడ హీరో 'కేజీఎఫ్' ఫేమ్ యష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హీరో విజయ్ దేవరకొండతో కలిసి స్టేజ్‌పై యష్ స్టెప్పులేశారు.

# అలియాభట్‌తో హిందీలో 'ఓ బేబీ'!


వివేక్, సునీత

'ఓ బేబీ' చిత్రానికి అద్భుతమైన స్పందన లభిస్తున్నది. విదేశాల్లో కూడా ప్రేక్షకులు చక్కటి ఆదరణ కనబరుస్తున్నారు' అని చెప్పారు చిత్ర నిర్మాతలు వివేక్ కూచిభొట్ల, సునీత తాటి. సమంత కథానాయికగా నందినిరెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకులముందుకొచ్చింది. ఈ సందర్భంగా నిర్మాత సునీత తాటి పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'కొరియన్ చిత్రం 'మిస్‌గ్రానీ'కి రీమేక్‌గా 'ఓ బేబీ'ని తెరకెక్కించాం. కొరియన్ నిర్మాత థామస్ భారత్‌లో ఈ సినిమాను రీమేక్ చేద్దామని మమ్మల్ని సంప్రదించారు. ఆయనతో మా సంస్థకున్న పరిచయం వల్ల తెలుగులో తీశాం. ఈ కథకు సమంత అయితేనే వందశాతం న్యాయం చేయగదలని భావించాం. దర్శకురాలిగా నందినిరెడ్డి పేరును సమంత సూచించారు. తెలుగు నేటివిటీకి అనుగుణంగా కథలో కొన్ని మార్పులు చేశాం. సమంత అద్భుతమైన అభినయాన్ని ప్రదర్శించింది. త్వరలో చైనా, జపాన్, వియత్నాం దేశాల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నాం. కన్నడ, బెంగాలీ భాషా పరిశ్రమల నుంచి రీమేక్ కోసం సంప్రదించారు. ప్రస్తుతం ఈ చిత్రాన్ని హిందీలో రీమేక్ చేసే సన్నాహాల్లో ఉన్నాం. అలియాభట్‌ను కథానాయికగా అనుకుంటున్నాం. దర్శకుడెవరనేది ఇంకా నిర్ణయించుకోలేదు. అలాగే ఈ చిత్రాన్ని భూసాన్, టోక్యోలలో జరిగే చిత్రోత్సవాలకు పంపిస్తున్నాం. ఈ సినిమా విషయంలో నిర్మాత సురేష్‌బాబుగారు మాకు మార్గదర్శిగా నిలిచారు. త్వరలో మూడు సినిమాల్ని తెరకెక్కించే పనిలో ఉన్నాం. అందులో ఒకటి పోలీస్ నేపథ్యంలో యాక్షన్‌కామెడీ థ్రిల్లర్‌గా ఉంటుంది' అన్నారు. వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ ' అంచనాలకు మించి ఈ సినిమాకు స్పందన లభిస్తున్నది. పదోరోజు కూడా హౌస్‌ఫుల్ కలెక్షన్లతో ప్రదర్శింపబడుతున్నది. 'వెంకీమామ' చిత్రం డెబ్భైశాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది. దసరాకు విడుదల చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం' అన్నారు.







